Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375

సంపుటి : 01 సంచిక : 61 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 01-3-2025 పేజీలు : 12 వెల : 2/-



# లాంగ్వేజ్‌వార్...




సీఎం స్టాలిన్ రాజేస్తున్న భాషా ఉద్యమం ఓ నిప్పురవ్వగానే కనిపిస్తుండొచ్చు. కానీ, దక్షిణాదితో పాటు ఉత్తరాదికి కూడా దావానలంలా వ్యాపించబోతోంది. ఇప్పటికే.. దేశవ్యాప్తంగా ఎన్నోసార్లు ఈ భాషా గొడవలు జరిగాయి. రెండేళ్ల క్రితం సింగర్ మంగ్లీపై దాడి జరిగింది గుర్తుందా. బళ్లారి ఉత్సవాల్లో పాటలు పాడమని పిలిస్తే వెళ్లారు. ప్రోగ్రామ్‌లో పాటలు పాడింది, అంతా బాగానే జరిగింది. కాని, తిరిగి వెళ్తున్నప్పుడు.. ఉన్నట్టుండి ఆమె కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఎవరో రాళ్లు విసిరారు. సీఎం స్టాలిన్ రాజేస్తున్న భాషా ఉద్యమం ఓ నిప్పురవ్వగానే కనిపిస్తుండొచ్చు. కానీ, దక్షిణాదితో పాటు ఉత్తరాదికి కూడా దావానలంలా వ్యాపించబోతోంది. ఇప్పటికే.. దేశవ్యాప్తంగా ఎన్నోసార్లు ఈ భాషా గొడవలు జరిగాయి. రెండేళ్ల క్రితం సింగర్ మంగ్లీపై దాడి జరిగింది గుర్తుందా.

◆ దేశంలో మరోసారి ప్రాంతీయం వర్సెస్ జాతీయం..! ◆ ఎందుకీ లాంగ్వేజ్‌వార్.. ◆ గతాన్ని పరిశీలిస్తే..

బళ్లారి ఉత్సవాల్లో పాటలు పాడమని పిలిస్తే వెళ్లారు. ప్రోగ్రామ్‌లో పాటలు పాడింది, అంతా బాగానే జరిగింది. కాని, తిరిగి వెళ్తున్నప్పుడు.. ఉన్నట్టుండి ఆమె కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఎవరో రాళ్లు విసిరారు. అంతకు ముందు ఆమె మేకప్ టెంట్‌లోకి కూడా జొరబడ్డారు. పోలీసులు లాఠీలు పట్టుకుంటే తప్ప గొడవ సద్దుమణగలేదు. ఇంతకీ.. ఎందుకా గొడవ జరిగిందని ఆరా తీయగా వినిపించిన వర్షన్ ఏంటంటే.. ఆమె కన్నడంలో మాట్లాడకపోవడం. అప్పటి వరకు కన్నడ పాటలే కదా పాడింది అంటే.. నో, అంతటితో సరిపోదన్నారట కన్నడిగులు. ప్రశాంత్‌నీల్ తెలుసుగా.. కేజీఎఫ్, సలార్ డైరెక్టర్. ఉన్నట్టుండి తన సోషల్ మీడియా అకౌంట్స్ అన్నీ క్లోజ్ చేశాడు. కారణం.. ప్రభాస్‌తో ఓ సినిమా, ఆ తరువాత ఎన్టీఆర్‌తో మరో సినిమా తీస్తున్నాడని. ఎక్కువగా తెలుగు హీరోలతోనే తీస్తున్నాడనేది కన్నడిగుల కంప్లైంట్. ఏం.. కేజీఎఫ్-1, 2 ఇచ్చారుగా సరిపోదా అంటే.. సరిపోదట. ఆ ట్రోలింగ్ తట్టుకోలేక సోషల్ మీడియా నుంచే పూర్తిగా బయటికొచ్చారు. ఈమధ్య మహారాష్ట్ర-కర్నాటక సరిహద్దులో ఏ కారణంగా గొడవ జరిగిందో తెలుసు మనందరికి. మహారాష్ట్రకు వెళ్తున్న కర్నాటక బస్సులోని కండక్టర్.. ప్రయాణికులకు మరాఠీలో సమాధానం ఇవ్వలేకపోయాడు. దీంతో మాటామాటా పెరిగి కండక్టర్‌తో సహా డ్రైవర్‌ను కొట్టారు. మనోళ్లని మరాఠీలు కొట్టారట అనే వార్త కర్నాటకలో వైరల్ అవడంతో.. మరాఠీ బస్సు డ్రైవర్, కండక్టర్‌పై దాడి చేశారు. ఇక.. నటి రంజనా నాచియార్ తమిళనాడు బీజేపీలో చాలా యాక్టివ్‌గా ఉండే పర్సన్. సడెన్‌గా పార్టీకి రాజీనామా చేశారు. తమిళనాడులో బలపడాలనుకుంటున్న సమయంలో ఆ పార్టీకి తగిలిన దెబ్బ ఇది. కారణం.. త్రిభాషా సూత్రం. తమిళం నేర్పించండి, ఇంగ్లీషూ చెప్పుకోండి, దాంతోపాటు బడి పిల్లలకు హిందీ కూడా నేర్పించండి అని కేంద్రం అన్నందుకు ఏకంగా రిజైన్ చేసి వెళ్లిపోయారు. అసలు ఇదంతా చెప్పుకోడానికి కారణమేంటంటే.. త్వరలోనే తమిళనాడులో మరో భాషా ఉద్యమం

మిగతా 2లో



## పార్టీని వదిలేస్తే అందరం మునుగుతాం: కేడర్‌కు చంద్రబాబు వార్నింగ్

2

# తెలంగాణకు కిషన్‌రెడ్డి ఏం చేశారు: సిఎం రేవంత్



**హైదరాబాద్:** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొమ్మిది పేజీల లేఖ రాశారు. రాష్ట్రానికి నిధులు మంజూరు చేయించడం కిషన్‌రెడ్డి నైతిక బాధ్యత అని లేఖలో ఆయన పేర్కొన్నారు. కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా ఉండగానే చెన్నై, బెంగళూరు మెట్రో విస్తరణకు ఆమోదముద్ర లభించిందని కానీ, హైదరాబాద్ మెట్రో విస్తరణపై తాను పలుమార్లు విజ్ఞప్తి చేసినా పురోగతి లేదని తెలిపారు.

సబర్మతి, గంగా పునరుజ్జీవనంపై పలుమార్లు ప్రకటన చేసిన కిషన్ రెడ్డి మూసి పునరుజ్జీవనంపై ఎందుకు విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రాజెక్టుల అంశంలో కిషన్‌రెడ్డి పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. తనది అవగాహనరాహిత్యమని కిషన్‌రెడ్డి అనడంపై సిఎం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి ఉన్న కిషన్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు ఏం చేశారో చెప్పాలని సవాలు విసిరారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఎదురుదాడి చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కిషన్‌రెడ్డిని


మిగతా 2లో



## దళిత వ్యతిరేక మనస్తత్వం

**న్యూఢిల్లీ :** జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ (ఎన్‌సిఎస్‌సి)లో ఖాళీగా ఉన్న కీలక పదవులపై ప్రభుత్వం వ్యవహరణ తీరును లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం తప్పు పట్టారు. దళితుల హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ బాధ్యతను కమిషన్ సమర్ధంగా నిర్వహించేలా చూసేందుకు కమిషన్‌లోని కీలక పదవుల ఖాళీని భర్తీ చేయవలసిందిగా ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు. కమిషన్‌లోని ఖాళీ పదవులు బిజెపి ప్రభుత్వ 'దళిత వ్యతిరేక మనస్తత్వానికి' సూచిక అని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. కమిషన్ రాజ్యాంగబద్ధ వ్యవస్థ అని, దానిని బలహీనపరచడం దళితుల

మిగతా 2లో



## డబ్బులు రావని 200 మీటర్లే తవ్వారా? హరీష్ రావు: జూపల్లి

**నాగర్ కర్నూల్:** బిఆర్ఎస్ పాలనలో ఎస్ఎల్ బిసి పనులు పెండింగ్ పెట్టారని మంత్రి జూపల్ల కృష్ణా రావు మండిపడ్డారు. హరీష్ రావు కామెంట్స్ కు జూపల్లి రీకౌంటర్ ఇచ్చారు. గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ పాలనలో ఎస్ఎల్‌బిసిలో 200 మీటర్లు తవ్వారని, మిగతా పనులను ఎందుకు వదిలేశారని ప్రశ్నించారు. తక్కువ లాభం వస్తుందని ఎస్ ఎల్ బిసి పనులు వదిలేశారా? అని చురకలంటించారు. ఎస్ఎల్ బిసి పూర్తయితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని, ఆ భయంతోనే ఎస్ఎల్ బిసి పనులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. తన ప్రశ్నలకు బిఆర్ఎస్ నేత హరీష్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్ఎల్ బిసి టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం జరుగుతోంది. ఏడో రోజు కూడా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గ్యాస్ కట్టర్‌తో బోరింగ్ మెషీన్ శిథిలాల తొలగించారు. రెస్క్యూ సిబ్బంది బురద, మట్టిని లోకో డబ్బాల్లో నింపి బయటకు పంపిస్తున్నారు. భారీ మోటార్లతో టన్నెల్ నుంచి సీపేజ్ వాటర్ పంపింగ్ చేస్తున్నారు. గల్లంతైన కార్మికులకోసం అత్యాధునిక పరికరాలతో గాలింపు చర్యలు చేపడుతున్నారు.



## మాజీ మంత్రి హరీష్ రావుపై మరో కేసు నమోదు

2లో

## బస్సులో అత్యాచారం.. నిందితుడి అరెస్టు



2లో



2

## మంత్రులు చేపకూరతో విందులు చేసుకుంటున్నారు: కేటీఆర్ విమర్శలు

# తెలంగాణకు కిషన్‌రెడ్డి ఏం చేశారు: సీఎం రేవంత్

విజ్ఞప్తి చేస్తున్నట్లు సిఎం పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి 9 పేజీల లేఖ రాశారు. 'తెలంగాణ రాష్ట్రానికి ప్రాజెక్టుల మంజూరులో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా మీ బాధ్యతను గుర్తు చేయడం కోసం లేఖ' అని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరులో సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్న వ్యాఖ్యలు పూర్తి బాధ్యతారాహిత్యమని, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి హైదరాబాద్ మెట్రో ఫేజ్-%××%, ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్), మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రైలు, డ్రైపోర్ట్ ఏపీలోని బందరు సీ పోర్టుకు గ్రీన్ ఫీల్డ్ రహదారి కీలకమని అన్నారు. వాటి నిర్మాణాలకు సంబంధించి అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పూర్తిగా పాటిస్తున్నామని తెలిపారు. ఆయా ప్రాజెక్టుల సాధన కోసం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో పాటు మిమ్మల్ని (కిషన్ రెడ్డి) కలిసిన విషయాన్ని గుర్తు చేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**మెట్రో ఫేజ్-1 ప్రాజెక్ట్‌ను బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది..**

మెట్రో ఫేజ్ -1 69 కి.మీ. నిర్మాణాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మెట్రో రాకతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, గత పదేళ్లలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సీఎంగా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ మెట్రో ఫేజ్-11 ప్రాజెక్టుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని తెలిపారు. మెట్రో సేవలను విస్తరించడమే లక్ష్యంగా అయిదు కారిడార్లను ప్రతిపాదించామన్నారు. నాగోల్- రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 3.2.), ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్ చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీనగర్- హయత్ నగర్ (7.1 కి.మీ.). ఈ ఐదు కారిడార్ల నిర్మాణానికి రూ. 24,269 కోట్లతో ప్రతిపాదనలు ఆమోదించాలని నాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీకి (2024, జనవరి 4వ తేదీ) వినతిపత్రం అందజేశామని చెప్పారు. 2024, అక్టోబరు ఏడో తేదీన ప్రస్తుత కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్కు ప్రతిపాదనలు అందజేశామని తెలిపారు. 2024, నవంబరు నాలుగో తేదీన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖకు మెట్రో ఫేజ్- డిటైయిల్డ్ రిపోర్ట్ సమర్పించామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**తాజాగా ఇదే అంశంపై పీఎం మోదీకి లేఖ ఇచ్చాను..**

2024, డిసెంబరు 12వ తేదీన ఢిల్లీలో తాను మీతో (కిషన్ రెడ్డి) సమావేశమై హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాల లేఖను అందజేశానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు 2025, ఫిబ్రవరి 26వ తేదీన ఇదే అంశంపై లేఖ అందజేశానన్నారు.

మెట్రో ఫేజ్-కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టాలని అన్ని లేఖల్లో స్పష్టంగా వివరించినట్లు ఆయన తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు సహకరించాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను 2024, జులై 22న కలిసి వివరాలతో కూడిన లేఖను అందజేశామన్నారు. మీతో (కిషన్ రెడ్డి) సమావేశమైన రోజు మూసీ పునరుజ్జీవన ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు సమగ్ర వివరాలతో లేఖను అందజేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ అధికారుల బృందం మిమ్మల్ని కలిసి మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారన్నారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మూసీ పునరుజ్జీవంపై లేఖను అందజేశానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు..

**దేశ రక్షణ బాధ్యత యువత పైనే ఉంది**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్: దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గచ్చిబౌలి స్టేడియంలో ఇవాళ(శుక్రవారం) నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. డీఆర్డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని చెప్పారు. బీడీఎల్, డీఆర్డీఓ, మిదానీ, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతి ఏటా లక్షకుపైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వెళు న్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత కూడా హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్ఎచ్ఎల్, మిదాని, డీఆర్‌డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గతంలో మీతో చర్చించినట్లుగా హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రీయల్ కారిడార్‌గా ప్రకటించాలని.. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయని అన్నారు.

రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయని.. అందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారం, మద్దతు అవసరమని తెలిపారు. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తాము ప్రయత్నిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు..

# పార్టీని వదిలేస్తే అందరం మునుగుతాం: కేడర్‌కు చంద్రబాబు వార్నింగ్

- పార్టీ పునర్నిర్మాణంపై అందరూ దృష్టి పెట్టాలన్న చంద్రబాబు - నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని వెల్లడి
- ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హితవు
- అనవసర విషయాలపై మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా తీసుకుంటుందని హెచ్చరిక - కొత్తవాళ్లు తన మైండ్ సెట్ గురించి తెలుసుకోవాలని సూచన

**అమరావతి :** పార్టీని ఎవరూ నిర్లక్ష్యం చేయకూడదని టీడీపీ కేడర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలవాలనే సంకల్పంతో ఇప్పటి నుంచే పని చేయాలని అన్నారు. పార్టీ పునర్నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అని... దానిపై అందరూ దృష్టి సారించాలని చెప్పారు. పార్టీని వదిలేస్తే అందరం మునిగిపోతామని హెచ్చరించారు. అసెంబ్లీ కమిటీ హాల్లో చంద్రబాబు టీడీఎల్పీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ఈ మేరకు కీలక సూచనలు చేశారు. నాయకుల పనితీరుపై ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నానని చంద్రబాబు చెప్పారు. త్వరలోనే ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలను పిలిపించుకుని ప్రత్యేకంగా మాట్లాడతానని తెలిపారు. నేతలు అందరినీ కలుపుకుని పోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని... అనవసరమైన విషయాల గురించి మాట్లాడితే ప్రతిపక్షం అవకాశంగా తీసుకుంటుందని హెచ్చరించారు.

2019 ఎన్నికల సమయంలో వివేకా హత్య గురించి 'నారాసుర రక్తచరిత్ర' అనే పుస్తకాన్ని రాశారని... అదే నిజమని ప్రజలను నమ్మించారని చెప్పారు. వివేకా కూతురు సునీత కూడా అదే నిజమని నమ్మారని... ఆ తర్వాత నిజం తెలుసుకుని కోర్టుకు వెళ్లారని తెలిపారు. ఇటీవల జగన్ ఇంటి వద్ద చెత్త తగలబడితే... దాన్ని కూడా రచ్చ చేయాలని చూశారని...

సీసీ కెమెరాల ఫుటేజీ ఇవ్వాలని పోలీసులు అడిగితే చేతులెత్తేశారని చెప్పారు. ఏప్రిల్ లోపు నామినేటెడ్ పదవులన్నింటినీ భర్తీ చేస్తామని చెప్పారు. వేసవిలో అతిసార కేసులపై మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించా రు. తనతో కలిసి పాత వాళ్లు చాలా మంది ఎన్నో సంవత్సరాల నుంచి ప్రయాణిస్తున్నారని, వాళ్లకు తన మైండ్ సెట్ ఎలా ఉంటుం దో తెలుసని... కొత్తవాళ్లు కూడా తన గురించి తెలుసుకోవాలని చెప్పారు. అందరూ కలిసి ప్రయాణం చేయాలని సూచించారు.

# మాజీ మంత్రి హరీష్ రావుపై మరో కేసు నమోదు

**హైదరాబాద్:** బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుపై మరో కేసు నమోదు అయింది. బాచుపల్లి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. హరీష్ రావు, ఆయన అనుచరులు బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏ -1 గా వంశీ కృష్ణ, ఏ -2 గా హరీష్ రావు, ఏ-3 సంతోష్ కుమార్, ఏ -4 గా పరుశు రాములు పేర్లు చేర్చారు. బీఎస్ఎన్ యాక్ట్ (%దీూచీ ూూ%) ప్రకారం కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయి బెయిల్‌పై విడుదల అయిన సమయంలో వంశీకృష్ణ జైలు వద్ద మీడియాతో మాట్లాడారని దర్యాప్తు చేస్తున్న పంజాగుట్ట పోలీసులను విమర్శించడంతోపాటు.. తనపై ప్రతీకారం తీర్చుకుంటామని వంశీకృష్ణ మాట్లాడినట్లు చక్రధర్ గౌడ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే వంశీకృష్ణ చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి అభ్యంతరకరమైన మాటలు లేవని తనను అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపించారని.. న్యాయపోరాటం కొనసాగిస్తానని చెప్పడంవలనే తనపై అక్రమంగా కేసులు పెట్టారని వంశీ చెబుతున్నారు. కాగా ఈ కేసుకు సంబంధించి పోలీసుల దర్యాప్తు ఎలా ఉండబోతోందో చూడాలి.

గత ప్రభుత్వానికి అడ్డు తగిలిన వ్యక్తులను ఒక్కొక్కరిగా చంపేసుకుంటూ వస్తున్నారని, వాళ్లకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ఆ పార్టీ నేత చక్రధర్ గౌడ్ అన్నారు. తనకూ ప్రాణహాని ఉందని తన అంతుచూస్తామంటూ సోషల్ మీడియా వేదికగా బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమాజం కోసం కొట్లాడుతున్న గొంతుకలను కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. చావు ఏదో ఒకరోజు తప్పదు. కానీ సమాజం కోసం పోరాడి చావడానికి సిద్ధమేనన్నారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా వ్యక్తి స్వేచ్ఛను హరించారని కోర్టు మెట్లెక్కిన మొట్టమొదటి వ్యక్తిని తానేనన్నారు. కేసు వెనక్కి తీసుకోమని కొన్ని శక్తులు తనను వెంటాడుతున్నాయన్నారు. ఈ క్రమంలో తనకు ఏమౌతుందోనని తన కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. కాగా మాజీ మంత్రి హరీష్‌రావు తన ఫోన్‌తో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితుల ఫోన్‌లను ట్యాప్ చేయించాడని సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్ ఆరోపించారు. తన ఫోన్ ట్యాప్ అయిందంటూ గత ఏడాది జూన్ 19న చక్రధర్‌గౌడ్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. కానీ పోలీసులు పట్టించుకోకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు చక్రధర్‌గౌడ్‌ను గతంలో విచారించిన పోలీసులు సరైన ఆధారాలు తీసుకు రావాలని సూచించారు. ఈ మేరకు చక్రధర్‌గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీని కలిసి ట్యాప్ అయినట్టు అనుమానిస్తున్న సెల్‌ఫోన్‌తో పాటు యాపిల్ కంపెనీ నుంచి ఫోన్ ట్యాప్ అయిందని వచ్చిన మెయిల్ కాగితాలు, ఇతర వివరాలను విచారణ అధికారులకు అందచేశారు. హరీశ్‌రావుకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాననే కక్షతో తనపై అనేక కేసులు పెట్టి జైలుకు పంపించారని చక్రధర్‌గౌడ్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రంగనాయకసాగర్ కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది తానేనని ఆయన వెల్లడించారు..

# మంత్రులు చేపకూరతో విందులు చేసుకుంటున్నారు: కేటీఆర్ విమర్శలు

- విషాదంలోనూ మంత్రులు వినోదాలు చేసుకుంటున్నారని విమర్శ - హాస్టల్ విద్యార్థులకు అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని ఆగ్రహం - విద్యార్థులను గుళ్లో భోజనం తినమని చెప్పారంటూ ఆగ్రహం

**హైదరాబాద్:** తెలంగాణ మంత్రులు హెలికాప్టర్‌లో యాత్రలు చేస్తూ, చేపకూరతో విందు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్ఠకు చేరుకుందని ఆయన అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన ఆరోపణలు చేశారు. మంత్రులు విందులు చేసుకుంటూ, హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని ఆరోపించారు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని పరిస్థితుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. శివరాత్రి రోజున... అన్నం వండలేదు, గుడిలో తినండంటూ నాగర్ కర్నూలు జిల్లాలోని కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు సూచించడం దారుణమని అన్నారు.

ఇక్కడి ఎస్టీ హాస్టల్లో శివరాత్రి రోజునాడు 380 మంది విద్యార్థులకు గాను 200 మంది ఉన్నారని, మధ్యాహ్నం భోజనం గుడిబండ శివాలయంలో చేసే అన్నదానంలో, రాత్రి భోజనం వీరంరామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని సిబ్బంది చెప్పారని అన్నారు.

# దళిత వ్యతిరేక మనస్తత్వం

రాజ్యాంగ, సాంఘిక హక్కులపై ప్రత్యక్ష దాడి అని ఆయన అన్నారు. 'బిజెపి ప్రభుత్వ దళిత వ్యతిరేక మనస్తత్వానికి మరొక నిదర్శనం చూడండి! దళితుల హక్కులను పరిరక్షించే జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్‌ను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారు. కమిషన్‌లో రెండు కీలక పదవులు గడచిన ఏడాది కాలంగా ఖాళీగా ఉన్నాయి' అని రాహుల్ 'ఎక్స్'లో హిందీ పోస్ట్‌లో ఆరోపించారు. 'ఆ కమిషన్ రాజ్యాంగబద్ధ వ్యవస్థ. దానిని బలహీనపరచడం దళితుల రాజ్యాంగ, సాంఘిక హక్కులపై నేరుగా దాడి చేయడమే అవుతుంది. కమిషన్ కాకపోతే ప్రభుత్వంలో దళితుల వాణిని ఎవరు వింటారు? వారిఫిర్యాదులపై ఎవరు చర్య తీసుకుంటారు?' అని రాహుల్ పేర్కొన్నారు. 'ప్రధాని గారు! కమిషన్‌లోని అన్ని పదవులను సాధ్యమైనంత త్వరగా భర్తీ చేయాలి. దాని వల్ల అది దళితుల హక్కులను, ప్రయోజనాలను పరిరక్షించే తన బాధ్యతను సమర్థంగా నెరవేర్చగలదు' అని రాహుల్ సూచించారు. షెడ్యూల్డ్ కులాల వారు దోపిడీకి గురి కాకుండా, వారి సాంఘిక, విద్య, ఆర్థిక, సాంస్కృతిక ప్రయోజనాల పరిరక్షణ జరిగేలా చూసేందుకు ఏర్పాటు చేసిన రాజ్యాంగబద్ధ వ్యవస్థ జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్. కమిషన్ వెబ్‌సైట్ ప్రకారం, కిశోర్ మక్వానా సారథ్యంలోని కమిషన్‌లో వైస్ చైర్మన్, ఒక సభ్యుని పదవులు ఖాళీగా ఉన్నాయి.

# బస్సులో అత్యాచారం... నిందితుడి అరెస్టు

**ముంబయి :** మహారాష్ట్రలోని పుణేలో బస్సులో యువతిపై అత్యాచారం చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పార్కింగ్ చేసిన బస్సులో యువతిపై రామ్‌దాస్(36) అనే వ్యక్తి అత్యాచారం చేశాడు. దీంతో బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని ఆచూకీ తెలిపితే లక్ష రూపాయల రివార్డు ఇస్తామని పోలీసులు ప్రకటించారు. శ్రీరూర్‌లోని చెరుకు తోటలో రామ్‌దాస్ దాక్కున్నట్టు తెలియడంతో పోలీసులు డ్రోన్లు, జాగిలాల సహాయంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం అర్ధరాత్రి నిందితుడికి ఆకలేసి ఒక ఇంటికి వెళ్లి అడిగాడు. సదరు వ్యక్తి రామ్‌దాస్‌ను గుర్తుపట్టి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# లాంగ్వేజ్‌వార్...

మొదలుకాబోతుండడమే. ప్రాంతీయ భాషలు వర్సెస్ హిందీ అనే ఉద్యమం మళ్లీ పురుడుపోసుకుంటోంది. ఇంతకీ.. ఏంటీ భాషా ఉద్యమం? గతంలో ఇలాంటి ఉద్యమాలు ఏ పరిస్థితుల్లో జరిగాయి? అసలు.. భాషల పేరుతో గొడవలు ఎందుకు జరుగుతున్నాయి? లేటెస్ట్‌గా.. తెలుగు రాష్ట్రాల్లోనూ మొదలైంది రగడ. ఈ అంశంపై కంప్లీట్ అనాలసిస్..తెలంగాణ ప్రభుత్వం ఓ ఉత్తర్వు జారీ చేసింది. ఇకపై రాష్ట్రంలోని అన్ని స్కూళ్లలో.. అది సీబీఎస్ఈ కావొచ్చు, ఐసీఎస్ఈ కావొచ్చు, ఐబీ బోర్డుల పరిధిలో ఉన్న స్కూళ్లు కావొచ్చు.. తెలుగులో బోధన తప్పనిసరి చేస్తూ విద్యాశాఖ మెమో విడుదల చేసింది. నిజానికి నిర్బంధ తెలుగు బోధన చట్టం 2018లోనే వచ్చింది. కాని, పూర్తిస్థాయిలో అమలు చేయడంలేదు. కాని, ఈ చట్టాన్ని ఇకపై పకడ్బందీగా అమలు చేయాలనుకుంటోంది తెలంగాణ ప్రభుత్వం. ఇప్పటివరకు జరుగుతున్నదేంటంటే.. ఒకటో తరగతి నుంచి 8వ తరగతి వరకు మాత్రమే తెలుగు సబ్జెక్ట్ చెబుతున్నారు. ఎందుకంటే.. జాతీయ విద్యా విధానంలోని రూల్ ప్రకారం త్రిభాషా సూత్రం తప్పనిసరి. అంటే.. విద్యార్థులు ఇంగ్లీష్, హిందీతో పాటు స్థానిక భాష అయిన తెలుగును కూడా కంపల్సరీ చదవాలి. 8వ తరగతి వరకు మాత్రమే ఈ రూల్. 9, 10 తరగతులకు ఈ రూల్ లేదు. దీంతో.. కొన్ని సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ బోర్డుల స్కూళ్లలో.. ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా తీసుకుంటూ సెకండ్ లాంగ్వేజ్‌గా హిందీని తీసుకుంటున్నారు. మరీ ముఖ్యంగా.. తెలంగాణలో ఉంటున్న ఉత్తర భారతదేశానికి చెందిన విద్యార్థులు, ఇతర రాష్ట్రాల విద్యార్థులు హిందీని మాత్రమే సెలెక్ట్ చేసుకుంటున్నారు. తెలుగును వదిలేస్తున్నారు. కాని, ఇకపై అలా జరగడానికి వీల్లేదంటోంది తెలంగాణ ప్రభుత్వం. 9, 10 తరగతుల్లో కూడా తెలుగును ద్వితీయ భాషగా చదవాల్సిందేనంటోంది. ఇప్పటి వరకైతే.. ఎలాంటి వ్యతిరేకత, నిరసన రాలేదు గానీ.. మన పక్క రాష్ట్రాల్లో ప్రాంతీయ భాషల మధ్య, ప్రాంతీయ భాషలు, హిందీకి మధ్య రగడ జరుగుతున్న సమయంలోనే ఈ ఆర్డర్స్ రావడంతో ఈ టాపిక్ చెప్పుకోవాల్సి వచ్చింది. యాధృచ్ఛికమో ఏమో.. ఏపీలో కూడా ఈ తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియంపై శాసన మండలి వేదికగా పెద్ద రచ్చ జరిగింది. గవర్నర్ ప్రసంగంలో.. ఆరున్నర లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు, 4 లక్షల ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఉంది. కాని, తెలుగులో మాత్రం 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చేశాం అని ఉంది. బహుశా ట్రాన్స్‌లేషన్‌లో జరిగిన మిస్టేక్ ఇది. సో, గవర్నర్ ప్రసంగం ఇంగ్లీష్‌లో ఉంది కాబట్టి.. దాని ప్రకారమే వివరణ ఇచ్చుకుంటూ వెళ్లింది కూటమి ప్రభుత్వం. కాని, తెలుగులో వేరేలా ఉంది కదా అంటూ వాదిస్తూ వెళ్లింది ప్రతిపక్షం. అటుతిరిగి ఇటుతిరిగి.. గత వైసీపీ ప్రభుత్వంలో 'ఇంగ్లీష్ మీడియం'పై జరిగిన చర్చ దాకా వెళ్లింది. తెలుగు రాష్ట్రాల్లో ఒకే రోజు.. ఇలా తెలుగు భాషపై ప్రత్యేక ప్రస్తావనలు వచ్చాయి. అది కూడా.. ప్రాంతీయ భాషలకు, హిందీ భాషకు మధ్య వివాదం జరుగుతున్నప్పుడే వచ్చిన టాపిక్స్ ఇవి.

ఇంతకీ.. తమిళనాడు సమస్యేంటి? హిందీ భాషను అనుమతిస్తే తమిళం కనుమరుగవుతుందనే భయమా? సీఎం స్టాలిన్ ఎక్స్‌లో చేసిన మెసేజ్ చూస్తే.. తమిళం కచ్చితంగా కనుమరుగవుతుందనే అంటున్నారు. ఒక్క హిందీ భాష కారణంగా.. గత వందేళ్లలో ఉత్తర భారతంలోని 25 భాషలు కనుమరుగయ్యాయని చెబుతున్నారు సీఎం స్టాలిన్. వాటిలో భోజ్‌పురి, మైథిలీ, బుందేలీ, గర్వాలీ, కుమావోని, మాగాహి, మార్వారీ, మాల్వీ, ఛత్తీస్‌గఢి, సంథాలీ, అంజికా.. ఇలా ఎన్నో భాషలు మనుగడ కోసం ఎదురుచూస్తున్నాయంటూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అసలు ఉత్తర ప్రదేశ్, బిహార్ రాష్ట్రాలు హిందీ రాష్ట్రాలు కావంటూ సరికొత్త చర్చ తీసుకొస్తున్నారు. ఆ రాష్ట్రాల అసలు భాషలు కాలంలో కలిసిపోయాయంటూ భాషా ఉద్యమం రగిల్చే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడుకు అలాంటి పరిస్థితి రాకూడదనే.. హిందీని బలవంతంగా రుద్దొద్దని చెబుతున్నామన్నారు సీఎం స్టాలిన్. అయితే.. ఈ వివాదాన్ని, సీఎం స్టాలిన్ చెబుతున్న ద్విభాషా నినాదాన్ని హీరో విజయ్ మరో కోణంలో చూస్తున్నారు. చిన్నపిల్లలు కొట్లాడుకుంటున్నట్టు బీజేపీ, డీఎంకే తగువులాడుకుంటున్నాయంటూ మాట్లాడారు. డీఎంకే పార్టీకి ఎన్నికల అంశం కనిపించడం లేదు కాబట్టే.. హిందీ అంశాన్ని ఎన్నికల అస్త్రంగా మార్చే ప్రయత్నం జరుగుతోందనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

అసలు ఈ మొత్తం వివాదానికి కారణం ఏంటి? 2020లో తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానమే. ఈ చట్టం ప్రకారం.. ప్రతి ఒక్క రాష్ట్రంలో, ప్రతి ఒక్క స్కూల్‌లో ఇంగ్లీష్, హిందీతో పాటు ఆ రాష్ట్ర అధికారిక భాషను బోధించాలి. ఈ మూడు భాషలు తప్పనిసరి. అంటే.. ఆటోమేటిక్‌గా హిందీ భాషను కూడా తప్పనిసరి చేశారు. అన్ని రాష్ట్రాల్లో దీన్ని ఒప్పుకున్నారు గానీ.. తమిళనాడు మాత్రం ఒప్పుకోముగాక ఒప్పుకోము అంటోంది. అలా చేస్తే.. భవిష్యత్తులో తమ తమిళ భాషను హిందీ మరుగున పడేస్తుందని వాదిస్తోంది. హిందీ కారణంగానే ఉత్తర భారతదేశంలో ప్రాంతీయ భాషల పరిధి తగ్గిందని చెబుతోంది. కాని, కేంద్రం మాత్రం మరో వాదన వినిపిస్తోంది. విద్యార్థులకు అదనంగా మరో భాష నేర్పిస్తే మాత్రం నష్టమేంటి అని ప్రశ్నిస్తోంది. అంతేకాదు.. జాతీయ విద్యా విధానంలో భాగంగా త్రిభాషా సూత్రాన్ని అమలు చేయకపోతే మాత్రం.. అలాంటి రాష్ట్రాలకు జాతీయ విద్యా విధానం చట్టం కింద ఇచ్చే ఎడ్యుకేషన్ ఫండ్స్ ఇవ్వబోమని కూడా హెచ్చరించింది. దీని కారణంగానే.. రంజనా నాచియార్ బీజేపీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. అటు సీఎం స్టాలిన్ కూడా.. రాష్ట్రానికి 10వేల కోట్లు ఇస్తామన్నా సరే.. జాతీయ విద్యా విధానాన్ని తమిళనాడులో అమలు చేసేది లేదని తేల్చి చెప్పారు. త్రిభాషా సూత్రాన్ని అమలు చేసి.. తమిళనాడును 2వేల ఏళు వెనక్కి నెట్టే పాపాన్ని తాను అనుమతించబోనని క్లారిటీ ఇచ్చారు. అయితే.. దేశంలోని ప్రతి ఒక్క విద్యార్థికి రెండు రీజనల్ లాంగ్వేజెస్ నేర్చుకునేందుకే త్రిభాషా సూత్రం తీసుకొచ్చామనేది కేంద్రం చెబుతున్న మాట. ప్రాంతీయ భాషల ప్రాముఖ్యత ప్రధాని మోదీకి తెలుసు కాబట్టే.. వాటిని ప్రోత్సహించడానికి ఈ నిర్ణయం తీసుకున్నామనేది కేంద్రం వాదన. రాజ్యాంగంలో అధికార భాషలు 14 ఉంటే.. మోదీ ప్రభుత్వం వచ్చాక మొత్తం 21 భాషలకు అధికారిక స్థానం దక్కిందని చెబుతోంది. ఇతర దేశాలతో పోల్చితే.. ఒక్క భారతదేశ భాషలలోనే గొప్ప వైవిధ్యం ఉందని చెబుతోంది. సో, తమ ఉద్దేశం.. ప్రాంతీయ భాషలను దేశమంతా ప్రోత్సహించడమే తప్ప.. ఎవరిపైనా బలవంతంగా రుద్దడం లేదంటోంది. కాని, తమిళులు అలా తీసుకోవడం లేదు. ఎక్కడ హిందీ బోర్డులు కనిపించినా.. వెంటనే నల్లరంగు పూసేస్తున్నారు. చివరికి సెంట్రల్ గవర్నమెంట్ పరిధిలో ఉండే రైల్వే స్టేషన్లలోని పేర్లను కూడా నల్లరంగుతో చెరిపేస్తున్నారు. ఏటీఎంలు, బ్యాంకులు, పోస్టాఫీస్ బోర్డులపై హిందీ కనిపిస్తే చాలు దాన్ని కనిపించకుండా చేస్తున్నారు.

తమిళనాడులో హిందీపై వ్యతిరేకత రోజురోజుకు పెరుగుతోంది. చూస్తుంటే.. ఇది మరో భాషా ఉద్యమానికి దారి తీసేలా కనిపిస్తోంది. గతంలో హిందీ భాషకు వ్యతిరేకంగా తమిళనాడులో రెండుసార్లు పెద్ద ఉద్యమాలు జరిగాయి. ఆ ఉద్యమాల్లో కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు. అవసరమైతే.. అలాంటి ఉద్యమాన్ని నడిపేందుకూ తాము సిద్ధమేనంటూ కామెంట్ చేశారు సీఎం స్టాలిన్. హిందీపై ప్రత్యక్ష యుద్ధానికి తమిళనాడు మొత్తం సిద్ధమని ప్రకటించారు. దీనికోసమే ప్రత్యేకంగా మార్చి 5వ తేదీన అఖిలపక్ష భేటీ జరగబోతోంది. ఆ సమావేశంలో ఉద్యమం రూట్ మ్యాప్ కూడా రెడీ అవుతుందని చెబుతున్నారు. ఇంతకీ.. తమిళనాడులో ఈ భాషా ఉద్యమం పుట్టుకకు కారణమేంటి? గతంలో జరిగిన ఆ ఉద్యమాల నేపథ్యమేంటి?

జాతీయ భాష, అధికారిక భాష. ఈ రెండింటికీ అర్థాలు వేరు. జాతీయ జెండా, జాతీయ జంతువు, జాతీయ చిహ్నం ఉన్నట్టే.. ఒక భాషను గుర్తించడం జాతీయ భాష అవుతుంది. ఆ ఒక్క భాషతో భారతీయత, భారతీయ సంస్కృతి-సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉండాలి. కాని, ఇప్పటి వరకు అలాంటి జాతీయ భాష లేదు మనకు. ఇక.. అధికార భాష. కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్రాలతో ఏ భాషలో సంప్రదించాలి, లేదా ఒక రాష్ట్రం మరో రాష్ట్రంతో ఏ భాషలో కమ్యూనికేట్ చేయాలి. దీన్ని నిర్వచించేదే అధికారిక భాష. ఇప్పటివరకైతే.. కేంద్రం నుంచి రాష్ట్రాలకు, రాష్ట్రానికి మరో రాష్ట్రానికి మధ్య ఇంగ్లీష్‌లోనే కమ్యూనికేషన్ జరుగుతోంది. కాని, ఇంగ్లీష్ ఒక్కటే అధికారిక భాష కాదు. జాతీయ స్థాయిలో అధికార భాషలుగా హిందీ, ఇంగ్లీష్‌తో పాటు.. రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో చేర్చిన 22 భాషలకు అధికార భాషల హోదా ఉంది. ఈ 22 భాషలను కేంద్రం అధికారిక భాషలుగా గుర్తించిందని చెబుతారు. అది నిజమే. కాని, దేశాన్ని ప్రతిబింబించేలా ఒక భాష అంటూ లేదు. అందుకే.. భారతదేశానికంటూ ఒక జాతీయ భాష లేదా అధికారిక భాష ఉండాలనే చర్చ జరుగుతోంది. ఈ వాదన ఇప్పటిది కాదు.. స్వాతంత్రం రావడానికంటే ముందు నుంచే ఉంది. జవహర్‌లాల్ నెహ్రూ, బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా గాంధీ.. వీళ్లంతా ఒకే దేశం- ఒకే భాష కోసం ప్రయత్నించారు. కానీ, వారి ప్రయత్నాలు ఫలించలేదు. అందుకు కారణం.. మిగిలిన రాష్ట్రాలను తమ భాషను తక్కువ చేసుకోడానికి అంగీకరించకపోవడమే. ఇదే టాపిక్‌ను మరింత డిటైల్డ్‌గా చూద్దాం.థామస్ బాబింగ్టన్ మెకాలే. ఇండియాలో ఇంగ్లీష్ భాషకు పునాదులు వేసిన బ్రిటిషర్. భారతదేశాన్ని సులభంలో ఎలా జయించవచ్చో చెబుతూ.. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఓ లెటర్ రాశాడు మెకాలే. ప్రతి భారతీయుడు చదవాల్సిన ఉత్తరం అది. అందులో ఏముందంటే..


'నేను ఇండియా మొత్తం తిరిగాను.. ఎక్కడా ఒక దొంగ గాని, ఒక బిచ్చగాడు గాని కనిపించలేదు. కారణం.. ఈ దేశంలో ఉన్న అపార సంపద, ఆధ్యాత్మికత, నైతిక విలువలు, అన్నిటికంటే మించి విద్యావిధానం. ఎప్పుడైతే ఇంగ్లీష్ భాషే గొప్పది అనిపించేలా చేసి, వారి సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌ను దెబ్బతీస్తామో.. అప్పుడు మాత్రమే భారతదేశాన్ని జయించగలం' అని రాసుకొచ్చాడు. ఒకవిధంగా ఈ దేశ విద్యావిధానాన్ని నాశనం చేసింది, ఇంగ్లీష్ భాషను బలవంతంగా రుద్దింది.. మెకాలేనే. అందుకే, ఒక దేశం, ఒక భాష, ఒక సంస్కృతి అనే భావనతో ఉద్యమిస్తేనే దేశానికి స్వాతంత్రం వస్తుందని నమ్మి ఆ దిశగా పోరాటం చేశారు. కాని, అప్పటికే విభిన్న భాషల దేశం మనది. దక్షిణాదిన హిందీ మాట్లాడేవారు కాదు. అందుకే, ఆ బాధ్యతను తీసుకున్నారు మహాత్మా గాంధీ. భాష పరంగా ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలను ఏకం చేసేందుకు హిందీ ఉద్యమం ప్రారంభించారు. 1937లో మద్రాస్ ప్రెసిడెన్సీలోని స్కూళ్లలో హిందీని తప్పనిసరి చేస్తూ అప్పటి గవర్నర్ జనరల్ సి.రాజగోపాలాచారి ఆదేశాలు జారీచేశారు. కాని, హిందీ కారణంగా అగ్రవర్ణాలకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని భావించిన ద్రవిడ ఉద్యమ నాయకుడు పెరియార్ రామస్వామి పోరాటానికి దిగారు. మూడేళ్ల పాటు ఉధృతంగా సాగిన ఆ ఉద్యమంలో ఇద్దరు చనిపోయారు. దీంతో 1940 ఫిబ్రవరిలో.. హిందీ తప్పనిసరి కాదంటూ ఆ ఉత్తర్వులను రద్దు చేశారు.దఇక స్వాతంత్రానికి ముందే.. 'మన పాలన, మన రాజ్యాంగం' అంటూ ఏర్పాట్లు చేసుకోవడం మొదలుపెట్టారు. అందులో భాగంగా జాతీయ పతాకం కూడా ఖరారైంది. దాదాపు అన్ని విషయాల్లోనూ ఐక్యత కనిపించింది. ఎటొచ్చీ.. భాష విషయంలోనే విభేదాలొచ్చాయి.

సత్యమేవ జయతే



# దూకుడు పెంచిన ఎమ్మెల్సీ కవిత!

**సత్యమేవజయతేబితెలంగాణ** భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకురాలు, జాగృతి ఫౌండర్, ఎమ్మెల్సీ కవిత ఈ మధ్య వివిధ జిల్లాలు పర్యటిస్తూ పొలిటికల్ ఆక్టివిటీస్ చేస్తూ పార్టీ క్యాడర్లో జోష్ నింపుతున్నారు. గత 15 రోజులుగా కవిత టూర్ షెడ్యూల్ గమనిస్తే ఇది అందరికి అర్థం అవుతుంది..... ఫిబ్రవరి 28 అంటే ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా సింగోటం లక్ష్మి నరసింహ స్వామి ని దర్శనం చేసుకుని అక్కడ ముందుగా అనుకున్న కార్యక్రమాలు చేస్తున్నారు.. నిన్న తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ పెట్టి రేవంత్ రెడ్డి ని టార్గెట్ చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేసారు.. మొన్న అంటే ఫిబ్రవరి 26 న వేములవాడ రాజన్న ని దర్శనం చేసుకుని అక్కడ మాట్లాడారు... అంతకు ముందు రోజు మహబూబాబాద్ జిల్లాలో పర్యటించి ఉద్యమ కారుడికి జెరాక్స్ మిషన్, కంప్యూటర్ అందజేశారు. అంతకు ముందు నల్లగొండ, సిద్దిపేట జిల్లాలో పర్యటించారు..ఇలా నిత్యం వార్తల్లో ఉంటూ ఆయా జిల్లాలో ని తన క్యాడర్ లో ఉత్సాహం నింపుతున్నారు. కవిత వస్తుందంటే సహజంగా క్యాడర్,



ఆయా జిల్లాల్లో ఉండే ప్రజా ప్రతినిధులు, బిఆరెస్ నేతలు భారీగా వస్తున్నారు. ఆమె దృష్టిలో పడేందుకు వారు నానా యత్నాలు చేస్తున్నారు.. ఎమ్మెల్సీ కవిత వెళ్లే జిల్లాలకు కూడా భారీ కాన్వాయ్ తో వెళుతుండటం కనిపించింది. కేసీఆర్ బిడ్డ గా, మాజీ ఎంపీ గా,జాగృతి వ్యవస్థాపకురాలిగా, ఎమ్మెల్సీ గా కవిత కు మంచి ఫాలోయింగ్ ఉన్నది. తన టూర్స్ వెనక ఉన్న ఉద్దేశం ఏంటో స్పష్టంగా తెలియక పోయిన రాజకియంగా పార్టీని బలపరచడం, తాను రాజకియంగా సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకోవడమే అని ఓ పొలిటికల్ లీడర్ అన్నాడు... హిందీ,ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రవీణ్యం, సబ్జెక్టు పట్ల పూర్తి అవగాహన, స్పష్టమైన ఉచ్చారణ ఉండటం తో ఆమె మాట్లాడే తీరు మీడియా ని ఆకర్షస్తుంది. రోజు వార్తలో వ్యక్తి లా ఉంటున్నారు. తెలుగు మీడియా, డిజిటల్ మీడియా, యు ట్యూబ్ చానెల్స్ ఆమెకు బాగా సహకరిస్తున్నాయి. ప్రతి రోజు కవిత ప్రోగ్రాం కు మంచి ప్రాచుర్యం ఇస్తున్నాయి. సోషల్ మీడియా లో కవిత స్వయంగా పోస్టు పెడితే భారీగా లైక్స్, షేర్స్, రీ పోస్టు, లక్షల్లో చూస్తున్నారు. కవిత

# చికెన్ వద్దు మటనే ముద్దు

**సత్యమేవ జయతి పుల్కల్**ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో చికెన్ కోళ్లకు వైరస్ వచ్చిన వైరస్ వల్ల తెలంగాణ గ్రామీణ ప్రజలు చికెన్ తినేందుకు జంకుతున్నారు ఎందుకంటే వివిధ ప్రాంతాల్లో పౌల్ట్రీ ఫార్మ్ లో ఉన్న కోళ్లకు వైరస్ కి వేలాది కోలు చనిపోతున్నాయి ఇట్టి వార్తను విన్న ఆయా గ్రామాల ప్రజలు చికెన్ తినేందుకు తీవ్ర నరకాయాత్ర అనుభవిస్తున్నారు ఆయా గ్రామంలో ఉన్న పౌల్ట్రీ ఫారంలో పెంచుతున్న కోళ్లను ఏదో ఒక అంటూ వ్యాధి వచ్చి అవి ఎక్కడికక్కడే చనిపోతున్నాయి కావున గ్రాముల ప్రజలు అట్టి విషయాన్ని తెలుసుకొని చికెన్ తినేందుకు తిరస్కరిస్తున్నారు దీంతో పోలిటీ ఫారం యజమాలు లబోదిబోమంటున్నారు ఇట్టి విషయాన్ని పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లేనా అట్టి అధికారులు కోళ్ల ఫారం యజమాలతో కుమ్మక్కై వారు ఇచ్చే మామూళ్లకు తలొగ్గి సామాన్య ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చికెన్ పట్ల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది కావున జిల్లా అధికారులు వెంటనే మండలంలో ఉన్న పార్టీ



ఫారం లను సందర్శించి ప్రతి పౌల్ట్రీ ఫారం ను క్షుణ్ణంగా పరిశీలించి అయ్యా ఫారం లో ఉన్న కోళ్లకు చికిత్సలు నిర్వహించి అట్టి కోళ్లను





ప్రజలు తినవచ్చా లేదా తినక పోవచ్చా అనే ఒక నిర్ధారణ చేసి మారుమూల గ్రామీణ ప్రజలను ఆదుకోవాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు

# హత్యా కేసులో నిందితులకు జీవిత ఖైదు - జిల్లా ఎస్పీ

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్.2.04.2018 సంవత్సరం లో ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరం లోని ఏ1,ఏ3,ఏ4 మరియు ఏ6 నిందితులకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి చొప్పున 1000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 4 నెలల సాధారణ జైలు శిక్ష విదిస్తూ గౌరవ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి శ్రీ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి గారు ఈ రోజు తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలిపినారు. అట్టి కేసుకు సంబందించిన వివరాలు క్రింది విదంగా ఉన్నాయి.

తేది : 22.04.2018 రోజున ఉదయం అందజా 09.00 గంటలకు పెండ్యాల యాదమ్మ (ఫిర్యాదురాలు) భర్త పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు) తన స్వంత గ్రామం మైలారం లో పొలం పనులు చూసుకొని వస్తానని తనకు తెలిసిన హరిదాస్ పల్లి గ్రామానికి చెందిన వినోద్ కుమార్ అనే వ్యక్తిని వెంట తీసుకొని వెళ్ళినాడు. పొలం పనులు చూసుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ఉదయం 11.30 గంటలకు మైలారం గ్రామానికి చెందిన 7 మంది పాత కక్షలు మరియు రాజకీయ కక్షలు మనస్సులో పెట్టుకొని వేట కొడవలి,కర్రలతో వెంబడించి దాడి చేయగా పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు)తలకు , మెడకు,చెవికి బలమైన గాయాలతో మృతి



చెందాడు అని పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు) ని కొడుతుండగా వినోద్ కుమార్ అక్కడి నుండి పారిపోయి పెండ్యాల యాదమ్మ (ఫిర్యాదురాలు)కు సమాచారం అందించినాడు అని ఫిర్యాదురాగ అప్పటి ధారూరు ఎస్‌హెచ్ఓ డి.రాజు, ఏఎస్ఐ కేసు నమోదు చేయగా ఐఓ అప్పటి ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, అప్పటి వికారాబాద్ డిఎస్పి శిరిష రాఘవేందర్ గార్లు ఇన్వెస్టిగేషన్ చేసి గౌరవ కోర్ట్ నందు అప్పటి వికారాబాద్ డిఎస్పి శిరీష రాఘవేందర్ గారు ఛార్జ్ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న గౌరవ డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి శ్రీ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి గారు ఈ రోజు నిందితులు ఏ1)మదులపల్లి దాసు, ఏ3)మదులపల్లి ప్రశాంత్ కుమార్ , ఏ4)మదులపల్లి అరుణ్ కుమార్ మరియు ఏ6)మదులపల్లి భాస్కర్ లకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి 1000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 4 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ గారు తెలిపినారు.

ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా స్పెషల్ పీపీ పి.సమరసింహ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారులు అప్పటి వికారాబాద్ డి ఎస్ పి శిరీష రాఘవేందర్, ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, అప్పటి ధారూర్ ఎస్‌హెచ్ఓ ఏఎస్ఐ రాజు, ఇట్టి కేసు బ్రీఫింగ్ ఆఫీసర్లు అప్పటి ధారూరు ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ప్రస్తుత ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘురాములు, ప్రస్తుత ధారూర్ ఎస్‌హెచ్ఓ అనిత, సిడిఓలు షబ్బీర్ పాషా , జె.శంకర్, లైజనింగ్ ఆఫీసర్ బి.వీరన్న గార్లు పనిచేయడం జరిగింది. ఇట్టి అధికారులకు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐ పి ఎస్. అభినందించడం జరిగింది....

## విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పరిచయం

### సాంకేతిక విజ్ఞానంలో విద్యార్థులు రాణించాలి

### లిమెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఐఏఎస

సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ మెదక్ జిల్లా నర్సాపూర్ లోని పి ఎల్ ఎన్ లో భాగంగా ఆర్టిఫిషియల్ (ఏ1) కంప్యూటర్ ల్యాబ్స్ ను ఉపయోగిస్తూ పిల్లలయొక్క సామర్థ్యాలను పెంపొందించుటకు నర్సాపూర్ ప్రాథమిక పాఠశాల నెంబర్ 2 పాఠశాలను మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 4వ తరగతి విద్యార్థిని ప్రతిభను పరీక్షిస్తూ పిల్లలు ఏ విధంగా స్వతహాగా తమ యొక్క సామర్థ్యాలను పరీక్షించుకోవాలో కలెక్టర్ వివరించడం జరిగింది. తదుపరి మూడో తరగతి తెలుగు బోధిస్తున్న ఉపాధ్యాయుడు కోలా రవి తరగతి ని సందర్శించి పిల్లల సామర్థ్యాలను పరీక్షించడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాధికారి తార సింగ్,పాఠశాల హెచ్.ఎం. మక్సుద్ అలీ, ఉపాధ్యాయులు గణేష్, ఆర్. సరిత, రవి కిష్టయ్య బుష్ర పి.సరిత, ఇంతియాజ్ అప్సాన సి.ఆర్.పి. లు నర్సింహా చారి, భైరవ రెడ్డి



## ఇదీ తెలంగాణ రాష్ట్రంలోని హాస్టల్ల పరిస్థితి

సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్ మెతుకు ఆనంద్.

అన్నం కోసం కిలోమీటర్లు నడిచిన విద్యార్థులు.

అన్నం తినాలంటే కిలోమీటర్ల కొద్ది నడిచి వెళ్లి తినిరమ్మని కాలినడకన విద్యార్థులను పంపించిన సిబ్బంది.

ఎంత తిరిగిన అన్నం లేక మరుసటి రోజు వరకు పస్తులు ఉన్న విద్యార్థులు.

విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు సంబంధిత అధికారులపై చర్యలేవి

ఈరోజు ఈనాడు పత్రిక ప్రచురించిన వివరాల ప్రకారం.....

నాగర్ కర్నూల్ జిల్లా, బల్మూర్ మండలం, కొండనాగుల లోని ఎస్టీ బాలుర వసతి గృహంలో బుధవారం నాడు మహాశివరాత్రి సందర్భంగా 380 మంది ఉన్న విద్యార్థులలో 108 మంది తమ స్వగ్రామాలకు వెళ్లిపోయారు. మిగిలిన 200 మంది వసతిగృహంలోనే ఉండగా సిబ్బంది ఉదయం అల్పాహారం, నీళ్లచారు వడ్డించారు..







మధ్యాహ్నం విద్యార్థులకు ఎలాంటి వంట చేయకపోగా ఆకలిగా ఉందని అడిగిన విద్యార్థులకు అక్కడి నుండి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న గుడిబండ క్షేత్రం (శివాలయం) లో అన్నదానం చేస్తున్నారని, అక్కడికి వెళ్లి తినాలని ఆదేశించారు

రాత్రి వీరంరాజు పల్లి రోడ్డు లోని గంగమ్మ దేవాలయం వద్ద వెళ్లి తినాలని విద్యార్థులను ఆదేశించారు

ఆకలితో అలమటిస్తున్న విద్యార్థులు వేరే మార్గం లేక పరుగులు తీశారు... పాపం వారికి ఎక్కడ కూడా అన్నం దొరకలేదు దాంతో ఆ విద్యార్థులు మరుసటి రోజు ఉదయం వరకు పస్తులు ఉండాల్సిన దుస్థితి.

వసతిగృహ సంక్షేమ అధికారిని విషయంపై ఆరా తీసిన పత్రికా మిత్రులకు ఆయన నిర్లక్ష్యంగా నేను ఆరోజు వెళ్లలేదంటూ సమాధానం చెప్పి దాటవేసారు.

రాష్ట్రంలో పాలన కుంటుపడగా, కనీసం చిన్న పిల్లలకు సైతం అన్నం పెట్టలేని దుస్థితి ఉందని అన్నారు...









సత్యమేవ జయతే పుల్కల్ ప్రతినిధి రంజాన్ పండుగకు అన్ని విధాలుగా పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న మసీదును పలు రకాల రంగులతో విద్యుత్ దీపాలతో ఘనంగా ము స్తావు చే సారు మార్చి 2 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు 29 రోజుల పాటు ముస్లిం సోదరి సోదరీమణులు ప్రతి ఒక్కరూ ఉపవాస దీక్షలు.. చేపడతామని ఆయన అన్నారు ఇట్టి ఉపాస దీక్షలో భాజపా నాయకులు మైనార్టీల పట్ల అసభ్య పదజాలాలు వాడడమే కాకుండా ఇతరత్రా ముస్లింల పట్ల ఏ ఒక్కరు అవహేళన చేసిన అవహేళన చేసిన వారిపై స్థానిక పుల్కల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామన్నారు

: పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న జుమ్మా మసీదు కార్యనిర్వహధికారి మహమ్మద్ మస్జిద్ సదర్ సాబ్. అయినా మహమ్మద్ తాజోద్దీన్, నిజాముద్దీన్ గ్రామము పుల్కల్ జిల్లా సంగారెడ్డి గారు తమ సొంత గ్రామమైన

బి: పుల్కల్ జుమా మసీదును అన్ని విధాలుగా అభివృద్ధి పనులను చేశారు అంతేకాకుండా తమ సొంత ఖర్చులతో అట్టి ఆలయానికి ఎన్నో రకాల పనులు చేశారు అయినప్పటికీ

బి: పుల్కల్ ఉమ్మడి పరిధిలోనే పుల్కల్ గ్రామంలో ఉన్న మసీదును తన వంతు సహాయం కింద అట్టి మసీదును రెట్టింపు చేస్తాం అంతేకాకుండా ఎన్ని అష్ట కష్టాలు వచ్చినా ఏ ఒక్కరికి భయపడకుండా తమ సొంత నిధులతో పుల్కల్ గ్రామంలో నడి బొడ్డులో ఉన్న దర్గా మసీదును అదే త్వరలో రాబోయే మొహరం వరకు అట్టి పనులను పూర్తి చేస్తామని ఆయన అన్నారు ఇట్టి

సత్యమేవ జయతి పుల్కల్ ప్రతినిధి

ముస్లింలకు అతిపెద్ద పండుగ అయిన రంజాన్ మాసంలో ప్రతి ఒక్క ముస్లిం 30 రోల పాటు కఠిన ఉప కఠిన ఉపవాస దీక్షలు చేపడతారు ప్రతిరోజు ఉపవాసాలు ఉంటూ కుటుంబ సభ్యులు తమ తమ కుటుంబంలో ఆ భగవంతుడు కుటుంబంలో ఉన్న సమస్యలను త్వరలో పూర్తి చేసి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు గ్రామ ప్రజలు కోరుతున్నారు ఈ రంజాన్ మాసం అంటే ముస్లిం మైనార్టీ సోదరులకు అతిపెద్ద పండుగ ఈ ముస్లిం మైనార్టీ సోదరులు రంజా

%ళి2:49 ్రావీ, 2/28/2025ఠి% ం91 99633 06152: పండుగ రోజు డప్పు వాయిద్యాలతో భారీగా పణసంచాలు కలుస్తూ యువకులు ఆయా రంగాల్లో నృత్యాలు చేస్తూ రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు అంగరంగ వైభోగంగా జరుపుకుంటారు దీంతో రంజాన్ పండుగ ప్రతి పల్లెలో ప్రతి ఊర్లో అంగరంగ వైభవంగా సాగుతుంది ఈ పండుకో రోజు ముస్లిం మైనారిటీ నాయకులు తమ గ్రామాలలో ఉన్న కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అలింగం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతారు అంతేకాకుండా ముస్లిం మైనార్టీ ఇండ్లలో చేసిన తీపి పదార్థాలతో పాటు ఇతర వస్తువుతో కూడిన భోజనాన్ని వారికి అందిస్తారు అనంతరం ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు

## ఎర్రమట్టి తవ్వకాలను ఆపండి...



**సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్** వికారాబాద్ మండలం పులుసుమామిడి గ్రామం "పరమేశ్వర దేవాలయ" గుట్టను తవ్వి అక్రమ మట్టి రవాణా చేస్తునారు. పులుసుమామిడి గ్రామ ప్రజలు గిరి ప్రదక్షణ చేస్తున్న క్రమంలో పక్కనే వున్న గుట్ట ఎర్రమట్టిని తవుతున్న జె సి బిని ముట్టడించడం జరిగింది. గత కొన్ని నెలలుగా ఈ అక్రమ మట్టి తవ్వకాలు చేస్తున్న ఏ అధికారులు కూడా పటించుకోడం లేదు. పగలు రాత్రి అని తేడలేకుండా మట్టిని తరలిస్తున్నరు అందుకే ఈ రోజున గ్రామ ప్రజలు పెద్ద మొత్తంలో మట్టి తవ్వకాలు చేస్తున్నా వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దయచేసి అధికారులు ఇప్పటికైనా పట్టించుకోని గుట్టను కాపాడాలని అన్నారు. వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

### వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా

### అధ్యక్షురాలు గా కోట పల్లి సంతోష రాజు .....



వికారాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ జడ్పీటీసీ కోటపల్లి సంతోష రాజు ఎన్నిక అయ్యారు. సంతోష మాట్లాడుతూ రేవంత్ రెడ్డి హయాంలో మహిళలకు న్యాయం జరుగుతూ అని అన్నారు.నాకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినా రాష్ట అధ్యక్షురాలు. ఎం సునితరావు నాకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలిపారు వికారాబాద్ ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో ప్రసాద్ కుమార్ ను ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు. వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారిని పరామర్శించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి గారికి ఇటీవల గుండె ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకొని, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు, పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారు స్వయంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఉన్న వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి గారితో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన శాసనసభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు గారు , డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు , మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గారు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజనేయులు గౌడ్ గారు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. ఆవుల రాజిరెడ్డి గారు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారిని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు. అలాగే, త్వరితగతిన కోలుకుని ప్రజాసేవలో మరింత క్రియాశీలంగా పాల్గొనాలని ఆకాంక్షించారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు.





**రీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (163)**

**%బీఎన్ఎస్% సెక్షన్ అమలు**

**జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు (30)**

**సెంటర్లలో మొత్తం (6238) మంది విద్యార్థులు**

**మార్చ్ 5 నుంచి 23 వరకు పరీక్షలు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

సత్యమేవ జయతే న్యూస్: మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ నిర్వహించడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో 163 బిఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు.

పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు.

అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి సంబంధింత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల శెల్గిరలో జాతీయ సైన్స్ దినోత్సవం




సత్యమేవజయతేమనూర్ మనూర్ మండలం శెల్గిరాలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని టిఎల్ఎం మేళా మరియు ఫుడ్ మేళ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మనూర్ మండల విద్యాధికారి రాజశేఖర్ ,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాజు,నారాయణఖేడ్
మైనార్టీస్కూల్ ప్రిన్సిపాల్ మేడం
ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు
ఈ ఫుడ్ ఫెస్టివల్లో గ్రామం నుంచి
మాజీ జెడ్పిటిసి పురంజన్ ఇతర గ్రామ పెద్దలు,100 మంది పిల్లల తల్లిదండ్రులు పాల్గొని

పిల్లలు తయారు చేసిన టిఎల్ఎమ్ మేళను పరిశీలించి పిల్లల ప్రతిభను కొనియాడారు
భవిష్యత్తులో మంచి స్థాయికి వెళ్లాలని పలువురు విద్యార్థులకు ఆశీర్వదించారు ఫుడ్ ఫెస్టివల్ లో రకరకాల వంటలను ఏర్పాటుచేసి అబ్బురపరిచారు పాతకాలం నాటి వంటకాలను ముఖ్య అతిథులు పరిశీలించి అభినందించారు
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ కుమార్, వీరయ్య స్వామి, నర్సింలు,రాములు ,విట్టల్
ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# పునర్జన్మ అనేది వాస్తవమేనా?




సత్యమేవ జయతే :వట్పల్లి మనమందరం ఆధ్యాత్మిక జీవులం లేదా ఆత్మలం, మన శరీరాల ద్వారా మన పాత్రలను పోషిస్తున్నాము. మన స్వభావం లేదా సంస్కారాల ఆధారంగా మన ఆధ్యాత్మిక ఆలోచనలు, మనం విజువలైజ్ చేసేది, ప్రవర్తించేది వేర్వేరుగా ఉంటాయి. అలాగే, మనం ఎప్పటికప్పుడు భౌతిక వస్త్రాలు లేదా శరీరాలను మార్చుకుంటూ జనన-మరణ చక్రంలోకి వస్తాము అనేది సాధారణంగా అంగీకరించబడిన వాస్తవం. దీన్నే పునర్జన్మ అంటారు.

అదే సమయంలో పునర్జన్మను నమ్మని మరియు ఇది కేవలం ఒక ఊహ అని భావించే వారు ప్రపంచంలో చాలా మంది ఉన్నారు. జీవితం ఒక భౌతిక విషయం మాత్రమే మరియు అన్ని ఆలోచనలు మరియు విజువలైజేషన్ మెదడు చేత చేయబడుతుంది కానీ ఆత్మ కాదని అంటారు వాళ్లు. సంస్కారాలు లేదా స్వభావం అనేది మనకు జన్మనిచ్చిన మన తల్లిదండ్రుల నుండి వారసత్వంగా పొందిన భౌతిక జన్యువులు తప్ప మరొకటి కాదని, అవి ఆత్మ ద్వారా తీసుకువెళ్ళబడవని కూడా వారు నమ్ముతారు.

భగవంతుడు కూడా మనలాగే ఆధ్యాత్మిక శక్తి అని, వారు జనన-మరణ చక్రంలోకి రారని ఆధ్యాత్మికత మనకు ముఖ్యమైన జ్ఞానాన్ని ఇస్తుంది. వారు నిరంతరం పరంధామంలో ఉంటారు. భూమి మీదకు ఒక్కసారి మాత్రమే దిగి వస్తారు, అది ప్రపంచం దాని ఆధ్యాత్మిక శక్తిని కోల్పోయి, లక్షణాలలో దిగజారినప్పుడు వస్తారు. భగవంతుడు భూమిని మరియు భూమిపై తమ పాత్రను పోషించే ఆత్మలందరినీ తన ఆధ్యాత్మిక సుగుణాలతో నింపి, ప్రపంచాన్ని మళ్లీ ఉన్నతంగా చేస్తారు. వారు ఇనుప యుగం లేదా కలియుగాన్ని స్వర్ణ యుగం లేదా సత్యయుగంగా మారుస్తారు, దీనిని స్వర్గం లేదా హెవెన్ అని కూడా పిలుస్తారు.

భగవంతుడు భూమిపైకి వచ్చినప్పుడు పునర్జన్మ యొక్క జ్ఞానాన్ని ఇస్తారు. స్వర్ణయుగం ప్రారంభం నుండి ఇనుప యుగం ముగింపు వరకు వివిధ భౌతిక వస్త్రాల ద్వారా ఆత్మలు తమ పాత్రలను ఎలా పోషిస్తాయో మనకు చెప్తారు. భగవంతుడు ఆత్మలను స్వచ్ఛంగా చేసిన తరువాత మళ్లీ తిరిగి స్వర్ణ యుగంలో పాత్రను పోషిస్తాయి. స్వర్ణయుగం నుండి ఇనుప యుగం వరకు ఈ చక్రం మళ్లీ మళ్లీ రిపీట్ అవుతుంది.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీ అందజేసిన ఎంపీ సురేష్ షేట్కార్ కూతురు శివాని షేట్కార్



సత్యమేవజయతేబినారాయణఖేడ్
నారాయణాఖేడ్ నియోజికవర్గం
కల్హేర్ మండల్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన
👉పీ. కిష్టయ్య %యా%% పీ. పోచయ్య గారికి అత్యవసర చికిత్స నిమిత్తం
👉జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ఆదేశల మేరకు
👉సీఎం సహాయనిది నుండి మంజూరైనా 2.5(లక్షల ) ఎల్వోసి చెక్కును
👉 ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ కూతురు శివాని షేట్కార్ బాధితుడి కుటుంబ బంధువు బాలరాజ్ కి అందించి మాట్లాడుతూ పేదల పాలిట సీఎం సహాయనిది ఫండ్ వరం లాంటిదని తెలిపారు.

## హోమ్ గార్డ్ కృష్ణ కు గాయాలు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తున్న పోలీసుల పైకి దూసుకొచ్చిన బైకర్ ...



.సత్య మేవ జయతే. వికారాబాద్ టౌన్ వికారాబాద్ నుంచి దన్నారం వైపు వెళ్లే కట్టెల మిషన్ వద్ద డ్రంక్ అండ్ టెస్టులు చేస్తున్న పోలీసుల పైకి ఒక బైకర్ దూసుకు వచ్చారు. తప్పతాగి దొరికి పోతానని గ్రహించిన బైకర్ స్పీడ్ గా బైక్ నడిపారు. దీనితోవిధుల్లో ఉన్న హోమ్ గార్డ్ కృష్ణ ను ఢీ కొట్టిన బైక్. గాయాల పాలైన వికారాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణ గాయాలు అయ్యాయి..

# నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 నోటిఫికేషన్...... 4 ఏళ్ల బీఈడీ కోర్సులో ప్రవేశాలు



**సత్యమేవజయతేతెలంగాణ**నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించే నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 నోటిఫికేషన్‌ను ఎన్‌టీఏ విడుదల చేసింది. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా దేశంలోని ఐఐటీ, ఎన్ఐటీ, ఆర్ఐఈ , ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో 4 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ఐటీఈపి)లో ప్రవేశాలు కల్పిస్తారు.
- ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
- దేశ వ్యాప్తంగా ఇంగ్లిష్, హిందీ, తెలుగుతోపాటు మొత్తం 13 భాషల్లో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ఐటీఈపీ) 2025 పరీక్షలో వచ్చిన ర్యాంకు ఆధారంగా దేశవ్యాప్తంగా 64 జాతీయ స్థాయి విద్యా సంస్థల్లో 6,100 సీట్లలో ఐటీఈపీ ప్రోగ్రామ్‌లో అడ్మిషన్లు కల్పిస్తారు
- ఆయా సంస్థలు కౌన్సెలింగ్ నిర్వహించి బీఏ-బీఈడీ, బీకాం-బీఈడీ, బీఎస్సీ-బీఈడీ కోర్సుల్లో సీట్లను కేటాయిస్తాయి.
- ఇంటర్మీడియట్ లేదా పన్నెండో తరగతిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఎవరైనా ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చు.

అభ్యర్థులకు ఎలాంటి వయోపరిమితి లేదు.
ఐఎపిటి అధికారిక వెబ్‌సైట్ నుండి రిజిస్ట్రేషన్ ఫారమ్‌ను పొందవచ్చు..
ఆన్‌లైన్ విధానంలో మార్చి 16, 2025వ తేదీ రాత్రి 11.50 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.
- దరఖాస్తు రుసుము కింద జనరల్ అభ్యర్థులు రూ.1200, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.1000, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ, థర్డ్ జెండర్ అభ్యర్థులు రూ.650 చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించవల్సి ఉంటుంది.

తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే..
తెలంగాణలో ఉర్దూ వర్సిటీ 150 సీట్లు, వరంగల్ ఎన్ఐటీ లో 50 సీట్లు, లక్షెట్టిపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 50 సీట్లు,
ఆంధ్రప్రదేశ్‌లో.. తిరుపతిలోని నేషనల్ సంస్కృత యూనివర్సిటీలో (50 సీట్లు), శ్రీకాకుళం డా బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో 100 సీట్ల చొప్పున ఉన్నాయి.
ముఖ్యమైన తేదీలు ఇవే
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 16, 2025.
దరఖాస్తు సవరణ తేదీలు: మార్చి 18, 19 తేదీల్లో..
సిటీ ఇంటిమేషన్ స్లిప్ వెల్లడి: ఏప్రిల్ మొదటి వారం
అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ తేదీ: పరీక్షకు 3, 4 రోజుల ముందు నుంచి
నేషనల్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 పరీక్ష తేదీ: ఏప్రిల్ 29, 2025.
రాత పరీక్షకు సిద్ధం కావడానికి,అభ్యర్థులు
ఎన్సీఈఆటి పాఠ్యపుస్తకాలు చదవండి..
అరిహంట్స్ జనరల్ నాలెడ్జ్, లూసెంట్స్ జనరల్ నాలెడ్జ్, వర్డ్ పవర్ మేడ్ ఈజీ, లూసెంట్ ఇంగ్లీష్ గ్రామర్ అండ్ కాంప్రహెన్షన్ వంటి ప్రామాణిక పాఠ్యపుస్తకాలను కలిగి ఉండాలి.

## ఆరోగ్య చిట్కా




మసాలా టీ అనేది అనేక ఆరోగ్యకరమైన మూలికలు మరియు మసాలాలతో తయారైన టీ. దీనివల్ల కలిగే ప్రయోజనాలు:
1. రోగనిరోధక శక్తి పెరుగుతుంది
అల్లం, దాల్చిన చెక్క, ఎలాచీ వంటి పదార్థాలు శరీర రోగనిరోధక వ్యవస్థను బలపరిచేలా సహాయపడతాయి.
2. జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది
అల్లం మరియు జీలకర్ర జీర్ణవ్యవస్థకు మంచి ఔషధంగా పని చేస్తాయి.
3. గుండె ఆరోగ్యానికి మేలు
దాల్చిన చెక్క, మిరియాలు వంటి పదార్థాలు కొలెస్ట్రాల్ నియంత్రణలో సహాయపడతాయి.
4. మానసిక ఉల్లాసాన్ని అందిస్తుంది
మసాలా టీ నాడీ వ్యవస్థను ఉత్తేజపరచి ఒత్తిడిని తగ్గిస్తుంది.
5. చలికాలంలో వేడిగా, శరీరాన్ని వేడిగా ఉంచుతుంది
అల్లం, మిరియాలు వంటి పదార్థాలు శరీరాన్ని వేడిగా ఉంచి చలినుండి రక్షిస్తాయి.
6. రక్తశుద్ధి రక్త ప్రసరణకు మేలు
దీని లోపల ఉండే మసాలాలు రక్తనాళాలను శుభ్రపరచడంలో సహాయపడతాయి.
7. గొంతు నొప్పి %ఐ% దగ్గుకు చికిత్స
అల్లం, మిరియాలు గొంతు సమస్యలకు మంచి నివారణగా పని చేస్తాయి.
నిత్యం మితంగా మసాలా టీ సేవించడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## స్కూటీపై వెళ్తున్న తండ్రి కొడుకులు లారీ ఢీకొనిమృతి .



తాండూర్ మండలంలో ఘటన. సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ టౌన్. అతివేగంగా వెళుతున్న ఓ లారి మృతు వాహనంగా మారింది తండ్రి కొడుకులు వెళుతున్న స్కూటీ కి ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో కొడుకు అక్కడక్కడ మృతి చెందాడు తండ్రి కూడా మరణించాడు శుక్రవారం తాండూరు మండలం చెంగోల్ గ్రామ సమీపంలో చోటు చేసుకుంది తాండూర్ మండలం చంగోల్ గ్రామానికి చెందిన ఈడిగి నరసింహులు 35 వంట పని చేస్తూ కిరాణా షాప్ నిర్వహిస్తున్నారు. అయితే కంది గోపయ్య తండ్రి కూడా మరణించాడు చెంగోల్ సమీపంలోని బైపాస్ రోడ్ లో ఓ లారీ టీఎస్ 34 టీబి 0118 అతి వేగంగా వచ్చి స్కూటీ ని ఢీకొట్టింది నర్సింలు స్కూటీ పై కింద పడదు. అక్కడికక్కడే నర్సింలు గోపయ్య కూడా మరణించాడు. ఈ యొక్క ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు... తాండూర్ ఎమ్మెల్యే ఆరా . కుమారుడు తండ్రి మృతి చెంద సంఘటన పై తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి ప్రకటించారు . ప్రభుత్వపరంగా కుటుంబానికి అందాల్సిన ఆర్థిక పరమైన సహాయం అందేలా చూస్తానని ఆయన అన్నారు .. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కరణ్ కోటఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు..

సత్యమేవ జయతే



# నారాయణపేట కొడంగల్ ప్రాజెక్ట్ లో బిసిల వాటా ఏది?

**- కాలేల్కర్ కమీషన్ సిఫార్సులు కాంగ్రెస్ పట్టించుకోలేదు**

**- కెసిఆర్ హయాంలో బిసి గురుకులాలు భేష్**

**- బిసి రౌండ్ టేబుల్ సమావేశంలో డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**

**సత్యమేవ జయతే : నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ : బిసిలకు రిజర్వేషన్ కల్పించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.

నిజంగా బిసిలకు న్యాయం చేయాలని ఉంటే నారాయణపేట,కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ కి 3556 కోట్లలో బిసిలకు ఎందుకు 42శాతం వాటా కల్పించలేదని ప్రశ్నించారు.

కేవలం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మెఘా కృష్ణ రెడ్డికి ఎందుకిచ్చారని నిలదీశారు. ఈ రోజు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత అధ్యక్షతన జరిగిన బిసి రౌండ్ టేబుల్ సమావేశంలో హాజరై మాట్లాడారు.

మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో బిసిల వాటా ఎంతో తేల్చాలని డిమాండ్ చేశారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కేవలం 20 బిసి గురుకులాలు ఉంటే,కెసిఆర్ గారు తెలంగాణలో 226 గురుకులాలు పెట్టి బిసి విద్యార్థులను చదివించారని గుర్తుచేశారు.




బిజెపి ప్రభుత్వం కూడా పెట్టలేని సైనిక్ స్కూల్ కెసిఆర్ పెట్టించి బిసి వర్గాలకు చెందిన ఇద్దరు విద్యార్థులను యుద్ధ ట్యాంకులు నడిపే పైలెట్లుగా ఎదిగారని తెలిపారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బిసి బిడ్డ అగసార నందిని నేషనల్ గేమ్స్ లో పథకం సాధిస్తే ముఖ్యమంత్రి రేవంత్ కనీసం ట్వీట్ కూడా చేసి శుభాకాంక్షలు చెప్పకపోవడం దేనికి సంకేతమన్నారు.

కాకా కాలేల్కర్ కమీషన్ సిఫార్సులు కాంగ్రెస్ అమలు చేయలేదన్నారు. బిపి మండల్ ఉద్యమాన్ని కూడా కాంగ్రెస్ పట్టించుకోలేదన్నారు.

చివరికి విపి సింగ్ ప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్లు ఇచ్చిందన్నారు. అదే విధంగా ఎన్టీ రామారావు ప్రభుత్వంలో బిసిలకు న్యాయం జరిగిందన్నారు.మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆర్టికల్ 16,340 ప్రకారం బిసిలకు ప్రత్యేక హక్కులు కల్పించారని తెలిపారు.

కల్వకుంట్ల కవిత బిసి కాకపోతే బిసిల గురించి మాట్లాడొద్దా అని ప్రశ్నించారు.

విపి సింగ్, ఎన్టీ రామారావు బిసిలు కాదని పేర్కొన్నారు. అందుకే తెలంగాణ బిసి సమాజం అంతా కవితక్క వెంట నడవాలని పిలుపునిచ్చారు.ఎన్ని సమస్యలు ఎదురైనా గుండె ధైర్యంతో కొట్లాడుతున్నారని కొనియాడారు.

## . అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని భూమి పూజ చేసిననాయకులు...

సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్. ఆధునిక భారత పితామహులు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బోధిసత్వ ,పరమ పూజ, ఈ దేశంలో అంటరానితనాన్ని నిర్మూలన దిక్సూచి, ఈ దేశ అణగారిన కులాల వేగుచుక్క, ప్రపంచ జ్ఞాని, ఆసియా ఖండంలోని మొట్టమొదటి ఆర్థిక వేత్త, ఎన్నో దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఆర్థిక సూత్ర మెలుకువలు చూపెట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని వికారాబాద్ నడిబొడ్డున ఎన్నెపల్లి చౌరస్తాలో ఆవిష్కరించుకోవడానికి ఈరోజు భూమి పూజ కార్యక్రమాన్ని విగ్రహ ఆవిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో.పిల్లి కండ్ల ఆనంద్ మాదిగంగీతం రాజలింగంజగదీష్ గారు, రాంచందర్, పవన్, ఎస్ నరసింహులు మాజీ కౌన్సిలర్ రాములు తిమ్మని శంకర్ రాజు బూరుగుపల్లి ఎక్మామిడి నర్సింలు నర్సింగ్ పెద్ది అంజయ్య ఎర్రవల్లి రవీందర్ మిద్దె రాములు మల్లేష్జిమయూర్ఆర్ మహిపాల్భూముల కృష్ణయ్య అశోక్ఆనంద్ సర్పనపల్లిలింగం.కమిటీ సభ్యులతోపాటు

వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు అంబేద్కర్ వాదులు,బిజెపి జిల్లా ధ్యక్షులు డిసిసిబి బ్యాంక్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డైరెక్టర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ శివారెడ్డి పెట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్



నాయక్ గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ ,మాధవరెడ్డి, బంటారా మండల జడ్పిటిసి కోటపల్లి సంతోష రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగ్గరి వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుర్లపల్లి రమేష్ కుమార్, బిజెపి నాయకులు వడ్ల నందు, ఉపాధ్యాయులు మహిపాల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు షఫీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ గ్రంథాలయ చైర్మన్ ఆఫీస్ గారు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సుభాన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు మాచారద హాస్పిటల్ యజమాని రాజశేఖర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీను మధు తదితరులు పాల్గొన్నారు...

## జక్కని సంజయ్ ఆమరణ దీక్షతో బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసినది, పల్లె బాట కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

**జక్కని సంజయ్ ఆమరణ దీక్షతో బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసినది, పల్లె బాట కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.**

**- మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు.**

**- బీసీలు ఐక్యంగా పోరాటం చేద్దాం.**

**- బీసీ రాజ్యాధికార సమితి అధినేత దాసు సురేష్.**

**- ప్రతి పద్మశాలి హాజరై పల్లె బాట విజయవంతం చేద్దాం.**

**- రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వాల్లకటి రాజు కుమార్.**

సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : బీసీల



జాగృతి కోసం, ఐక్యత కోసం బీసీ ఆజాది ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మార్చి 6 నుంచి గ్రామ గ్రామాన బీసీల పల్లె బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ ఐఏఎస్ చిరంజీవి, దాసు సురేష్

అన్నారు, సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పోస్టర్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 78ఏళ్ల పాలనలో బీసీల బతుకులు చితిలమై పోతున్నాయని, బీసీలను ఐక్యం చేయాలని ఆ ప్రయత్నంలో భాగంగా జక్కని సంజయ్ ప్రయత్నాన్ని ప్రతి బీసీ బిడ్డ హాజరై గ్రామ గ్రామాన విజయవంతం చేయాలని కోరారు, పద్మశాలి సంఘం అధ్యక్షులు వాళ్ళకటి రాజు కుమార్లాడుతూ జక్కని సంజయ్ అవ్వర్యంలో జరిగే పల్లె బాటలో ప్రతి పద్మశాలి హాజరై విజయవంతం చేస్తామని అన్నారు, జక్కని సంజయ్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జనగామ జిల్లా, కడివెండి గ్రామం నుంచి పల్లె బాట యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాస్, నగేష్, వేముల బాలరాజు, అప్పం శ్రీనివాస్, గోనె ఏళ్ళప్ప తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమం కోసమే తెలంగాణ లేబర్ యూనియన్ ఏర్పడింది...

**- రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్.**

**- రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్.**

- 28/02/2025న కరీంనగర్ పట్టణం స్థానిక భవనంలో
- తెలంగాణ లేబర్ యూనియన్ ఆరవ ఆవిర్భావ దినోత్సవ ఘనంగా జరిగింది.

సత్యమేవ జయతే - కరీంనగర్


కరీంనగర్ : రాష్ట్రంలో ఎక్కడ చూసినా కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతుందని. కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని. ప్రభుత్వ ఉన్నంత అధికారులు. కార్మిక ఉన్నంత అధికారులు అవినీతి నిద్ర మత్తులో ఉన్నారేమోననీ అనుమానం వ్యక్తం చేశారు. కార్మికులను పట్టించుకోని అధికారులను రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేసి కఠినం శిక్షించి చర్యలు తీసుకోవాలని తెలంగాణ లేబర్ యూనియన్ (టి.ఎల్.యు) రాష్ట్ర అధ్యక్షులు శివరాజ్ డిమాండ్ చేశారు. కరీంనగర్ పట్టణం స్థానిక ప్రెస్ భవన్ లో తెలంగాణ లేబర్ యూనియన్ ఆరవ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సదస్సుకు జిల్లా అధ్యక్షులు కాశిపాక అజేయ్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం. కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ లేబర్ యూనియన్ ఏర్పడిందిని. కార్మిక చట్టాలను అమలు చేయాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్మిక చట్టాలు




అమలు అయ్యేదాకా పోరాటం చేస్తామని కుతాడి శివరాజ్ అన్నారు. రాష్ట్రంలో

వలస కార్మికులు రావడం వల్ల , స్థానిక కార్మికులకు ఉపాధి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా వలస వచ్చిన కార్మికులు రాష్ట్రంలో ఉన్నారని, స్థానికులకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను చిత్తు కాగితం లాగా మార్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో కార్మిక చట్టాలు అమలు అయ్యేదాకా తెలంగాణ లేబర్ యూనియన్ పోరాటం చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ అన్నారు. కార్మిక సంక్షేమే ధ్యేయంగా. కార్మిక హక్కుల కోసం. తెలంగాణ లేబర్ యూనియన్ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ప్రతి కార్మికునికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అన్నారు..

## జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేకం




సైన్స్ నిజం.!
సైన్స్ నిజం
అది మూఢనమ్మకాలని ఆహ్వానిస్తుంది
ధైర్యంగా చర్చ పెట్టి
తర్కాన్ని వివరిస్తుంది
మూర్ఖుడిలోని పెంటని కడిగేసి
వాణ్ణి మనిషినీ చేస్తుంది.
మూఢనమ్మకం అబద్దం
సైన్స్ నీ అదెప్పటికి ఒప్పుకోదు
చర్చకీ భయపడి
తర్కాన్ని ఒప్పుకోలేక
ఓడిపోతున్న ప్రతిసారి
బూతులకి, భౌతిక దాడులకి దిగుతుంది
మనిషినీ సాటి మనిషికీ వేరు చేసి
పెంట తినే కాకులకి పిండం పెట్టి
దండం పెట్టిస్తుంది
పాలనీ నేల పాలు చేసి....
సైన్స్ విశ్వమంత చుట్టి రమ్మంటుంది
ఆకాశపు అంచుల్ని తాకి జెండానేగరేస్తుంది
మూడత్వం నిన్ను గడప దాటి రావొద్దంటుంది
కన్న వాళ్ళని, కడుపున పుట్టినోళ్ళని కూడా
అతి కిరతకంగా చంపించి
దేశాన్ని స్మశానం చేస్తుంది
సైన్స్ ప్రాణం పోస్తుంది
మూడత్వం ప్రాణం తీస్తుంది.!

## గ్రామీణ వ్యవసాయ స్థితిగతులు అధ్యయనం చేసిన కళాశాల విద్యార్థుల బృందం.



**సత్యమేవ జయతే/హత్నూర:** గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా హత్నూర మండలం పన్యాల గ్రామంలో వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ ఆర్.ఎ.డబ్ల్యూ.ఈ.పి విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు సంగుపేట్ సమన్వయకర్త శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ పేర్కొన్నారు.ఈ ప్రక్రియలో విద్యార్థులు గ్రామంలో పర్యటించి రైతులతో సంభాషించి వారి సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కరించడానికి గాను రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు గ్రామ పటం చిత్రాల రూపంలో ప్రదర్శించారు.ఈ సందర్భంగా గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి గ్రామంలోని అక్షరాస్యత వైద్య సదుపాయాలు ప్రజా సంరక్షణ పశు పోషణ రవాణా సేవ రైతుల వర్గీకరణ భూముల రకాలు జనాభా భౌగోళికప్రాంతం వ్యవసాయ పంటల సాగు దిగుబడులు చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న మొదలగు విధానాలు గ్రామ వనరులు తదితర అంశాలపై చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, ఏరువాక కేంద్రం సంగుపేట్ ప్రతినిధి శ్రీకాంత్, రైతులు బుచ్చిరెడ్డి మల్లారెడ్డి శ్రీనివాస్ రెడ్డి అరుణ్ కాంత్ రెడ్డి రవీందర్ మల్లేశం పోచయ్య హనుమండ్లు దత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### జనార్దన్ రెడ్డి గారికి అతిమ్యాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం






సత్య మేవ జయతే మనూర్ అడిగితే కానీ ఇవ్వని దాతలు ఉన్న ఈ రోజుల్లో మేం అడగకుండానే మీరు చదివిన పాఠశాల కోసం ఏదైనా మీ వంతు కృషి చేద్దాం అనుకోవడం చాలా గొప్ప విషయం . పాఠశాలకు చాలా అవసరాలు ఉన్నప్పటికీ ప్రసుత్తం ఐతే అత్యవసరంగా కావాల్సిన వస్తువు ప్రింటర్. ఈ ప్రింటర్ ఉన్నట్లయితే పిల్లలకు పరీక్షలు నిర్వహించడానికి సులువు గా ఉంటుంది అని మా యొక్క ఆలోచనలకు అనుగుణంగా ప్రింటర్ తో పాటు కంప్యూటర్ సెట్ మొత్తం సుమారు 50,000 వేల రూపాయలు విలువ చేసే వస్తువులు మా మరియు మీ పాఠశాలకు అందించినదుకు మీ యొక్క దాతృత్వ హృదయానికి సదా కృతజ్ఞులం.మీ సేవ సహకారాలు పాఠశాల పట్ల సదా ఎల్లప్పుడూ కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.ప్రధానోపాధ్యాయులు జీవన్ రాథోడ్,ఉపాధ్యాయ బృందం మహేష్ కుమార్, శివ కుమార్, వెంకట్ రామన్న, నవీన్ కుమార్ అందరూ ఉన్నారు

# కొడంగల్ ఎత్తిపోతల వల్ల

# 4.5 లక్షల ఎకరాలకు నష్టం : ఎమ్మెల్సీ కవిత

**సత్యమేవ జయతే - నాగర్ కర్నూల్**

నాగర్ కర్నూల్ : కొడంగల్ %-% నారాయణపేట్ ఎత్తిపోతల పథకం వల్ల పాలమూరు %-% రంగారెడ్డి కంపోనెంట్స్ తీసివేయడం వల్ల 4.5 లక్షల ఎకరాలకు నష్టం జరుగుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు బీమా నుంచి కాకుండా జూరాల నుంచి నీటిని తీసుకుంటే మంచిదని ఇంజనీర్లు చెబుతున్నారని తెలిపారు. నాగర్‌కర్నూల్‌లో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు.

8 మంది ప్రాణాలు ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కొట్టుమిట్టాడుతుంటే%ొ% కాంగ్రెస్ నాయకులు పార్టీ సమావేశానికి వెళ్లారు. ఒక్క మంత్రి కూడా ఘటనా స్థలం వద్ద ఇప్పుడు లేరంటే ప్రాణాలంటే కాంగ్రెస్ నాయకులకు లెక్కలేదనేది అర్థమవుతుంది. కేసీఆర్ హాయాంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను 11.5 కి.మీ. తవ్వినప్పుడు ఒక్క ప్రమాదం కూడా జరగలేదు. కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగినట్లు కార్మికులు చెబుతున్నదాన్ని బట్టి అర్థమవుతోంది. మట్టి, రాళ్లు పడుతున్నాయని కార్మికులు చెబుతున్నా ఏం కాదని చెప్పి పని చేయించారని కవిత పేర్కొన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీటిని అందించిన ఘనత కేసీఆర్‌ది. పాలమూరు - రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులు కేసీఆర్ హాయాంలో 60 శాతానికి పైగా పూర్తయ్యాయి. కేసీఆర్ ప్రభుత్వం నార్లాపూర్ వద్ద పంప్ హౌజ్‌ను కూడా ప్రారంభించింది. ఇప్పుడున్న ప్రభుత్వం నిజంగా నీళ్లు ఇవ్వాలనుకుంటే 8 టీఎంసీల నీటిని ఎత్తిపోయడానికి వ్యవస్థ సిద్ధంగా ఉందని కవిత తెలిపారు.



గత 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల్లో ఒక తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదు. కేసీఆర్ ఉన్నప్పుడు సక్రమంగా, సకాలంలో రైతులకు యూరియా లభించేది. కానీ ఇప్పుడు ఎందుకు రైతులకు యూరియా అందుబాటులో లేదు..? కేంద్రంతో కొట్లాడి కేసీఆర్ రాష్ట్రానికి ఎంత మేర యూరియా అవసరం అవుతుందో ముందే తెప్పించేవారని కవిత గుర్తు చేశారు.

తక్షణమే మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మహిళలకు నెలకు రూ. 2500, ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లలో కనీసం సరైన భోజనం పెట్టడం కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన బిడ్డలు చనిపోవడం మొదలైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఫీజు రియింబర్స్‌మెంట్ జరగక చదువులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మెఘా కృష్ణా రెడ్డి వంటి వాళ్లకు నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం%ొ% ప్రజలను మాత్రం నిర్లక్ష్యం చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దవాళ్లవైపే చూస్తుంది.. ప్రజల వైపు కాదు. కుల సర్వేకు సంబంధించి గ్రామాల వారీగా కులాల జనాభాను బహిర్గతం చేయాలి అని కవిత డిమాండ్ చేశారు.

## ఖాన్‌తో గేమ్స్ ఆడొద్దు శాల్తీ లేచిపోతుంది.. నిట్లో సందడి చేసిన బ్రహ్మానందం

సత్యమేవ జయతే - హనుమకొండ

హనుమకొండ : ఖాన్‌తో గేమ్స్ ఆడొద్దు శాల్తీ లేచిపోతుంది.. అంటూ హాస్యనటుడు డాక్టర్ కె.బ్రహ్మానందం విద్యార్థులను ఉత్సాహపరిచారు. వరంగల్ నిట్లో స్ప్రింగ్ స్ప్రి 2025 ప్రారంభించి మాట్లాడారు. చాలా పేదరికం నుంచి ఎన్నో అడ్డంకులు, అవహేళనలు ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానన్నారు. లాల్ బహుదూర్ శాస్త్రి, డా. బీఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం ఎంతో కష్టపడి చదివారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. లెక్చరర్ గా చేసినప్పటికీ నాకంటూ గుర్తింపు తెచ్చుకోవాలని ఆలోచించగా సినిమాల్లో నటించే అవకాశం రాగా ఒక్కో అడుగు వేస్తూ ఒడిసి పట్టుకున్నానని తెలిపారు. నీ దగ్గర డబ్బు ఉంటేనే నీకు గౌరవం ఇస్తారు. కృషి, పట్టుదల సాధించాలనే తపన ఉంటే ఏదైనా సాధించవచ్చని చెప్పారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లైఫ్ ఈజ్ ఏ గేమ్.. వి షుడ్ హావ్ టు ప్లే అంటూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. 40 ఏళ్ల సినీ పరిశ్రమలో 1200 పైగా చిత్రాల్లో నటించాను. ప్రపంచంలోనే అత్యధికంగా సినిమాలు తీసిన వ్యక్తి గా నిలిచిపోయానని పేర్కొన్నారు. పద్మశ్రీ అవార్డు, డాక్టరేట్, గిన్నిస్




బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించుకున్నాను. అందరూ బ్రహ్మ 'ఆనందంగా'ఉండాలి, మంచి ఆరోగ్యంతో మంచి ఆలోచనలు వస్తాయని విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు.

## కనిపించిన నెలవంక



సౌదీ అరేబియాలో కనిపించిన నెలవంక శనివారం నుండి ప్రారంభం కానున్న రంజాన్ ఉపవాసాలు

## రీల్ కోసం కదులుతున్న రైలులోని ప్రయాణికుడి చెంపపై కొట్టిన వ్యక్తి.. తర్వాత ఏం జరిగిందంటే?



సత్యమేవ జయతే - పాట్నపాట్న : వైరల్ రీల్ కోసం ఒక యూట్యూబర్ ప్రయత్నించాడు. కదులుతున్న రైలులోని ప్రయాణికుడి చెంపపై తన ఫ్రెండ్‌తో కొట్టించాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో వారిద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. బీహార్‌లోని ఔరంగాబాద్ జిల్లాకు చెందిన రితేష్ కుమార్ వీడియోలు రికార్డ్ చేసి యూట్యూబ్‌లో పోస్ట్ చేస్తుంటాడు. ఎక్కువ వ్యూస్ వచ్చేందుకు వైరల్ వీడియో కోసం అతడు ప్రయత్నించాడు. అనుగ్రహ నారాయణ్ రోడ్ స్టేషన్‌లో కదులుతున్న రైలులో విండో వద్ద కూర్చొన్న ప్రయాణికుడి చెంపపై తన ఫ్రెండ్‌తో కొట్టించాడు. ఈ వీడియోను రికార్డ్ చేశాడు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. కుంభమేళాకు వెళ్లే రైలు కోచ్ డోర్ తెరువకపోవడంతో ఒక ప్రయాణికుడి చెంపపై యువకుడు కొట్టినట్లుగా ఈ వీడియోపై ప్రచారం జరిగింది. దీంతో రైల్వే పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా నిందితులను గుర్తించారు. రితేష్ కుమార్, అతడి ఫ్రెండ్‌ను అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో సంచలన రీల్, వ్యూస్ కోసం తాను ఇలా చేశానంటూ రితేష్ కుమార్ క్షమాపణలు చెప్పాడు.

## ఆస్తి ఇవ్వబోనని హెచ్చరించిన తండ్రి.. ఇంటి నుంచి కోటి చోరీ చేసిన కొడుకు



సత్యమేవ జయతే - లక్నో లక్నో: చెడు సహవాసం పట్టిన కొడుకును తండ్రి మందలించాడు. ఆస్తి ఇవ్వబోనని, ఇంటి నుంచి వెళ్లగొడతానని హెచ్చరించాడు. దీంతో ఆ కుమారుడు తండ్రిపై ప్రతీకారం తీర్చుకున్నాడు. స్నేహితులతో కలిసి ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు. కోటి విలువైన డబ్బు, నగలను చోరీ చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. పాంకి ప్రాంతానికి చెందిన వ్యాపారవేత్త బట్టలకు రంగులు వేసే ఫ్యాక్టరీని నిర్వహిస్తున్నాడు. పదో తరగతి చదువుతున్న అతడి కుమారుడు తన స్నేహితులతో చెడు సహవాసం చేస్తున్నాడు. చెడ్డ పనులతో దారి తప్పుతున్నాడు. కాగా, కొడుకు తీరుపై తండ్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. చెడు సహవాసాలు మానకపోతే ఆస్తి ఇవ్వబోనని, వీలునామా రద్దు చేస్తానని, ఇంటి నుంచి పంపివేస్తానని కుమారుడ్ని హెచ్చరించాడు. దీంతో తండ్రిపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఆ యువకుడు ప్లాన్ వేశాడు. ఫిబ్రవరి 27న ఆరుగురు స్నేహితులతో కలిసి సొంత ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. రూ.20 లక్షల నగదు, రూ.80 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలను దొంగిలించాడు.మరోవైపు కోటి విలువైన డబ్బు, నగలు చోరీపై ఆ వ్యాపారవేత్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ ఇంటితోపాటు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. మైనర్ బాలుడైన వ్యాపారి కుమారుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని జువైనల్ హోమ్‌కు తరలించారు.

కాగా, ఈ చోరీకి సంబంధించి మరో నలుగురిని అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. రూ. 4 లక్షల నగదు, 165 గ్రాములకు పైగా బంగారం, 3 కిలోలకు పైగా వెండిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న మరో ఇద్దరిని అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. వారి అరెస్ట్‌తో చోరీ చేసిన మిగతా నగదు, నగలు స్వాధీనం చేసుకుంటామని వివరించారు. నిందితుల్లో ఇద్దరు గతంలో చోరీ కేసులో అరెస్టైనట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## గుండె శస్త్ర చికిత్స అనంతరం, కో నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి గారిని కలిసి పరామర్శించిన మాజీమంత్రి హరీష్ రావు,



సత్యమేవ జయతే- హైదరాబాద్ గుండె శస్త్ర చికిత్స అనంతరం, కోలుకుంటున్న నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి గారిని హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి పరామర్శించిన మాజీమంత్రి హరీష్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్. ఈ సందర్భంగా మదన్ రెడ్డి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



ఒకరిని బాధపెట్టడం నీటిలో రాయిని వేసినంత సులువు .కానీ వారిని తిరిగి మామూలు స్థితికి తీసుకరావడం నీటిలోంచి ఆ రాయిని వెతికి తీసుకొచ్చేంత కష్టం .అందుకే ఎవరిని బాధపెట్టకుండా ఉందాం.

మౌనం మనస్సుని శుద్ధి చేస్తుంది .స్నానం దేహాన్ని శుద్ధి చేస్తుంది. ధ్యానం బుద్ధిని శుద్ధి చేస్తుంది. ప్రార్థన ఆత్మను శుద్ధి చేస్తుంది. దానం సంపాదనను శుద్ధి చేస్తుంది .ఉపవాసం ఆరోగ్యాన్నీ శుద్ధి చేస్తుంది. అలాగే క్షమాపణ సంబంధాలనుశుద్ధిచేస్తుంది.

ఎవరితో అయినా సరే ఎంత వరకు ఉండాలో అంత వరకే ఉండాలి .అందరూ మనవాళ్ళే అని వాళ్ళమంచి కోసం ఏదైనా మంచి మాట చెబితే వాళ్ళ దృష్టిలో మనం చెడ్డ వాళ్ళం అవుతాం. జాగ్రత్త.

నీ గురించి పదిమంది గొప్పగా చెప్పుకోవాలంటే ముందు నీవు వందమంది గొప్పవాళ్ళ గురించి తెలుసుకోవాలి.

సత్యం వైపు నీవుండాలనుకుంటే ఒంటరిగా మహావృక్షంలా నిలబడడానికి సిద్ధంగా ఉండాలి .ఒకవేళ పడిపోవాల్సివస్తే మళ్ళీ మొలకెత్తడానికి విత్తనంలాగా పడిపోవాలి.

జీవితం ఎప్పుడూ ఒకేలా ఉండదు.చాలానే చూడాల్సివస్తుంది. వాటన్నింటినీ ఎదుర్కొనే ధైర్యం ఉన్నప్పుడే జీవితం అర్థవంతంగా ఉంటుంది .ఏ క్షణంలో అయితే మన పట్ల మనం నమ్మకాన్ని కోల్పోతామో ఆ క్షణం నుండే మనం చచ్చిన శవంతో సమానం.

కరుగుతున్న కాలానికి జరుగుతున్న సమయానికి అంతరించే వయసుకి మిగలిపోయే జ్ఞాపకమే మంచితనం. అదే మనకు ఆభరణం.

అదృష్టం అంటే ధనం వస్తువులు ఉండడమే మాత్రమే కాదు .చేతినిండా పని, కడుపు నిండా తిండి, కంటినిండా నిద్ర ,అవసరానికి ఆదుకునే ఆప్తులను కలిగి ఉండడమే అసలైన అదృష్టం.

మనల్ని అర్థం చేసుకుంటే గుండెల్లో గుడి కట్టినా తప్పులేదు .కానీ మనకే విలువ లేనిచోట ఎదుటి వ్యక్తి గురించి ఎంత ఆలోచించిన వ్యర్థమే.

మనిషిలో అహం తగ్గిన రోజు ఆప్యాయత అంటే అర్థం అవుతుంది .గర్వం పోయిన రోజు ఎదుటివారిని ఎలా గౌరవించాలో తెలుస్తుంది .నేనే నాకేంటి అనుకుంటే చివరకు ఒక్కడిగానే ఉండాల్సివస్తుంది. గౌరవమర్యాదలు ఇచ్చిపుచ్చుకుంటూ అందరితో కలిసి ఆనందంగా జీవించడమే మంచి జీవితం.

నిరంతరం వెలిగే సూర్యుణ్ణి చూసి చీకటి భయపడుతుంది. అలాగే నిత్యం కష్టపడే మనిషిని చూసి ఓటమి భయపడుతుంది.

ఇతరులు ఎలా ఉన్నారో అలా ఉండాలని భావించకు. నీకంటూ ఒక విలువ ఉందని తెలుసుకో. అలాగే నీకన్న తక్కువ స్థాయి వారిని చూసి ఆనందపడకు. పై స్థాయి వారిని చూసి లక్ష్యమేర్పరచుకో.

నీవు ఈ ప్రపంచానికి అర్థం కాకపోయినా బ్రతికేయవచ్చు. కానీ నీకు నువ్వే అర్థం కాకపోతే ఈ ప్రపంచంలో ఎక్కడా బ్రతకలేవు.

జీవితంలో సంపాదన పెరిగితే ధనవంతుడివి అవుతావు .వయసు పెరిగితే ముసలివాడివి అవుతావు. కానీ నీలో మంచితనం పెంచుకుంటే మంచి మనిషిగా కలకాలం మిగులుతావు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మనూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



సత్య మేవ జయతే మనూర్ మనూర్ మండలంలోని ఎల్గోయి గ్రామానికి చెందిన మేత్రి లక్ష్మయ్య గారి కుమారుని వివాహం హెచ్.ఆర్ ప్యాలెస్ జుజాల్పూర్ నందు జరుగగా అట్టి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన మనూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పాటిల్ . వారితోపాటు మొహమ్మద్ అఫ్జల్ మియా, మహమ్మద్ సమీ, వడ్ల సంగన్న, మహమ్మద్ మియా, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి జూనియర్ కళాశాల మరియు ఆచార్య జయశంకర్ డిగ్రీ కళాశాల నారాయణ ఖేడ్ ఆధ్వర్యంలో 11 వ వార్షికోత్సవ వేడుకలు




సత్య మేవ జయతే నారాయణఖేడ్ ఈ రోజు జరిగిన వాగ్దేవి జూనియర్ కళాశాల మరియు ఆచార్య జయశంకర్ డిగ్రీ కళాశాల నారాయణ ఖేడ్ ఆధ్వర్యంలో 11 వ వార్షికోత్సవ వేడుకలు పురస్కరించుకుని నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే సతీమణి అనుపమ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులు కేవలం చదువు పై మాత్రమే శ్రద్ధ చూపించాలని ప్రేమ పేరుతో మోసపోయి చక్కని భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని,మిమ్మల్ని కనిపెంచిన తల్లిదండ్రుల ఆశలను అదేవిధంగా మీకు విద్యా బుద్ధులు నేర్పిన గురువుల ఆశయాలను వమ్ము చేయకుండా బంగారు భవితకు మార్గం వేసుకోవడానికి ఇదే సరైన సమయం అని కళాశాల విద్యార్థిని విద్యార్థులకు చక్కని మార్గదర్శనం చేసారు..అదే విధంగా ఈ కార్యక్రమానికి డీ 10 విన్నర్ రాజ్ కుమార్ మరియు రంజిత్ లు విచ్చేసి తమ ప్రదర్శన చే విద్యార్థులను అలరించారు.తదనంతరం విద్యార్థుల ఆటపాటలు, ఆనంద సందోహాలు ఆచార్యుల అనుగ్రహ భాషణాల మధ్య ఈ నాటి వార్షికోత్సవ వేడుకలు వైభవంగా ముగిశాయి.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.





సత్యమేవ జయతే -సంగారెడ్డిషెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు.

సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం సమీపంలోని శివాజీ నగర్ లో ఉన్న షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.


ఈ సందర్భంగా వసతి గృహంలో కిచెన్ షెడ్డును, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులను పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున చదువుపై విద్యార్థులు దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరు క్రాంతి విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### నార్సింగ్లో విషాదం.. ముగ్గురు సజీవ దహనం



సత్యమేవ జయతే -హైదరాబాద్ హైదరాబాద్ లోని నార్సింగ్ లో విషాదం చోటుచేసుకుంది. %+% ం 2 భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఫస్ట్ ఫ్లోర్లో ఉంటున్న ముగ్గురు సజీవ దహనమయ్యారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఓ చిన్నారి ఉన్నట్లు గుర్తించారు. మృతులు జమీల, సహానా అనే మహిళలు, సిర్జా అనే చిన్నారిగా గుర్తించారు.

## ఆర్ఎంపీలపై మెడికల్ కౌన్సిల్ కేసులు నమోదు



సత్యమేవ జయతే -తెలంగాణఆర్ఎంపీలపై మెడికల్ కౌన్సిల్ కేసులు నమోదు

తెలంగాణలో నకిలీ ఆర్ఎంపి పిఎంపి,లకు మెడికల్ కౌన్సిల్ అధికారులు షాకిచ్చారు. నకిలీ వైద్యులపై తరచూ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. ఆర్.ఎం.పిలు వారి వద్దకు వచ్చే రోగులకు ఇష్టారీతిన యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్, ఇంజెక్షన్స్ ఇవ్వడం ద్వారా ప్రజారోగ్యానికి పెనుముప్పు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 400 మందికి పైగా కేసులు నమోదు చేసినట్లు మెడికల్ కౌన్సిల్ ప్రకటించింది.

కోదాడ: కలకలం రేపుతున్న బాలిక అదృశ్యం

### సత్యమేవ జయతే-కోదాడ: కలకలం రేపుతున్న బాలిక అదృశ్యం




కోదాడ పట్టణంలో మైనర్ బాలిక అదృశ్యమైన ఘటన శుక్రవారం కలకలం రేపుతుంది. కోదాడ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఓ బాలుడికి ఇంస్టాగ్రామ్ లో మేళ్ళచెరువు మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికతో పరిచయం ఏర్పడిందని సమాచారం. కాగా, బాలిక బంధువులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (163) బిఎన్ఎస్ ఎస్ సెక్షన్ అమలు**

**-మెదక్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు (30) సెంటర్లలో మొత్తం (6238) మంది విద్యార్థులు**

**-మార్చ్ 5 నుంచి 23 వరకు పరీక్షలు**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



సత్యమేవ జయతే -మెదక్జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ నిర్వహించడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. తెలిపారు.

శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో లిసంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లిఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో 163 %దీచీూ% సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు.

పరీక్ష కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుళ్ళతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు అందుబాటులో ఉండాలని, ఆశా వర్కర్ లను నియమించాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు.

అలాగే ఎక్కడా కూడా మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మార్చి 2న కంది ఐఐటి హైదరాబాద్ కు భారత ఉపరాష్ట్రపతి జగదీష్ దనడ్ రాక

**-ఉపరాష్ట్రపతి రాక సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష.**



సత్యమేవ జయతే -సంగారెడ్డి

మార్చి రెండవ తేదీన భారత ఉపరాష్ట్రపతి జగదీష్ కంది శివారులోని ఐఐటి హైదరాబాద్ కు రానున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. భారత ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా జిల్లా ఉన్నత అధికారులతో శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరం కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఉపరాష్ట్రపతి పర్యటన సజావుగా జరిగేలా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఉపరాష్ట్రపతి పర్యటన విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు ఇతర ఏర్పాటలో ఇలాంటి లో టుపాట్లు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఉప రాష్ట్రపతి రాక సందర్భంగా ఐఐటి హైదరాబాద్ ప్రాంతాన్ని నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని జిల్లా ఎస్పీకి కలెక్టర్ ఆదేశించారు. ఉపరాష్ట్రపతి వచ్చి వెళ్లే వరకు ఐఐటి ప్రాంగణంలో డ్రోన్ కెమెరాలు ఇతర ఫ్లయింగ్ పరికరాల వాడకంపై నిషేధం విధిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు ట్రాఫిక్ నియంత్రణ వాహనాల సౌకర్యం వేదిక ఏర్పాటు వంటి విషయాలను ఆయా శాఖల అధికారులు ప్రత్యేకంగా పరిగణించాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖ, రవాణా శాఖ కలిసి పూర్తిస్థాయి భద్రతా ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఐఐటి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ,

పోలీసు శాఖ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లు ట్రాఫిక్ నియంత్రణ ప్రోటోకాల్ పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు .మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పరిశుభ్రత పర్యటన దేశాలను పరిశుభ్రంగా ఉంచడం పర్యావరణహిత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఐఐటి హైదరాబాదులో నిర్వహించనున్న కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు కార్యక్రమానికి హాజరై అధికారులకు ప్రత్యేక గైడ్లైన్ సిద్ధం చేయాలని సూచించారు. ఆహార భద్రత వైద్యశాఖ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు కలెక్టర్ వివరించారు. అగ్నిమాపక నివారణకు ఐఐటి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పైరేట్స్ సేఫ్టీ చెక్ నిర్వహించాలని ఫైర్ టెండర్లు సిద్ధంగా ఉంచాలనిఆదేశించారు.

ముఖ్యంగా వేదిక వద్ద వాహన పార్కింగ్ ప్రాంతాల్లో అత్యవసరమైన మార్గాలను పరిశీలించాలన్నారు. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో విఐపి రూపంలో ప్రధాన రహదారులు మరమ్మతులు వెంటనే చేయాలని బారికేడింగ్ ఐఐటి క్యాంప్ పాస్ రోడ్లలో తగిన చోట్ల భారీకేట్లు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా అవసరమైన ఇంటర్నెట్ కమ్యూనికేషన్స్ సదుపాయాలు ముఖ్యమైన వేదిక వద్ద సౌండ్ సిస్టం కమ్యూనికేషన్ లైన్లో సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.

రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారిక ఆహ్వానితుల లిస్ట్ సమీక్ష జరపాలని హాజరయ్యే విఐపి లకు గుర్తింపు కార్డులు ముందుగానే అందించాలని సమావేశాలు జరిగే ప్రాంతాల పరిశుభ్రత ఐఐటి క్యాంపస్ రవాదారుల వెంట స్వచ్ఛత చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం సిద్ధంగా ఉంచడం ఆకస్మిక పరిస్థితుల నివారణ కోసం రెవెన్యూ అధికారులు బృందం వేగంగా స్పందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార భద్రతా శాఖ ఆధ్వర్యంలో ఆహార నాణ్యత తనిఖీలు విఐపి లాంజ్ ,క్యాటరింగ్ సర్వీస్ ప్రాంతాల్లో ఆహార నాణ్యత తనిఖీ చేసి ధ్రువీకరించాలని ఆహార నమూనాల పరిశీలన ప్రధానంగా ఉపరాష్ట్రపతి ఇతర విఐపి లకు అందించబోయే ఆహార పదార్థాలను ముందుగా టెస్టు చేసి అప్రూవ్ చేయాలని ఆదేశించారు.

తాగునీటి నాణ్యత బాటిల్ వాటర్ ను తాగునీటి వనరుల ను ల్యాబ్లో టెస్టు చేసి అనుమతి తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రెండు అత్యవసర అంబులెన్సు ఏర్పాటు చేయాలని ఒక మొబైల్ హెల్త్ యూనిట్ సిద్ధంగా ఉంచాలని వైద్యులు ,నర్సింగ్ సిబ్బంది స్టాండ్ బై ఉండాలని ఎమర్జెన్సీ ప్రోటోకాల్ ప్రకారం గుండెపోటు, గ్యాస్ ట్రబుల్ లకు తక్షణ వైద్య సేవల కోసం స్పెషల్ మెడికల్ టీం అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు అత్యవసరమైతే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేట్ ఆసుపత్రిలో రెడీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. భద్రతాధికారులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డిజిపి కేంద్ర బలగాలతో సమన్వయం చేసుకోవాలని అన్ని భద్రతా నియమాలు పాటించాలని సూచించారు . వీఐపీలు ఎవరికి ఎలాంటి అనుమతులు అవసరమో ముందుగానే నిర్ణయించాలన్నారు. ఐఐటి ప్రాంగణంలో సీసీటీవీ ల మానిటరింగ్ ముఖ్యమైన ప్రాంతాల్లో హై రిజల్యూషన్ కెమెరాల ఏర్పాటు తదితర పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఉదయం నుంచి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ఉప రాష్ట్రపతి పర్యటన జరిగే ప్రాంతంలో ఏమాత్రం అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని బ్యాకప్ పవర్ అందుబాటులో ఉంచడం ప్రాథమిక విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడితే జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా విద్యుత్ లైన్ ల తనిఖీ,పర్యటనకు ముందు ట్రాన్స్ఫార్మర్లు మేజర్ విద్యుత్ లైన్ లను సబ్ స్టేషన్ లను సక్రమంగా పని చేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలి అన్నారు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు అవసరమైన సేఫ్టీ కిట్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆరేళ్ళ చిన్నారిపై అత్యాచారయత్నం



సత్యమేవ జయతే- ఖమ్మంఆరేళ్ళ చిన్నారిపై అత్యాచారయత్నం

తెలంగాణ : మద్యం మత్తులో ఆరేళ్ళ చిన్నారిపై దుంప వెంకటేశ్వరరావు అనే వ్యక్తి అత్యాచారయాత్నానికి పాల్పడిన ఘటన ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం టేకులపల్లిలో చోటుచేసుకుంది. రోడ్పై ఆడుకుంటున్న చిన్నారికి చాక్లెట్ ఇస్తానని ఆశ చూపించి ఇంట్లోకి తీసుకెళ్ళి అత్యాచార యాత్నానికి పాల్పడ్డాడు. చిన్నారి కేకలు వేయడంతో పారిపోతుండగా స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. పొక్సో యాక్ట్ కింద కేస్ నమోదు చేశారు.

## ఇద్దరు కుమార్తెలతో సహా రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న మహిళ



సత్యమేవ జయతే- కేరళఇద్దరు కుమార్తెలతో సహా రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న మహిళకేరళలోని కొట్టాయంకు చెందిన షైనీ కురియాకోజ్(42) అనే మహిళ తన ఇద్దరు కుమార్తెలతో కలిసి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకుంది. భర్త వేధింపుల కారణంగా ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు షైనీ తండ్రి ఆరోపిస్తున్నారు. గతంలో షైనీ తన భర్త నోబీ లూకోజ్పై గృహహింస కేసులు పెట్టిందన్నారు. శుక్రవారం ఎట్టుమనూర్లోని మణక్కపాడు రైల్వే ట్రాక్ వద్ద షైనీ తన కుమార్తెలు ఇవానా (10), అలీనా (11)తో కలిసి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

## తెలంగాణలో రేషన్ కార్డుల పంపిణీ వాయిదా!



సత్యమేవ జయతే తెలంగాణతెలంగాణలో రేషన్ కార్డుల పంపిణీ వాయిదా!తెలంగాణలో రేషన్ కార్డుల పంపిణీ వాయిదా పడింది. ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో మార్చి 1న లక్ష తెల్ల రేషన్కార్డుల పంపిణీ చేయాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే ఇంకా పలు జిల్లాల్లో కార్డు దరఖాస్తుల విచారణ పూర్తి కాకపోవడంతో పంపిణీ వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొందరికి కార్డులు ఇచ్చి మిగిలిన వారికి ఇవ్వకుంటే సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసినట్లు సమాచారం

# దయాపరుడు

విక్రమార్క చక్రవర్తి అనంతరం ఆయన కుమారుడు కీర్తికేతుడు రాజ్యానికి వచ్చాడు. తండ్రిలా కాకుండా దయాహీనుడై ప్రజలపై ఎన్నో పన్నులు విధించాడు. తన కొడుకైన విజయ భాస్కరుడు పేదలకు దానధర్మాలు చేయడం తట్టుకోలేక కొడుకుతోపాటు భార్యకు కూడా మరణశిక్ష విధించాడు కీర్తికేతుడు. అదృష్టవశాత్తూ మరణం నుంచి తప్పించుకున్న విజయభాస్కరుడు.. దొంగలు ఓ ఆడపిల్లను కాళికాదేవికి బలివ్వడానికి తీసుకురావడం చూశాడు. వెంటనే, ఆ విగ్రహాన్ని నరికేయడానికి కత్తి ఎత్తాడు. "మాతా! నువ్వు మూడులోకాలకూ పూజ్యురాలవు. అటువంటి నిన్ను నేను రక్షించడమేమిటి? నువ్వే మమ్మల్ని చల్లగా చూడాలి. ఇకనుంచి బలులు స్వీకరించనని మాటిచ్చావు. నాకంతే చాలు" అంటూ అమ్మవారికి నమస్కరించాడు విజయభాస్కరుడు. పక్కనే కట్టిపడేసి ఉన్న అమ్మాయిని తీసుకుని అక్కడినుంచి బయటికి వచ్చేశాడు. కొడుకు తీసుకువచ్చిన అమ్మాయితో అనునయంగా మాట్లాడి వివరాలు రాబట్టింది మహారాణి చారుమతీదేవి. ఆ అమ్మాయి పేరు కలభాషిణి. చంద్రగుప్త మహారాజు కూతురు. వాళ్లది చంద్రప్రస్థ నగరం అని తెలుసుకుని, ఆమెను తన తల్లిదండ్రులకు అప్పగించాలనే సంకల్పంతో.. తల్లీ కొడుకులిద్దరూ చంద్రప్రస్థానికి బయల్దేరారు. కొద్దిరోజుల ప్రయాణం తరువాత ఒకనాటి సాయంత్రం వేళకు నగరానికి కొద్దిదూరంలోని ఒక గ్రామానికి చేరుకున్నారు.




అక్కడ ఒక నిరుపేద బ్రాహ్మణుని ఇంట్లో ఆ రాత్రికి వాళ్లు ముగ్గురూ బస చేశారు. భోజనాలయ్యాక మాటలమధ్యలో ఆ బ్రాహ్మణ దంపతుల దీనగాథ విని, విజయభాస్కరుడు నిలువునా కరిగిపోయాడు. కానీ, వాళ్లకు ఎలా సాయం చేయాలో తోచలేదు.
మరునాడు వీధి అరుగుమీద కూర్చుని ఉండగా విజయభాస్కరునికి ఒక దండోరా వినిపించింది.
"అందరూ వినండహో.. పదిరోజుల కిందట కోటలో దొంగలు పడ్డారు. సొమ్ముతోపాటు యువరాణి వారిని కూడా ఎత్తుకుపోయారు. యువరాణిని తెచ్చి అప్పగించిన వారికి అర్ధరాజ్యంతోపాటుగా, ఆమెనిచ్చి పెళ్లి చేస్తామని రాజుగారు ప్రకటించారహో!"..
అది విన్న విజయభాస్కరుడు ఓ నిర్ణయానికి వచ్చి.. "చాటింపు విన్నారు కదా! ఆ అమ్మాయే యువరాణి కలభాషిణి. ఆమెను తీసుకువెళ్లి రాజుగారికి అప్పగించమని మీ అబ్బాయితో చెప్పండి. మీకు అర్ధరాజ్యం దక్కుతుంది. మీ దారిద్ర్యం తొలగిపోతుంది" అన్నాడు విజయభాస్కరుడు.. ఆ ఇంటి యజమానితో.అతడి మంచిమనసుకు తన కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలియక రెండు చేతులూ జోడించాడు బ్రాహ్మణుడు. తన కుమారుడైన నిగమశర్మను పిలిచి, సంగతి సందర్భాలు వివరించి చెప్పాడు. విజయభాస్కరుడు ఇచ్చిన కత్తిని చేతబట్టుకుని, యువరాణిని తీసుకుని కోటకు వెళ్లాడు నిగమశర్మ.
మహారాజుకు యువరాణిని అప్పగించాడు. ఆయన ఆనందం పట్టలేక నిగమశర్మను కౌగిలించుకుని..
"అయ్యా! మీరెవరు? మా అమ్మాయిని మీరెక్కడ చూశారు?! దొంగలేమయ్యారు?! వాళ్లు దోచుకున్న సొమ్ములు దొరికాయా?" అని ప్రశ్నించాడు."మహారాజా! మాది ఈ పట్టణమే! ఇటీవల నేను ఉత్తరదేశ యాత్రలు చేసి, అడవి మార్గం నుంచి తిరిగి వస్తున్నాను. ఓ పదిమంది దొంగలు ఈ అమ్మాయిని ఎత్తుకుని వెళుతుంటే నా కత్తితో ఎదిరించాను. దెబ్బకు వాళ్లు పారిపోయారు" అని సమాధానం ఇచ్చాడు నిగమశర్మ.
"బ్రాహ్మణుల్లా ఉన్నారు. మీకు సాము చేయడం తెలుసా? కదురు తిప్పగలరా?!" అడిగాడు మహారాజు.
"జంధ్యాలు వడుకుతాను కనుక, కదురు తిప్పగలను. సాము గరిడీలు తెలియవు" అని అమాయకంగా చెప్పాడు నిగమశర్మ.
అతడివంక జాలిగా చూసి.. "జంధ్యాలు వడికే కదురు కాదు స్వామీ! కత్తితో కదురు తిప్పగలరా!? ఏదీ ఆ కత్తి ఓసారిలా ఇవ్వండి" అని అడిగి తీసుకున్నాడు చంద్రగుప్తుడు.
దానిపై 'విక్రమార్క చక్రవర్తి' అన్న పేరు చూసిన తరువాత, ఏదో మోసం జరుగుతున్నదనే అనుమానం అతనిలో బలపడింది. ఆలోచనలో పడ్డాడు.
ఇంతలో నిగమశర్మ కొద్దిగా హడావుడి చేస్తూ.. "మీ కుమార్తెను తెచ్చి ఇచ్చినవారికి అర్ధరాజ్యం, ఆమెనిచ్చి వివాహం జరిపిస్తామన్నారు. తొందరగా పెళ్లి ముహూర్తం పెట్టించండి" అన్నాడు దర్పంగా.
మహారాజు అతడి తీరుకు చిరాకుపడ్డాడు.
"ప్రస్తుతానికి ఈ వెయ్యి వరహాలూ పట్టుకుపో! పెళ్లి సంగతి తరువాత చూద్దాం" అని అతణ్ని పంపించి వేశాడు. కుమార్తె వద్దకు వెళ్లి..
"నిన్ను కాపాడిన వాళ్లెవరమ్మా? ఇప్పుడు వచ్చిన అబ్బాయేనా?!" అని ఆరా తీశాడు."కాదు నాన్నగారూ!" అంటూ ఆమె జరిగినదంతా పూసగుచ్చినట్లు వివరించింది.వెంటనే సైన్యాన్ని వెంటబెట్టుకుని నిగమశర్మ ఇంటికి వెళ్లాడు చంద్రగుప్తుడు. అక్కడ విజయభాస్కరుణ్ని చూస్తూనే.. 'నా కూతురు చెప్పిన వీరుడు ఇతడే అయి ఉంటాడు' అని ఊహించగలిగాడు. కానీ, నిగమశర్మ కుటుంబానికి సాయం చేయాలని తీర్మానించుకున్నందువల్ల, విజయ భాస్కరుడు తన ఉనికిని దాచిపెట్టాడు.తానో బాటసారిని మాత్రమేనని చెప్పాడు. చేసేది లేక చంద్రగుప్తుడు తిరిగి వెళ్లిపోయాడు. విజయభాస్కరుడు వెంటనే తల్లిని తీసుకుని అక్కడినుంచి నిష్క్రమించాడు.కొన్నిరోజుల ప్రయాణం తరువాత చిత్రకూటమనే అగ్రహారానికి చేరుకున్నాడు. అక్కడ ధనవంతుల ఇళ్లన్నీ విడిచిపెట్టి ఒకానొక పేదగృహాన్ని ఎంపిక చేసుకున్నాడు. గుమ్మం ముందు నిలబడి ఇంట్లో వారిని పిలిచాడు.
యజమానురాలు బయటికి వచ్చింది.
"అమ్మా! మేము పరదేశీయులం. ఈమె మా తల్లి. చాలాదూరం నడిచి రావడం వల్ల అలిసిపోయింది. ఈ పూటకు మీ ఇంట్లో ఆతిథ్యం ఇవ్వగలరా?" అని అడిగాడు విజయభాస్కరుడు.
అందుకామె.. "ఎంతమాట.. రండినాయనా!" అని ఆహ్వానించింది.
చారుమతి లోపలికి వెళ్లింది. విజయభాస్కరుడు స్నానానికి బయల్దేరుతుండగా.. ఆ ఇల్లాలు తన ఆఖరు కొడుకైన గుణసాగరుడిని తోడు పంపించింది. స్నానం చేస్తున్నంతసేపూ గుణసాగరుడు చెప్పిన మాటల్లో విజయ భాస్కరునికి కొన్ని సంగతులు తెలిశాయి.
ఒకప్పుడు విక్రమార్క మహారాజు దేశాటన చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఒక విప్రుని ఇంట్లో బసచేశాడు. ఆయన చేసిన ఉపచారాలకు సంతోషించి, ఈ అగ్రహారాన్ని రాసిచ్చాడు. క్రమంగా అగ్రహారం పెరిగి పెద్దదైంది. ఇక్కడివారంతా మహాపండితులు, ధనవంతులయ్యారు. ఒక్క గుణసాగరుని కుటుంబమే ఆర్థికంగా వెనుకబడింది. అతనికి ఏడుగురు అన్నలున్నారు. వారంతా కొద్దోగొప్పో చదువుకున్నారు. సంపాదన కోసం దేశాటన చేస్తున్నారు. ఇతనికి మాత్రం చదువు అబ్బలేదు.. ఇంతవరకూ విషయాలన్నీ చెప్పిన తరువాత.. "అన్నా! నన్నూ మీతోపాటు రానివ్వండి. ఏదో పని చేసుకుని బతుకుతాను" అని కోరాడు గుణసాగరుడు.
ఆ మాటలు విని విజయభాస్కరునికి చాలా జాలివేసింది. కానీ, తనకే ఏ దిక్కూ లేనప్పుడు మరొకరిని ఎలా పోషించగలడు?! అందుకనే మిన్నకుండిపోయాడు. భోజనాదికాలు పూర్తయిన చాలాసేపటికి ఆ ఇంటి యజమాని దేవభట్టు వచ్చాడు. ఆయన్ని చూస్తూనే..
"ఇంత ఆలస్యం చేశారేం?!" అని అడిగిది భార్య.
అందుకు దేవభట్టు.. "ఈవేళ ఒక విశేషం చూశాను. నేను రాజవీధిలో ఒక అంగడిలో కూర్చుని ఉండగా భటులు కొందరు ఒక బంగారు విగ్రహాన్ని బండిపై పెట్టి చాటింపు వేసుకుంటూ తీసుకువెళ్లారు. ఆ వింత పూర్తిగా చూసి వచ్చేసరికి ఆలస్యం అయింది" అని ఆగాడు దేవభట్టు. "బంగారు విగ్రహాన్ని ఊరేగిస్తూ చాటింపు వేశారా.. ఏమని?!" ఆసక్తికొద్దీ అడిగింది ఇల్లాలు.
అందుకు దేవశర్మ.. "ఆ సంగతి చెప్పాలంటే నీకు మొదటినుంచి కథంతా వివరంగా చెప్పాలి" అంటూ చెప్పడం మొదలు పెట్టాడు. అక్కడికి కొద్దిదూరంలో రత్నకూటమనే నగరం ఉంది. దానిని చంద్రావలోకుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయనకు అనేకమంది భార్యలున్నారు. కానీ, వాళ్లలో ఏ ఒక్కరూ ఆయన మనసును గెలుచుకోలేదు. దాంతో చింతాక్రాంతుడై ఉన్న రాజు ఒకరోజు వేటకు వెళ్లారు. అడవి పందిని వేటాడుతూ దారితప్పి తన సైన్యం నుంచి దూరంగా విడిపోయాడు. ఆ కారడవిలో ఒక సుందర తటాకం ఒడ్డున వనకన్యలాంటి ఒక సుందరీమణిని చూశాడు. ఆమె దేవలోక అప్సరస అయిన మేనక కూతురు. పేరు ఇందీవరప్రభ. ఆమెను చూడగానే చంద్రావలోకుడు ప్రేమలో పడ్డాడు. కానీ, ఆమె అభ్యంతరం చెప్పింది. తన పెంపుడు తండ్రి అయిన దేవవ్రతుని అనుమతి లేనిదే పెళ్లాడలేనని చెప్పింది. అప్పుడు చంద్రావలోకుడు ఆ సిద్ధుణ్ని వెతుక్కుంటూ వెళ్లాడు. రాజులోని వినయగుణాన్ని చూసి, సిద్ధుడు మెచ్చుకున్నాడు."రాజా! క్షత్రియులకు ఆయుధం పట్టడం ధర్మమే! కానీ వాటితో మూగజీవాలను హింసించకూడదు. ఇకనుంచి వేటాడటాన్ని విడిచిపెట్టు" అన్నాడు సిద్ధుడు.రాజు అందుకు అంగీకరించాడు. సిద్ధుడు ఏం కావాలో కోరుకోమనగా, ఇందీవర ప్రభను కోరుకున్నాడు రాజు. అలా వాళ్లిద్దరికీ పాణిగ్రహణం జరిగింది. కొత్తభార్యతో కలిసి రాజధానికి తిరిగివస్తూ చంద్రావలోకుడు అడవిమార్గంలోని ఓ మర్రిచెట్టుకింద తన తొలిరేయిని గడిపాడు. ఆ మర్రిచెట్టు జ్వాలాముఖుడనే బ్రహ్మరాక్షసుడిది. రాత్రంతా ఎక్కడెక్కడో సంచరించి, తెల్లవారబోతున్నదనగా తన నివాసానికి చేరుకున్న జ్వాలాముఖుడు.. ఆ జంటను చూసి ఆగ్రహోదగ్రుడయ్యాడు. "ఎవడురా నువ్వు? నా చెట్టుకిందికి రావడానికి దేవతలు సైతం భయపడతారు. అటువంటి చోటికి నువ్వు రావడమే కాకుండా, స్త్రీతో రమించి నా ప్రదేశాన్ని అపవిత్రం చేశావు. ఇప్పుడే నిన్ను కబళిస్తాను" అని హుంకరిస్తూ ముందుకు రాబోయాడు.చంద్రావలోకుడు గజగజ వణుకుతూ.. "మహాత్మా! నీ ఇంటికి అతిథులుగా వచ్చినవారిని నువ్వే భక్షించడం ధర్మం కాదు. నేను నీ శరణుజొచ్చుతున్నాను. నన్ను రక్షించు" అని వేడుకున్నాడు.దాంతో బ్రహ్మరాక్షసుడి మనసు కరిగింది. "సరే.. నిన్ను విడిచిపెట్టేస్తాను. కానీ, ఒక పక్షం రోజులలోపు నాకో పదహారేళ్ల బ్రాహ్మణ కుమారుణ్ని బలిగా సమర్పించాలి. అతడి కాళ్లను తల్లి, చేతులను తండ్రి పట్టుకుని ఉండగా నువ్వు నీ కత్తితో తల నరికి నాకు రక్తతర్పణం చేయాలి. చెప్పిన గడువు లోపల ఈ షరతు పూర్తి చేయలేకపోయావో ఎక్కడ దాక్కున్నా నిన్ను పట్టి నీ రక్తం పీల్చి తీరుతాను" అని హెచ్చరించాడు.చంద్రావలోకుడు బతుకుజీవుడా అనుకుంటూ రాజధానికి తిరిగి వచ్చాడు. జరిగింది మంత్రులకు చెప్పాడు. "నా ప్రాణాలకోసం వేరొకరిని బలిపెట్టడమా?! అయినా కన్నకొడుకుని చంపుతుంటే దగ్గరుండి సహకరించే కఠినాత్ములు ఎక్కడైనా ఉంటారా?!" అన్నాడు చంద్రావలోకుడు విచారంగా.అందుకు మంత్రులు బాగా ఆలోచించి అతనికో ఉపాయం చెప్పారు. దానిప్రకారం చంద్రావలోకుని ఎత్తుకు సరిపడే బంగారు విగ్రహాన్ని పోతపోయించారు. దాని చేతిలో ఒక దానపత్రాన్ని ఉంచారు.'బ్రహ్మరాక్షసునికి ఎవరైతే తమ కుమారుణ్ని బలివ్వడానికి సహకరిస్తారో, వారికి ఆ బంగారు విగ్రహం కానుకగా ఇవ్వబడుతుంది' అని అందులో రాసి ఉంచారు.అని కథంతా చెప్పిన తరువాత.. "ఈవేళ ఆ విగ్రహం మన ఊరు వచ్చింది. దాన్ని చూస్తే నాకో మంచి ఊహ తోచింది. మనింట్లో పనికిమాలిన వాడొకడున్నాడు కదా! వాణ్ని బలిచ్చి, బంగారు విగ్రహం పొందితే మన దరిద్రం అంతా వదిలిపోతుంది" అన్నాడు దేవభట్టు.
"ఎవరా పనికిమాలినవాడు?!" అని అడిగిందామె.
"ఇంకెవరూ.. గుణసాగరుడే!" అన్నాడు దేవభట్టు.
ఆ మాట వింటూనే అరుగుమీద విజయభాస్కరునితోపాటు కూర్చుని అంతసేపూ తల్లిదండ్రుల మాటలు వింటున్న గుణసాగరుని గుండెలు అదిరిపోయాయి.

## శెంబు లింగాన్ని శెంబు ఏదిరా అని అడిగితే దాచిపెట్టిన బంగారాన్ని దొంగోళ్లకు సూపెట్టిండు



ఎన్కట ఒక ఊర్లె శెంబులింగం అనే ఎడ్డోడు ఉంటుండె. ఆనికేం దెల్వది. అంత పిసపిస.. ససనస. ఊర్లె అందరికి ఆడు టైంపాస్. ఈళ్ల ఊరు అడివికి పక్కన్నే ఉంటుండె.
ఎప్పటికి దొంగల భయం ఉంటుండె. అట్లనే ఒకపారి బందిపోటోల్లు ఊరు మీద వడుతండ్లని మత్లావు దెలిశింది. ఊరోల్లంత ఆల్లతాన ఉన్న బంగారం, నగలు, నాణాలు అన్ని ముల్లెలు గట్టి సావిడి కాడున్న గడ్డివాము కింద పొక్క దవ్వి అండ్ల దాశివెట్టిండ్లు. ఓనాడు రాత్రి అనుకున్నట్టె దొంగల గుంపచ్చి ఊరుమీద వడ్డది. ఇల్లిల్లు దేవులాడిండ్లు. ఏద్దొరికితె అది ముల్లె గట్టుకున్నరు.
ఎవ్వల దగ్గర ఎండి బంగారం గనవడకుంటె.. ముచ్చట ముందే దెలిశిందేమోనని ఒక్కొక్కన్ని గొట్టుకుంట అడుగవట్టిండ్లు.
శెంబులింగం దగ్గరికి రాంగనే ఆడెట్లనో అనిపిచ్చిండు. ఆని పిసపిస సూపులు, బట్టలు జూశి జరంత గమ్మతి జేద్దామని.. "నీ పేరేంది?" అంట అడిగిండొకడు. ఎంటనే.. "శెంబులింగం" అంట గట్టిగ జెప్పిండు.. ఇనంగనే అందరు పుసుక్కున నవ్విండ్లు. ఇంకింత మజాక్ జేద్దామని ఇంకోడు.. "శెంబులింగం.. గిలాసలింగం ఏందిరా?! నువ్వ శెంబులింగమైతే మరి నీ శెంబు ఏదిరా?" అంట అడిగిండు.
పేరువెట్టి 'శెంబు.. గింబు' అనంగనే మనోనికి మస్తు రేషమచ్చింది. ఎంటనే.. "నా శెంబా..! అందరు ఆల్ల బంగారం ఏడ దాశిపెట్టిండ్లో నేను గూడ నా శెంబును ఆన్నే దాశివెట్టిన" అంట జెప్పిండు. అసలు ముచ్చట ఎరుకయ్యేటాలకు, దొంగలు గడ్డివామి కింద దాశివెట్టిన ముల్లేమూటా అంత సదుర్కవోయిండ్లు. ఊరోల్లంత నెత్తినోరు గొట్టుకుంట.. "ఓరి పిస్సోడా! నువ్వు జెయ్యవట్టే మా ముల్లెలన్ని వోయినయ్" అంట తిట్టవట్టిండ్లు.
మనోడు తక్వ తిన్నడా.. "మీ ముల్లెలే వేయినట్టు ఏడుత్తాండ్లు.. నా శెంబు గూడ వోయింది" అంట లబోదిబోమన్నడు.

## బాబోయ్.. బొంబాయి టైలర్!



మా పాతింటి నుంచి ఊరి పెద్ద చెరువుకు వెళ్లే దారిలో వరమ్మ ఇల్లు ఉండేది. వరమ్మ నడివయసు దాటిన ఇల్లాలు. ఎవరి కులం ఏమిటో తెలుసుకోవాలన్న ఆసక్తీ, తెలుసుకునేనైపుణ్యమూ మాకు అప్పటికీ, ఇప్పటికీ లేవు.
అప్పట్లో ఎవరినైనా కులం పేరుతోనే గుర్తించేవారు, పిలిచేవారు. అదికూడా వాళ్ల వృత్తిని బట్టే ఉండేదనుకుంటా. ఉదాహరణకు అవుసలోళ్లు, శాలోళ్లు, చాకలోళ్లు, కుమ్మరోళ్లు, కమ్మరోళ్లు, వడ్లోళ్లు, కోమట్లు, బామండ్లు.. ఇలా బాహాటంగానే మాట్లాడుకునేవారు. మా ఇంటికి కూడా.. 'గా కర్ణాల ఇంటికి బొయ్యి కల్యమాకు అడుక్కరాపో!' అనో.. 'సల్ల పొయ్యిమను పో!' అనో తమ పిల్లల్ని పంపేవారు. ఆ విధంగానే వరమ్మను ఎప్పుడూ మేర వరమ్మ అనేవాళ్లందరూ. వరమ్మ వాళ్లింట్లో ఓ పాత కుట్టుమిషిన్ ఉండేది. దాని ముందు ఓ చెక్క స్టూల్ మీద కూర్చుని బట్టలు కుడుతూ ఉండేది. పాత తెలుపు – నలుపు సినిమాల్లో తల్లులందరూ అలా కుట్టుమిషిన్లు తొక్కి.. బట్టలు కుట్టి.. తమ కొడుకుల్ని డాక్టర్ లేదా ఐఏఎస్ చదివించడమూ, కూతుళ్ల పెళ్లి చేయడమూ చూశాను. కొన్నిసార్లయితే చెట్టంత కొడుకు వచ్చి.. 'అమ్మా! నేను బియ్యే ప్యాసయ్యానమ్మా!' అని తల్లి నోట్లో స్వీట్ పెట్టబోతుంటే ఆ తల్లి వద్దని గుక్కెడు రక్తం కక్కుకుని చనిపోవడం.. 'ఎంత పని చేశావమ్మా!' అంటూ ఆ కొడుకు నోట్లో పిడికిలి కుక్కుకుని ఏడవడం కూడా చూశాను. ఆ చివరి విషయం నాకు నచ్చకపోయినా.. కుట్టుమిషిన్ అంటే నాకు చాలా క్రేజ్, గౌరవం ఉండేవి. అంత గొప్పదైన ఆ మిషిన్ ఎప్పుడైనా ఓసారి తొక్కాలని అనుకునేదాన్ని. కానీ, ఆ అవకాశం దొరికేది కాదు. మా నానమ్మ ఏ టైలర్నీ మెచ్చేది కాదు. ఎవరు కుట్టినా ఆ బ్లౌజ్‌కి రిపేర్ ఉండాల్సిందే! కొన్నిసార్లు తనే మళ్లీ రిపేర్ చేసుకునేది. లేకపోతే వరమ్మకు ఇచ్చేది. అలా ఇచ్చినవి తీసుకురమ్మని మమ్మల్ని పంపేది.
అదేమిటో గానీ మేము ఎప్పుడు వరమ్మ ఇంటికి వెళ్లినా.. ఆ మిషిన్ రిపేర్‌లోనే ఉండేది. బెల్ట్ తెగిపోవడమో, బాబిన్‌లో దారం చిక్కుపడటమో లేదా మిషన్ హార్డ్‌గా తిరుగుతున్నదని నూనె వేసి ఉంచడమో.. జరిగేది.
"బిడ్డా! మీరెందుకు ఒచ్చిన్రు? నేను తీస్కొచ్చి ఇస్త తియ్యి" అనేది వరమ్మ.. ఒక కంటి అద్దంలోంచి చూస్తూ. ఆ రోజుల్లో దారిద్ర్యం ఏ స్థాయిలో ఉండేదో వరమ్మను చూస్తే తెలిసేది. ఆమె కళ్లద్దాల్లో ఒక అద్దమే బాగుండేది. ఇంకో అద్దం పగిలి గీతలు పడి ఉండేది. ఫ్రేమ్ కూడా ఒక పక్క మొత్తం విరిగిపోవడంతో, దానికి ఒక సన్నని పొడవాటి బట్టపేలిక కట్టి చెవి చుట్టూ చుట్టుకుని ఉండేది. "అయ్యో! గంత పాడయింది. ఇంకోటి కొనుక్కోక పోయినవా?!" అని మేము అడిగితే.. "పైసల్ గావొద్దామ్మా?!" అనేది. మేము నిస్సహాయులం అయ్యేవాళ్లం. వాళ్లది చాలా చిన్న ఇల్లు. గోడలకు దేవుళ్ల పటాలూ, క్యాలెండర్లూ, దూలాలకు ఫొటోఫ్రేములూ వేళ్లాడుతూ ఉండేవి. అందులో ఒక ఫొటో మమ్మల్ని చాలా భయపెట్టేది. అది వాళ్ల పెద్ద కూతురిది. పక్కూరి సంబంధమే అని పెళ్లి చేస్తే.. వాళ్లు చిత్రహింసలు పెట్టేవాళ్లట. చివరికి ఆమె ఉరేసుకుని చనిపోయిందట. విషాదం ఏమిటంటే.. అప్పటివరకూ ఆమె ఒక్క ఫొటో కూడా దిగలేదట. శవ పంచనామా సమయంలో వచ్చిన ఫొటోగ్రాఫర్‌ను బతిమిలాడి.. కొన్ని డబ్బులిచ్చి ఆమెది ఒక ఫొటో తీయించి ఫ్రేమ్ కట్టించి పెట్టుకున్నారట. మెడలో ఉరితాడుతో, బయటికి పొడుచుకు వచ్చిన నాలుకతో.. భయంకరంగా ఉండేది.
ఆమె రెండో కూతురు కూడా చాలామంచిది. కానీ పెళ్లయినా వీళ్లింట్లోనే ఉండేది. కుట్టు మిషిన్ మహత్యమో ఏమో గానీ.. తరువాతి ఇద్దరు మగపిల్లల్నీ, ఇద్దరు ఆడపిల్లల్నీ బాగానే చదివించింది వరమ్మ. ఆడ పిల్లలిద్దరూ గవర్నమెంట్ టీచర్లయ్యారు. మగవాళ్లలో పెద్దాయన బొంబాయి వెళ్లి టైలర్ అయ్యాడు. అప్పట్లో బాంబే టైలర్స్ అంటే చాలా క్రేజ్ ఉండేది. ఓసారి మా నాన్న మా పుట్టిన రోజుల గౌన్ల కోసం అప్పుడే కొత్తగా వస్తున్న మంచి ప్రింటెడ్ సింథటిక్ బట్ట తెచ్చాడు. ఆ టైంలో ఈ బాంబే టైలర్ ఎందుకో వచ్చాడు. "నేను బ్రహ్మాండంగా కుడతా!" అని మా అమ్మను కన్విన్స్ చేసి తీసుకెళ్లాడు. మాకు ప్రతిరోజూ ఆ ఫ్రాకులు వేసుకున్నట్టు కలలే! పొద్దున లేవగానే వాళ్లింటికి పరిగెత్తడం.. "ఇవాళ శనివారం, నిన్న అమాశ.. కొత్తబట్టలు కుట్టొద్దు" అంటూ కారణాలు చెప్పి, అతడు పని మొదలుపెట్టకపోవడం.. చూసి నిరాశపడటం జరిగేది. చివరికి అక్క పుట్టినరోజు రేపనగా మొత్తానికి రెండు గౌన్లు కుట్టి తెచ్చాడు. అవి చూసి మేము నీరుగారి పోయాం. అక్క బాగా సన్నం, పొడవు. తనకేమో గౌను పొట్టిగా కుట్టి నడుమూ, చేతులూ కూడా కరెక్టుగా సరిపడేంతగా ఇంక ఏమాత్రం పెంచడానికి వీల్లేనట్టు కుట్టాడు. నేను కొంచెం బొద్దు. నాకు సరిపడేలాగానే కుట్టి.. చేతులు మాత్రం ఒకటి పొడవూ, ఒకటి పొట్టీ.. ఇలా కుట్టాడు. ఒకరిది ఒకరం ఎక్స్‌చేంజ్ చేసుకోలేని పరిస్థితి. మేము గునుస్తుంటే అమ్మ.. "పోనీలే! నేను సరిజేస్త తియ్యండి" అని మమ్మల్ని ఓదార్చింది. అమ్మ జాకెట్లు అమ్మే చేతితో కుట్టుకునేది.
"ఇంతకూ బొంబాయిల నువ్ ఏం జేస్తవయ్యా?!" అని నాన్న అడిగితే.. "అక్కడ బట్టలు అందిస్త! మడుతబెడ్త. అయిన భీ రోజు జూస్త గద! మంచిగనే కుడ్త గనీ, గీడ మా అమ్మ మిషిని మంచిగలేదు" అన్నాడట. అట్లా అయ్యింది మా బొంబాయి టైలర్ పని.

## ఎడిటోరియల్

# పేదలకు నష్టం పెద్దలకు లాభం



**భారతదేశ ఆర్థికవ్యవస్థ ప్రపంచంలోనే అత్యధిక వేగవంతంగా వృద్ధి చెందుతుందని ప్రచారం జరుగుతోంది. కానీ వాస్తవంగా పేదల జీవన ప్రమాణాలు ఏ మాత్రం పెరగటంలేదు. శ్రామికుల ఆదాయం నిత్యావసర ధరలకు సరిపోవడం లేదు. చాలామంది కార్మికులు, రైతులు మరింత పేదలుగా మారారు.**

**భారతదేశ ఆర్థికవ్యవస్థ ప్రపంచంలోనే అత్యధిక వేగవంతంగా వృద్ధి చెందుతుందని ప్రచారం జరుగుతోంది. కానీ వాస్తవంగా పేదల జీవన ప్రమాణాలు ఏ మాత్రం పెరగటంలేదు. శ్రామికుల ఆదాయం నిత్యావసర ధరలకు సరిపోవడం లేదు. చాలామంది కార్మికులు, రైతులు మరింత పేదలుగా మారారు. అదే సమయంలో పారిశ్రామికవర్గాల లాభాలు మాత్రం వేగంగా పెరుగుతున్నాయి.**

**2025 మార్చిలో లేబర్ బ్యూరో ప్రచురించిన డాటా ప్రకారం, వ్యవసాయ వృత్తుల్లో ఉన్న గ్రామీణ సాధారణ కార్మికుల వాస్తవ వేతనాలు గత ఐదేండ్లలో ఏడాదికి 0.5 శాతం మాత్రమే పెరిగాయి. వ్యవసాయేతర వృత్తుల్లోని కార్మికులకు, ఈ కాలంలో వాస్తవ వేతనాలు ఏడాదికి 0.7 శాతం తగ్గాయి. దీంతో కార్మికులు, రైతులు పేదలుగానే మిగిలిపోతున్నారు. వారిలో చాలామంది పేదలు పెరుగుతున్నారు. అదే సమయంలో ధనికులు ఇంకా ధనవంతులుగా ఎదిగారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో జాబితా చేయబడిన అన్ని కంపెనీల మొత్తం అమ్మకాలు 2018-19 కంటే 2022-23లో 42 శాతం ఎక్కువగా ఉండగా, వాటి నికరలాభం 189 శాతం పెరిగింది. కార్పొరేట్ పన్ను రేట్లలో, బడా పెట్టుబడిదారీ కంపెనీలకు బ్యాంకు రుణాలపై వడ్డీ రేట్లలో పదేపదే కోత విధించిన ఫలితం ఇది.పారిశ్రామికవేత్తల లాభాలు వేగంగా పెరుగుతున్నప్పటికీ, మన దేశంలోని అతి సంపన్న పెట్టుబడిదారులు ప్రజలకు అవసరమైన వస్తువులు, సేవలను ఉత్పత్తి చేసే రంగాల్లో పెద్దగా పెట్టుబడి పెట్టడం లేదు. దీనికి కారణం కార్మికులు, రైతుల కొనుగోలు సామర్థ్యం పడిపోవడమే. సబ్బు, డిటర్జెంట్, టూత్‌పేస్ట్ వంటి వినియోగ వస్తువుల అమ్మకాలు పడిపోవడం వారి పేదరికాన్ని ప్రతిబింబిస్తున్నది. గత నాలుగేండ్లలో ద్విచక్ర వాహనాల విక్రయాలు 25 శాతానికి పైగా పడిపోయాయి. ఒక వైపు, టాటా, బిర్లా, అంబానీ, అదానీ, ఇతర కార్పొరేట్ శక్తులు తమ సంపదను చాలా వేగంగా విస్తరించుకుంటున్నారు. మరోవైపు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు తగినట్టు కార్మికుల వేతనాలు పెరగటం లేదు. కొద్ది సంఖ్యలో ఉన్న అతి సంపన్న పెట్టుబడిదారులకు, కోట్లాది మంది కార్మికులు, రైతులకు మధ్య అంతరం పెరగడం పెట్టుబడిదారీ వ్యవస్థ ఫలితమే. ఇది కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారీ వర్గాల లాభాలను పెంచడానికి చేస్తున్న కుట్రపూరిత విధానాల ఫలితమే. కార్మికులు, కర్షకులు దేశానికి పాలకులుగా మారి, ప్రజల అవసరాలను తీర్చే దిశగా ఉత్పత్తి వ్యవస్థను పునరంకితం చేస్తేనే అందరికీ శ్రేయస్కరం.**

# నిజాన్ని వెల్లడి చేయడమే నేరమా ?




ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక కొత్త సూచిక విడుదల చేసింది. దాని ఆధారంగా దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిపోయిందని ప్రకటించింది. గత 70 సంవత్సరాలుగా దేశంలోగాని, అంతర్జాతీయంగాగాని పేదరికానికి సంబంధించి ఉన్న అర్థానికి భిన్నమైన రీతిలో ప్రభుత్వం పేదరికం గురించి చెప్తోంది. కుళాయినీరు, విద్యుత్ కనెక్షన్, రేకుల ఇల్లు గాని స్లాబు ఇల్లు గాని, బ్యాంక్ అకౌంట్ ( అందులో సున్నా బ్యాలెన్స్ ఉన్నా సరే) ఉంటే పేదరికం లేనట్టే. గడిచిన మూడు దశాబ్దాల కాలపు నయా ఉదారవాద విధానాల కాలంలో దేశ ప్రజల పౌష్టికాహార లభ్యత క్రమంగా దిగజారుతోంది. దేశ ప్రజలు పౌష్టికాహారం పొందుతున్నదీ లేనిదీ అయిదేళ్ళకోమారు సర్వే చేస్తారు. ఈ సర్వేలు తలసరి కేలరీల లభ్యత, మాంసకృత్తుల లభ్యత తగ్గిపోతున్నట్టు సూచిస్తున్నాయి.. ( ఐతే అధికాదాయం పొందుతున్న వారిలో కొవ్వు పదార్థాల వినియోగం పెరుగుతున్నట్టు కూడా సర్వేలు వెల్లడి చేస్తున్నాయి) ఈ పౌష్టికాహార లోపం ముందు గ్రామీణ ప్రాంతాలలో, ఆ తర్వాత పట్టణ ప్రాంతాలలో సైతం బైటపడింది. మనకి ఎక్కువ శక్తిని ఇచ్చేవి తృణధాన్యాలు, పప్పు దినుసులు. మొత్తం పండించే ఆహారధాన్యాలలో 90 శాతం తృణధాన్యాలే. ఒక సగటు గ్రామీణ పౌరుడు పొందే శక్తి లో మూడింట రెండొంతులు వీటిద్వారానే లభిస్తున్నాయి. కాని నయాఉదారవాద కాలంలో ఈ తృణ ధాన్యాల వినియోగం బాగా తగ్గిపోయింది. ఆఫ్రికా దేశాలలో కన్నా, అభివృద్ధిలో బాగా వెనుకబడిన చాలా దేశాలలో కన్నా మన దేశంలో తగ్గిపోయింది. ంతేగాక, గత కొన్ని దశాబ్దాలుగా ఆహారం మీద వెచ్చించే తలసరి వ్యయం వాస్తవ లెక్కల ప్రకారం తగ్గిపోతోంది. (అన్ని ఆహార వస్తువుల మార్కెట్ ధరలపైన వినిమయ ధరల సూచిక లో వచ్చే పెరుగుదల ప్రభావం తగ్గించి లెక్కిస్తే వాస్తవ ధర నిర్ధారించవచ్చు) ఒక పక్క జిడిపి వృద్ధి చాలా ఎక్కువగా నమోదు అవుతున్న దేశంలో ఆహారం మీద వెచ్చించే తలసరి వ్యయం తగ్గిపోవడం చాలా అసాధారణ విషయం. ఆదాయాల్లో అసమానతలు తీవ్రంగా పెరిగిపోవడం, జనాభాలో పౌష్టికాహారాన్ని పొందలేని పేదవారి సంఖ్య పెరిగిపోవడమూ దీనికి కారణంచాలా కాలంనుంచీ ఈ విధంగా పడిపోతున్న పౌష్టికాహార స్వీకరణ గురించి కొందరు ఆర్థిక వేత్తలు చాలా తప్పుడు వాదనలు ముందుకు తెస్తున్నారు. యాంత్రీకరణ ఫలితంగా ఇప్పుడు తక్కువ శక్తి సరిపోతున్నదని, జనాభా వయస్సు పొందిక మారిపోయినందువలన కనీసంగా అవసరమైన శక్తి స్థాయి తగ్గిపోతోందని, ప్రజల రుచులు మారిపోయినందువలన వారు పౌష్టికాహారాన్ని తీసుకోడానికి విముఖంగా ఉన్నారని - ఇలా నానా రకాల పనికిమాలిన వాదనలూ తెస్తున్నారు.

అధిక జనాభా కలిగివుండి, జనాభాలో మన మాదిరిగానే వయస్సు పొందిక ఉన్న దేశాలు మన మాదిరిగానే అభివృద్ధి చెందుతున్న చోట్ల మన దేశంలో కన్నా ఎక్కువ యాంత్రీకరణ జరిగినా వారి పౌష్టికాహార స్వీకరణ స్థాయి ఏ మాత్రమూ తగ్గిపోవడం లేదు. పైగా మనకన్నా ఎక్కువ మోతాదులో వారు ఎక్కువ పుష్టికరమైన ఆహారాన్ని తీసుకుంటున్నారు. ఐరాస కు చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఓ) 2019లో విడుదల చేసిన లెక్కల బట్టి( ఇవే ఇప్పటికి లభిస్తున్న తాజా లెక్కలు) భారతదేశంలో తలసరి తృణధాన్యాల వినిమయం171 కిలోలు. ( ఇందులో మనం వినియోగించే పాలు, గుడ్లు, చికెన్ వంటివి ఉత్పత్తి కావడానికి అవసరమైన మేతలో వాడే తృణ ధాన్యాలను కూడా కలిపి లెక్కించారు) ఇదే ఆఫ్రికా ఖండంలో 190 కిలోలు ఉంది. అతి తక్కువ అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 205 కిలోలు ఉంది. ప్రపంచ సగటు 304 కిలోలుఉంది. చైనాలో, బ్రెజిల్ లో దానిని మించి 360 కిలోలు ఉంది. ఇక రష్యాలో 407 కిలోలు ఉంది. అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాల్లో 494 కిలోలు ఉంది. యూరపియన్ యూనియన్ దేశాల్లో, అమెరికాలో ఇది 590 కిలోలు! ఇక్కడ గుర్తుంచుకోవలసినది ఒకటుంది. ఎఫ్ఎఓ తనంతట తానుగా లెక్కల్ని తయారు చేయదు. ఆ యా ప్రభుత్వాలు అందించే సమాచారం ఆధారంగానే వివరాలు రూపొందిస్తుంది. కాబట్టి ఈ లెక్కలు తప్పుడు తడకలని చెప్పి మన ప్రభుత్వం తప్పించుకోడానికి కుదరదు. అందుచేత 121 దేశాలకు గాను ప్రపంచ ఆకలిసూచికలో మనదేశం 107వ స్థానంలో ఉండడం ఆశ్చర్యాన్ని కలిగించదు.

2017-18 నాటి జాతీయ శాంపిల్ సర్వే వివరాలను ఆ సంస్థ గతేడాది బహిరంగంగా పోర్టల్ లో అందుబాటులో ఉంచింది. దానిని బట్టి 2011తో పోల్చితే 2017-18 నాటికి వినిమయ వస్తువులమీద, సేవలమీద ప్రజలు చేసే ఖర్చు పడిపోయింది. అంతకుముందు దశాబ్దాలనుండీ పౌష్టికాహారంమీద చేస్తున్న ఖర్చు తగ్గిపోవడం గురించి ముందే తెలిపాను, దానికి అదనంగా అన్ని రకాల ఖర్చూ తగ్గిపోవడం అనేది తోడైంది. ఈ నివేదికను వెంటనే ప్రభుత్వం పోర్టల్ నుండి తొలగించి ప్రజలకు కీలకమైన సమాచారం అందకుండా కప్పిపుచ్చింది. ఇటువంటిఅసాధారణ చర్య గతంలో ఏ ప్రభుత్వమూ చేపట్టలేదు.

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ ( జనాభాకు సంబంధిచిన శాస్త్రాన్ని అధ్యయనం చేసే సంస్థ) ముంబైలో ఉంది. దాని డైరక్టర్ ను ఇటీవల కేంద్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఈ సంస్థ అయిదేళ్ళకోసారి జాతీయ స్థాయిలో కుటుంబ ఆరోగ్య పరిస్థితిని సర్వే చేస్తుంది. 2019-21 లో చేసిన 5వ సర్వే వివరాలను ఆ సంస్థ వెల్లడి చేసింది. దాని ప్రకారం 2015-16 నాటి 4వ సర్వేతో పోల్చితే చిన్న పిల్లలకు, మహిళలకు సంబంధించిన ఆరోగ్య సూచికలు గణనీయంగా పడిపోయాయి. ఈ వాస్తవాలు ప్రభుత్వాన్ని తగు చర్యల దిశగా కదిలించాలి. కాని అందుకు భిన్నంగా ఆ వాస్తవాలను బైట పట్టినందుకు కంపెనీ డైరక్టర్ పదవి నుండి సస్పెండ్ అయారు. ఆరోగ్య సూచికలు పతనం కావడానికి అతగాడు ఏ విధంగానూ బాధ్యుడు కాడు. కేవలం వాటిని సేకరించి వెల్లడించడమే అతని బాధ్యత. ఆ వివరాలను గ్రహించి పరిస్థితిని సరిదిద్దడం పోయి ఆ వస్తవాలను తెలియజెప్పినందుకు అతనిపై వేటు వేసింది ఈ ప్రభుత్వం.

ఆరోగ్యసూచికలన్నీ కేవలం పౌష్టికాహారం మీదనే ఆధారపడివుండవు. రక్షిత మంచినీటిని అదరికీ అందించడం ద్వారా, రోగాలను వ్యాప్తి చేసే దోమల వ్యాప్తిని కట్టడి చేయడం ద్వారా, పేగులలోనులిపురుగులను నిర్మూలించడం ద్వారా, పారిశుధ్యాన్ని మెరుగుపరచడం ద్వారా ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచవచ్చు. చాలా దేశాలలో మాదిరిగానే మన దేశంలో కూడా ఈ విషయాలలో పురోగతి నత్తనడకన సాగుతోంది. ఐతే తక్కిన ఆరోగ్య సూచికలు ఎక్కువగా పౌష్టికాహారం తీసుకోవడం మీదనే ఆధారపడివుంటాయి. అటువంటి ఆహారం దొరకనప్పుడు ఆ సూచికలు దిగజారుతాయి.

4వ కుటుంబ, ఆరోగ్య సర్వే తో పోల్చినప్పుడు 5వ సర్వేలో కూడా ప్రసూతి, శిశు మరణాల రేటు తగ్గడం అనేది కనిపించింది. ( అది గతం కన్నా స్వల్పంగానే తగ్గింది) అదే సమయంలో చిన్న పిల్లలలోను పెద్ద వారిలో కూడా రక్తహీనత బాగా పెరిగిందని నివేదిక వెల్లడించింది. ఈ రక్తహీనత ఇదివరకే బాగా ఎక్కువగా ఉంది. ఇప్పుడు మరింత పెరిగింది. 6 నెలల నుండి 5 ఏళ్ళలోపు చిన్న పిల్లల్లో రక్త హీనత ఉన్నవారు 2015-16 లో 59 శాతం ఉంటే 2019-21 నాటికి 67 శాతానికి పెరిగారు. వీరిలో తీవ్ర స్థాయిలో రక్తహీనత ఉన్నవారు 30.6 శాతం ,ఉండి 38.1 శాతానికి పెరగడం మరీ ఆందోళనకరం.

పెద్ద వారిలో కూడా , అందులో ముఖ్యంగా మహిళలలో రక్తహీనత ఇదే కాలంలో 53 శాతం నుండి 57 శాతానికి పెరిగింది. తీవ్ర రక్తహీనత ఉన్నవారు 28.4 శాతం నుండి 31.4 శాతానికి పెరిగారు. ఇదే మగవారిలో ( 49 సం.లోపువారికి) తీవ్ర రక్తహీనత ఉన్నవారు 23 శాతం నుండి 25 శాతానికి పెరిగారు. గ్రామీణ ప్రాంతాల్లో రక్తహీనత ఎక్కువగా ఉంది. ఈ వాస్తవాలను గమనించి దానిని చక్కదిద్దే చర్యలు తీసుకోవడం పోయి ప్రభుత్వం ఆ వాస్తవాలను గుర్తించడానికి నిరాకరిస్తోంది.

చిన్న పిల్లల పౌష్టికాహారానికి సంబంధించిన సూచికలు కూడా అంచనాలకన్నా కూడా హీనంగా ఉన్నాయి. 2015-16లో 5 సంవత్సరాల లోపు పిల్లల్లో 36 శాతం తక్కువ బరువుతో ఉన్నారు. 38 శాతం పిల్లలకు వయస్సుకు తగ్గ పొడవులు లేవు. 2019-20 నాటికి తక్కువ బరువు ఉన్నవారి శాతం 32కి, వయస్సుకు తగ్గ పొడవు లేనివారి శాతం 36 కి స్వల్పంగా తగ్గింది. ఎత్తుకు తగ్గ బరువు లేనివారి శాతం కూడా 21 నుండి 19 కి తగ్గింది. ఐదేళ్ళ క్రితం ఐదు రాష్ట్రాల్లో ఈ సూచికలు జాతీయ సగటు కన్నా చాలా హీనంగా ఉండేవి. ఈ కాలంలో ఆ ఐదు రాష్ట్రాల్లో కొంత మెరుగుదల వచ్చినందువలన జాతీయస్థాయిలో కూడా మెరుగుదల కనిపించింది. ఇంకా ఎక్కువ రాష్ట్రాల్లో అవసరమైనమేరకు దిద్దుబాటు చర్యలు తీసుకోవలసివుంది.

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒక కొత్త సూచిక విడుదల చేసింది. దాని ఆధారంగా దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిపోయిందని ప్రకటించింది. గత 70 సంవత్సరాలుగా దేశంలోగాని, అంతర్జాతీయంగాగాని పేదరికానికి సంబంధించి ఉన్న అర్థానికి భిన్నమైన రీతిలో ప్రభుత్వం పేదరికం గురించి చెప్తోంది. కుళాయినీరు, విద్యుత్ కనెక్షన్, రేకుల ఇల్లు గాని స్లాబు ఇల్లు గాని, బ్యాంక్ అకౌంట్ ( అందులో సున్నా బ్యాలెన్స్ ఉన్నా సరే) ఉంటే పేదరికం లేనట్టే. తన అంచనాలో పౌష్టికాహారానికి ఆరో వంతు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చింది. అలాగే పౌష్టికాహారం అందుతున్నదీ లేనిదీ తేల్చడానికి వారు స్వీకరించే ఆహారాన్ని బట్టి కాకుండా, శరీరం ఎత్తుకు, బరువుకు నడుమ ఉండే నిష్పత్తి (బాడీ-మాస్ ఇండెక్స్) ఆధారంగా తీసుకున్నారు. మన దేశంలో ఎక్కువమంది తక్కువ ఎత్తు, తక్కువ బరువు కలిగివుంటారు. వయస్సుకు తగ్గ ఎత్తు గాని బరువుగాని ఉన్నవారు పేదల్లో తక్కువ. అటువంటప్పుడు ఆ కొలబద్ద యధాతథంగా మన ప్రజలకు వర్తించదు. ఇదంతా చాలదన్నట్టు పౌష్టికాహారానికి సంబంధించి కూడా ప్రమాణాలను ఏ విధంగా తగ్గించాలన్న కసరత్తు ఇప్పుడు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చి ద్వారా సాగిస్తున్నారు.తమ రాజకీయ ప్రయోజనాలను నెరవేర్చుకోవడం కోసం శాస్త్రీయ అధ్యయనాలను ఎంత దారుణంగా దెబ్బ తీస్తున్నారో చూస్తే వెగటు పుడుతున్నది. త్వరలోనే మన దేశంలో పేదరికం పూర్తిగా అంతరించిపోయిందన్న లెక్కలు మన ముందు ప్రత్యక్షం అయినా పాఠకులెవరూ ఆశ్చర్యపోకూడదు మరి !

# యుసిసి - వికలాంగులపై ప్రభావం






వ్యక్తిగత చట్టాలను సంస్కరించాలనుకున్నప్పుడు లేదా దాని కోసం ఏదైనా చట్టం చేయాలనుకున్నప్పుడు ప్రజలతో విస్తృత సంప్రదింపులు జరపాలి. యుఎన్‌సిఆర్‌పిడి నిబంధనలకు అనుగుణంగా దేశంలో ఉన్న చట్టాలను మార్చాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 15(1), 15(2), 15(4), 16(2)లను వికలాంగుల పట్ల వివక్షను నిషేధించే విధంగా సవరణ చేయాలి. వికలాంగుల పట్ల వివక్షను నిషేధిస్తున్న ఆర్‌పిడబ్ల్యుడి చట్టం-2016 లోని సెక్షన్ 3(3)ని అమలు చేయాలి. ఒకే దేశం, ఒకే చట్టం పేరుతో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఏకరూప పౌరస్మృతిని (యుసిసి) తీసుకురావాలని చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న యుసిసి పరిధిలోకి ఈ కింది అంశాలు వస్తున్నాయి. వివాహ వ్యవస్థ - నిబంధనలు (భార్య, పిల్లలు), దత్తత, సంరక్షణ, వారసత్వం వ్యవస్థ, ఆస్తి హక్కు, ట్రస్ట్/బహుమతులు/ఎండోమెంట్స్, గిరిజన ప్రజలకు సంబంధిత ఆస్తులు, స్థానిక పంచాయతీల నిర్వహణలో ఉన్నటువంటి అటవీ భూములు, పోరంబోకు భూములు, కమ్యూనిటీ ఆస్తులు వంటివి సామూహికంగా ప్రజల అవసరాల కోసం వినియోగించడం జరుగుతుంది. వీటిని వికలాంగులతో సహా ప్రజలందరూ వినియోగించుకుంటున్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం యుసిసి అమలు చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ చట్టాలను మార్చినట్లయితే వికలాంగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్రంగా ప్రభావితం అవుతారు. ఎందుకంటే వికలాంగులు, పిల్లలు, భార్యాభర్తలు, తోబుట్టువులు, తల్లిదండ్రులు, తాతముత్తాతలు, మేనమామలు, కుటుంబ సభ్యులకు దూరంగా జీవిస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. సమాజంలో సభ్యులుగా ఉన్నప్పటికీ వీరు భిన్నమైన జీవితాన్ని కొనసాగిస్తున్నారు. తమ జీవిత కాలంలో వయస్సు, లింగం, కుల, మతపరమైన గుర్తింపులకు నోచుకోరు. ఈ నేపథ్యంలో సమాజంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి అవసరాలు తీరే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలి.

హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులకు తమ మతాలకు అనుగుణంగా అనేక చట్టాలున్నాయి. ముస్లిం, క్రిస్టియన్లు వేర్వేరు చట్టాలు ఉన్నాయి. దేశంలో పెళ్లి, విడాకులు, వారసత్వ ఆస్తి, దత్తత వంటి అంశాల్లో చట్టాలు ఒకేలా లేవు. హిందూ మతంలో భార్య లేదా భర్త చనిపోతే రెండో వివాహం చేసుకునేందుకు గోవా పౌరస్మృతి అనుమతిస్తుంది. ఇతర మతాల్లో ఇలాంటి అవకాశం లేదు.సమాజ, కుటుంబ, సామాజిక రంగాలలో అనేక రకాలుగా వికలాంగులు అవమానాలు, అన్యాయాలు, వివక్షత, దోపిడీలకు గురవుతున్నారు. కుటుంబ సభ్యులు తలిదండ్రుల నుండి వికలాంగులకు వారసత్వంగా వస్తున్న ఆస్తిలో వారి వాటాను ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సమాజంలో నేడు వికలాంగులకు కుటుంబ సభ్యులు కనీస రక్షణ కల్పించే పరిస్థితి లేదు. వికలాంగులకు భద్రత కల్పించాలనే కనీస ఆలోచన లేకపోవడం వలన వారసత్వంగా వచ్చే ఆస్తిని సైతం పొందలేకపోతున్నారు. కుటుంబం నుండే అవమానాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నేడు సమాజంలో ఉంది.

ఇప్పటికే దేశంలో అమలులో ఉన్న చట్టాలు వికలాంగులకు కొన్ని అంశాల్లో ప్రయోజనాలు కల్పిస్తున్నాయి. కానీ కుటుంబంలోని ఇతర సభ్యులతో సమాన అవకాశాలు పొందే అవకాశం ఉండాలి. ఉదాహరణకు, ముస్లిం చట్టం ప్రకారం కూడా వికలాంగులు పుట్టుక, వివాహం, రక్తసంబంధం ద్వారా వారసత్వంగా పొందుతారు. వారి వాటా ఇతర వారసులతో సమానంగా ఉండాలి. వికలాంగుల హక్కుల చట్టం-2016, మానసిక ఆరోగ్య చట్టం-2025 ఆమోదించి అందించిన విధంగా, వికలాంగుల జీవితాలకు సంబంధించిన చట్టపరమైన అంశాలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. వికలాంగులకు సంబంధించి వ్యక్తిగత చట్టాలతో పాటు, ఇతర పౌర చట్టాలు, పథకాల అమలుపై యుసిసి ప్రభావం ఉంటుంది. ఐక్యరాజ్యసమితి హక్కుల ఒప్పందాన్ని భారత ప్రభుత్వం 2007లో ఆమోదించింది. దీనికి అనుగుణంగానే 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్-2017 చట్టాలు అమలులోకి వచ్చాయి. ఈ చట్టాలు వికలాంగులకు సంబంధించి ఇల్లు, కుటుంబం, ఆస్తిపై హక్కును పునరుద్ఘాటిస్తున్నాయి. నేషనల్ ట్రస్ట్ ఫర్ ది వెల్ఫేర్ ఆఫ్ పర్సన్స్ ఆఫ్ ఆటిజం, సెరిబ్రల్ పాల్సీ, మెంటల్ రిటార్డేషన్ మరియు మల్టిపుల్ డిజెబిలిటీస్ యాక్ట్ 2000...వంటి చట్టాలు కూడా వికలాంగులకు సంక్షేమం కోసం కృషి చేస్తున్నాయి. వికలాంగులతో సహా అందరూ సమాజంలో ఇవ్వబడిన హక్కులను స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి. వ్యక్తిగత న్యాయ విధానాలు వికలాంగులకు కొన్ని రక్షణలను అందిస్తున్నాయి. ఆచార, వ్యక్తిగత చట్టాలలోని ఈ రక్షణలు మరింత పటిష్టంగా ఉంటే, వికలాంగులతో పాటు ప్రజలందరూ న్యాయం పొందడం సులభం అవుతుంది. గతంలో బాల్యవివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలను నిర్మూలించేందుకు ప్రభుత్వాలు కృషి చేసినప్పటికీ, సతీసహగమనం పోవడానికి దాదాపు ఒక శతాబ్దం పట్టింది. బాల్య వివాహాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. అటువంటి సందర్భంలో వికలాంగులైన మైనరులను వారి ఇష్టానికి వ్యతిరేకంగా వివాహం చేసుకుంటే న్యాయం పొందడం చాలా కష్టం. హిందూ చట్టానికి 2005లో సవరణ చేసి కుమార్తెలకు కోపర్సనరీ హక్కులను కల్పించింది. ఇది మహిళలు తమ హక్కులను పొందేందుకు ఒక మార్గాన్ని అందించింది. వ్యక్తిగత చట్టాలను సంస్కరించాలనుకున్నప్పుడు, దాని కోసం ఏదైనా చట్టం చేయాలనుకున్నప్పుడు ప్రజలతో విస్తృత సంప్రదింపులు జరపాలి. యుఎన్‌సిఆర్‌పిడి నిబంధనలకు అనుగుణంగా దేశంలోని చట్టాలను మార్చాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 15(1), 15(2), 15(4), 16(2)లను వికలాంగుల పట్ల వివక్షను నిషేధించే విధంగా సవరణ చేయాలి. వికలాంగుల పట్ల వివక్షను నిషేధిస్తున్న ఆర్‌పిడబ్ల్యుడి చట్టం-2016 లోని సెక్షన్ 3(3)ని అమలు చేయాలి. వికలాంగులు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిరోధించే చట్టాలను (మున్సిపల్/ పంచాయతీ/ సహకార సంఘాలు) రద్దు లేదా సవరణ చేయాలి. దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు, కుటుంబ చట్టాలకు మధ్య ఉన్న ఘర్షణను తొలగించకుండా ఏకరూప పౌరస్మృతిని తీసుకువచ్చి అమలు చేయడం ఆచరణ సాధ్యం కాదు.

సత్యమేవ జయతే

శనివారం 01 మార్చి 2025

# నిర్వచనీయమైన అనుభూతిని పంచే

# పాపికొండల విహారయాత్ర మళ్లీ మొదలు: పూర్తి వివరాలివే!





అందమైన పాపికొండల మధ్య బోటు ప్రయాణం ఓ అనిర్వచనీయమైన అనుభూతిని మిగిలిస్తుంది. చుట్టూ ఎత్తయిన పర్వతాలు, మధ్యలో పరవళు తొక్కే గోదారిపై బోటులో షికారు చేయడం..జీవితాంతం గుర్తుండిపోయేలా చిరస్మరణీయమైన తీపి గుర్తులను అందిస్తుంది. తూర్పు కనుమల్లోని దట్టమైన అడవులతో నిండిన పాపికొండల మధ్య బోటు ప్రయాణం చేయడానికి ఉవ్విళ్లూరుతుంటారు ప్రకృతి ప్రేమికులు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల మధ్య సుమారు 40 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ పాపికొండల బోటు ప్రయాణాన్ని ఏపీ ప్రభుత్వం పునరుద్ధరించింది. రాజమహేంద్రవరం నుంచి రాజమహేంద్రవరం నుంచి పాపికొండల విహార యాత్ర మొదలవుతుంది. దేవిపట్నం మండలంలోని పోశమ్మగండి గుడి వరకు రోడ్డు మార్గంలో సాగుతుంది. అక్కడినుండి లాంచిల్లో పూడిపల్లి, సిరివాక, కొల్లూరు మీదుగా పేరంటాలపల్లి ఈశ్వరాలయం వరకు సాగుతుంది. ఈ యాత్రలో గోదావరి చాలా తక్కువ వెడల్పుతో ప్రవహిస్తుంటుంది. దేవీపట్నం మండలంలోని కచ్చులూరు వద్ద లాంచీ ప్రమాదానికి గురి కావడం, సుమారు 50 మందికి పైగా ప్రయాణకులు జలసమాధి కావడంతో దీన్ని నిలిపివేసింది ప్రభుత్వం. ఆ తరువాత కరోనా వైరస్ పరిస్థితులు తలెత్తడంతో దీని పునరుద్ధరణలో జాప్యం చోటు చేసుకుంది. ఏపీలో ముందస్తు ఎన్నికలు - తేల్చేసిన సజ్జల..!!

11 బోట్లు అందుబాటులో.. మొత్తంగా పాపికొండల విహార యాత్ర కోసం ఏపీ ప్రభుత్వం 11 బోట్లకు అనుమతి ఇచ్చింది. వాటిలో రెండు పర్యాటక సంస్థ ఆధీనంలో నడిచేవి. మిగిలిన తొమ్మిది లాంచీలను ప్రైవేటు ఆపరేటర్లు నడిపిస్తున్నారు. 2019లో సంభవించిన బోటు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం అనేక కట్టుదిట్టమైన చర్యలను చేపట్టింది. పర్యాటకులు వాటిని తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. లైఫ్ జాకెట్ ధరించాలి. కరోనా వైరస్ ప్రొటోకాల్స్‌ను పాటించాలి. ఇదివరకటి నిబంధనలతో పోల్చితే.. ఈ సారి అనేక మార్పులు చేశారు అధికారులు. గత అనుభవాల నేపథ్యంలో- ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అమరావతిపై హైకోర్టులో మరో ట్విస్ట్? జగన్ సర్కార్ ముందు కీలక ప్రశ్న..! టికెట్ ధర.. పాపికొండల విహార యాత్రకు అధికారులు 1,250 రూపాయలను టికెట్ ధరగా నిర్ధారించారు. ఒక్కో పర్యాటకుడి రానుపోను ఛార్జీలు, నివాసం, భోజన వసతిని ఇందులోనే వసూలు చేస్తారు. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా టికెట్ బుకింగ్ సౌకర్యం ఏపీ పర్యాటక సంస్థకు చెందిన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.


ఈ వెబ్‌సైట్ అడ్రస్.. ఆఫ్‌లైన్ ద్వారా టికెట్లను పర్యాటక కేంద్రాల కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయవచ్చు. తిరుమలలో అత్యాధునిక టెక్నాలజీతో పటిష్టమైన ఆక్టోపస్ పోలీసు దళం ! పైలెట్ బోటు ఏర్పాటు.. ఎప్పుడూ లేనివిధంగా ఈ సారి కొత్తగా పైలెట్ బోటును ఏర్పాటు చేశారు అధికారులు. పైలెట్ బోటు ముందుగా వెళ్తుంది. పర్యాటకుల లాంచీలు దాన్ని అనుసరించాల్సి ఉంటుంది. పర్యాటకుల రక్షణ కోసం అయిదు చోట్ల కంట్రోల్‌రూమ్‌లను అందుబాటుకి తీసుకొచ్చింది. రెవెన్యూ, పోలీసు, పర్యాటక, జలవనరుల శాఖ సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్‌లల్లో అందుబాటులో ఉంటారు. వాటి పర్యవేక్షణ బాధ్యతను స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కు అప్పగించారు.

పైలెట్ బోటులో.. పర్యాటకుల బోట్లకు చుక్కానిలా ఉండే పైలెట్ బోటులో గజ ఈతగాళ్లతో కూడిన రెస్క్యూ టీమ్ అందుబాటులో ఉంటుంది. ఏదైనా అనుకోని ప్రమాదం ఎదురైతే.. పర్యాటకులను తక్షణమే కాపాడటానికి అవసరమైన తాళ్లు, అదనపు లైఫ్ జాకెట్లు, ఆక్సిజన్ వంటివి అందుబాటులో ఉంటాయి. తొలుత ఈ రెస్క్యూ టీమ్‌తో కూడిన పైలెట్ బోటు బయలుదేరాలి. దాన్ని పర్యాటకుల బోట్లు అనుసరించాల్సి ఉంటుంది. చివరన ఎస్కార్ట్ బోటులో శాటిలైట్ ఫోన్ కూడా అందుబాటులో ఉంటుంది. పైలెట్, ఎస్కార్ట్ బోటు లేనిదే పర్యాటకుల లాంచీలను తీసుకెళ్లడం నిషేధం.

# నదిలో హైలెస్సో హైలెస్సా.. సోమశిల నుంచి

# శ్రీశైలం వరకు బోటు షికారు.. సూపర్ అంటే సూపర్..

సోమశిలనుంచి శ్రీశైలం పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నదిఅందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు.సోమశిల పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నది అందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు .నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.





నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల - శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల - శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.



శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.


పర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.దపర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.

సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది. 7/ 9

సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి.

# పర్యాటకులూ! బ్యాక్ ప్యాక్ సర్దుకోండి.. సియాచిన్ గ్లేసియర్ పిలుస్తోంది!

సియాచిన్ గ్లేసియర్. పర్యాటకులు, పర్వాతారోహల స్వర్గధామం. ఎవరెస్ట్






శిఖరాన్ని అధిరోహించినా సరే.. సియాచిన్ గ్లేసియర్ అంచులను ముద్దాడాలని కలలు కంటుంటారు. ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధ భూమిగా దీన్ని పరిగణిస్తుంటారు. ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం ఇది. వ్యూహాత్మకంగా భారత సైన్యానికి అత్యంత కీలకమైనది కూడా. కార్గిల్ యుద్ధ సమయంలో సియాచన్ గ్లేసియర్ పాత్ర చాలా ఉంది. ఆకాశాన్నంటే హిమాలయ పర్వత పంక్తుల మధ్య ఉండే ఈ ప్రాంతంలో కొద్దిరోజుల కిందటే సుమారు 130 టన్నుల చెత్తను ఏరివేశారు జవాన్లు. ఎంత అందమైనదో..అంతే ప్రమాదకరమైనది.. ఎంత అందమైనదో.. అంతే ప్రమాదకరమైనది కూడా. ఎందుకంటే- తరచూ ఇక్కడ మంచు తుఫాన్లు సంభవిస్తుంటాయి. గంటకోసారి వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుంటాయి. ఏదో మట్టి పెళ్లల తరహాలో మంచు చరియలు విరిగి పడుతుంటాయి. దీన్నే అవలాంచ్ అంటుంటారు. అలాంటి సియాచిన్ గ్లేసియర్.. పర్వతారోహకులు, సాహస యాత్రికులు, పర్యాటకులకు రారమ్మని పిలుస్తోంది. సియాచిన్ గ్లేసియర్ లో పర్యాటకులకు అనుమతి ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని కల్పించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడం, ఆ రాష్ట్రాన్ని రెండుగా విభజించి కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించిన తరువాత.. అభివృద్ధిపై దృష్టి సారించింది కేంద్ర ప్రభుత్వం. పారిశ్రామికంగా, మౌలిక సదుపాయాల కల్పన పరంగా పెద్దగా సౌకర్యాలు లేని జమ్మూ కాశ్మీర్ కు పర్యాటక రంగం ఒక్కటే ప్రధాన ఆదాయ వనరు. అందుకే- ఆ రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే.. సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి ఇచ్చిందని అంటున్నారు.ఆ ఘనత కేసీఆర్‌దే: సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు లడక్ కు పర్యాటకుల తాకిడి.. సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరవడం వల్ల లడక్ భారీగా లబ్ది పొందుతుంది. ఈ ప్రాంతానికి చేరుకోవాలంటే లడక్ గుండా రాకపోకలను సాగించాల్సి ఉంటుంది. ఫలితంగా- అక్కడ రోడ్లు, హొటళ్లు, పర్యాటక రంగానితో ముడిపడి ఉన్న మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి ఎత్తయిన కుమార్ పోస్ట్ వరకూ వెళ్లడానికి కేంద్రం ప్రభుత్వం పర్యాటకులకు అనుమతి ఇచ్చింది. ఎప్పటి నుంచో సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించాలని భావిస్తోన్న పర్యాటకులకు ఈ నిర్ణయం ఓ వరంలా మారింది. ఏపీలో ముందస్తు ఎన్నికలు - తేల్చేసిన సజ్జల..!! ఎంపిక చేసిన జర్నలిస్టులు, కొందరు కూలీలకు మాత్రమే ఇప్పటిదాకా ఛాన్స్ ఇప్పటిదాకా సియాచిన్ గ్లేసియర్ ను స్థానికులు కూడా సందర్శించలేదంటే ఆశ్చర్యం వేస్తుంది. లడక్ గానీ, చుట్టు పక్కల గ్రామాల వారు గానీ సియాచిన్ ప్రాంతాన్ని సందర్శించలేదు. కారణం- ఆర్మీ. రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులను పంచుకుంటున్న ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలో ఉంచుకుంది సైన్యం. సాధారణ ప్రజలకు కూడా ఇక్కడికి రాకపోకలు కల్పించే అవకాశం ఇవ్వలేదు. సైన్యానికి అవసరమైన సామాగ్రిని చేరవేయడానికి ఎంపిక చేసిన కొందరు కూలీలు, ఆర్మీ సన్నాహకాలను కవర్ చేయడానికి కొందరు జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఇక ఎవ్వరైనా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.


సత్యమేవ జయతే



# శనీశ్వరుడి ప్రత్యేకతలు




హిందూ సంస్కృతీ, సంప్రదాయాలలో శనిగ్రహానికి విశిష్టమైన ప్రాధాన్యత వుంది. కాలమానప్రకారం చంద్రడు పక్షంలోని పదమూడవ రోజును త్రయోదశి అని అంటారు. ఇది సంవత్సరంలో పన్నెండుసార్లు వస్తుంది. ఇందులో కొన్నింటికి హిందూ ధర్మంలో ప్రత్యేక విశిష్టత వుంది. శనికి త్రయోదశి అంటే చాలా ఇష్టం. అందుకే శనివారంనాడే శనిగ్రహానికి పూజలు నిర్వహిస్తారు. ఏ త్రయోదశి అయితే శనివారంరోజు సంభవిస్తుందో.. ఆరోజున శని విగ్రహాన్ని "శనీశ్వరుడి"గా పిలుచుకుంటారు. ఇటువంటి సమయంలో శని మానవులు కోరుకున్న యోగాలను అందించి, మూడు దోషాలను దూరం చేస్తాడని ప్రజలు విశ్వసిస్తారు. మొత్తం నవగ్రహాలకు ఈ శనీశ్వరుడు అధిపతి. పురాణాలప్రకారం త్రయోదశినాడు శనైశ్చరుని భక్తితో ఆరాధించిన వారికి ఎటువంటి అవాంతరాలు కలగుండా.. వారికి శుభం జరుగుతుందని తెలిపి వుంది. భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి 24 గంటలు పడుతుంది. అదే శనిగ్రహం సూర్యుని చుట్టూ తిరగడానికి ఏకంగా 30 సంవత్సరాల కాలం పడుతుంది. అందుకే శనిగ్రమాన్ని "మందుడు" అని మహర్షులు పేరు పెట్టారు. అంతేకాదు... శనిగ్రహుడు జీవరాసులను సత్యమార్గంలో నడిపించడానికి అవతరించాడని కూడా వారు పేర్కొంటున్నారు. సాధారణంగా చాలామంది శని పేరు వినగానే అందరూ భయపడిపోతారు. ఆందోళనలకు గురి అవుతుంటారు. అయితే ఆయన్ని భక్తితో శ్రద్ధగా కొలిస్తే.. సకలఐశ్వర్యాలతోపాటు శుభాలను ప్రసాదిస్తాడని నమ్ముతారు. శనివారం – త్రియోదశినాడు నల్లటి దుస్తులు ధరించి, శనిస్వామికి నువ్వులనూనెతో అభిషేకం చేయిస్తే సంతోషిస్తాడని భక్తులు నమ్ముతుంటారు. మందపల్లి మందుడు :తూర్పుగోదావరి జిల్లాలోని కొత్తపేట మండలంలో మందపల్లి అనే గ్రామం వుంది. ఈ గ్రామంలోనే ప్రాచీనమైన శనీశ్వరాలయం వుంది. ఈ ఆలయానికి దగ్గరలోనే ధండిచి మహర్షి ఆలయం కూడా వుంది. పురాణాల ప్రకారం.. ధండిచి మహర్షి అసురులను చంపడానికి ఇంద్రుడికి తన వెన్నుముకను దానంగా ఇచ్చాడు. మందపల్లి శనీశ్వర స్వామి ఇతర ఆలయాలకు కాస్తంత భిన్నం. శత్రు, రోగ, రుణ బాధల నుంచి విముక్తి కోసం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. జాతక చక్రంలో శనితో సమస్యలున్నవారు కూడా వస్తుంటారు. పూర్వం అశ్వత్థ్, పిప్పలాదులనే రాక్షసులు ఈ ప్రాంతంలో తపస్సు చేసుకునే మునులను సంహరించి వారిని భక్షించేవారట. అప్పుడు వారంతా వెళ్లి అక్కడే పరమేశ్వరుని తపస్సులో ఉన్న శనీశ్వరునితో మొరపెట్టుకున్నారట. వారి ఆవేదనలను విన్న శనీశ్వరుడు ఆ రాక్షసులను హతమార్చాడు. అసుర సంహారం వల్ల కలిగిన బ్రహ్మహత్యాపాతకాన్ని నివారించుకునేందుకు మందపల్లిలో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశాడట. అప్పట్నుంచి ఆ ఆలయం శన్కైశ్చర క్షేత్రంగా పేరుపొందింది. అర్ధాష్టమశనితోనూ బాధపడేవారు ఈ స్వామికి తైలాభిషేకం జరిపిస్తే అవన్నీ తొలగిపోతాయని ప్రతీతి. ఇటీవలే కర్ణాటకలోని ఉడుపిలో దేశంలోనే అతిపెద్దద్కైన శనీశ్వరుడి విగ్రహాన్ని (23 అడుగులు) ఆవిష్కరించారు.



# వ్యతిరేకతల నివారణకు క్రీం బగళాయై నమః

పీతాంబరాం తాం ద్విభుజాం త్రినేత్రాం గాత్రగోజ్జ్వలా శిలా ముద్గర హస్తాం చ స్మరేత్తాం బగళాముఖీమ్"జిహ్వాగ్రమాదాయ కరేణ దేవీం వామేన శత్రూన్ పరిపీడయంతీం గదాభిఘాతేన చ దక్షిణేన పీతాంబరాఢ్యాం ద్విభుజాం భజామి"మన చుట్టూ ఉండే ప్రకృతికి సంబంధించిన ఎండ, వాన, చలి వంటి ప్రతికూలతలను తట్టుకోవడానికి మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. సాధారణంగా మనం తట్టుకునే శక్తి ఉన్నంత వరకు ఏ అంశమైనా ప్రతికూలత కాదు. మన శరీరం, మనస్సులు తట్టుకోలేనప్పుడు మాత్రమే దానిని 'ప్రతికూలత' అంటాం. ఇవి మన చుట్టూ వుండే వ్యక్తులలో, వాతావరణంలోనే కాకుండా మనలో కామ క్రోధాదుల రూపంలోనూ ఉండవచ్చు. మనలోనూ, మనతోనూ వుండే విరోధుల, వ్యతిరేకతలను మనం నిత్యం అధిగమిస్తుండాల్సి వస్తుంది. అదే విధంగా మాత్సర్యం, ఈర్ష్యాది గుణాలవల్ల మనం పొందే సుఖసంతోషాలు మనం పొందలేకుండా పోయే అవకాశం ఉంది. వాటిని మళ్లీ సాధించుకుంటూ ఉండాలి. మన మనస్సైనా, ఇతరులైనా అనవ సరంగా మాట్లాడటం వల్ల వచ్చే సమస్యలను అధిగమించడానికి కూడా మనం ప్రయత్నిస్తూ ఉండాలి. మానవ మాత్రమైన ప్రయత్నాలన్నీ ఒక స్థాయి దాటిన తర్వాత పనికిరావు. అవతలి వారి వ్యతిరేకతల స్థితి తీవ్రంగా ఉంటున్నప్పుడు మనం శక్తిపైన ఆధారపడక తప్పదు. ఆ శక్తులు అనేక రూపాలలో ఉన్నప్పటికీ వ్యతిరేకతలను నివారించగలిగే ప్రత్యేక శక్తి కలిగిన అమ్మవారు 'బగళాముఖీ దేవి'. ఈ అమ్మవారి స్తోత్రాదులు శ్రద్ధతో ప్రతిరోజూ కదలకుండా కూర్చుని నియమబద్ధంగా పఠిస్తే మనలో, మనతో వున్న వ్యతిరేక ప్రభావాలు పోతాయి. మన మాటకు విలువ పెరుగుతుంది. వాక్కును నియమించే శక్తికూడా వస్తుంది. మనం తట్టుకోలేని వ్యతిరేకతలు మనకు వస్తున్న సందర్భంలో మనం ఈ అమ్మవారిని ప్రతిరోజూ ఒక గంటసేపు నియమబద్ధంగా ప్రార్థించడం వల్ల మేలు కలుగుతుంది. 'క్రీం బగళాయై నమః' అనే మంత్రాన్ని అవసరానుకూలంగా, శ్రద్ధాభక్తులతో జపిస్తే మన చుట్టూ అనవసరంగా మాట్లాడేవారు దూరమవుతారు. మన మాటకు, చేష్టకుకూడా ప్రత్యేక శక్తి ఏర్పడుతుంది. ధర్మబద్ధమైన మన జీవన యానానికి అనుకూలతలు ఏర్పడి, కాలం సుగమం అవుతుంది.

# హడావుడిగా స్నానం చేయడం సరైంది కాదు!



ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతిఒక్కరికి స్నానం ఎలా చేయాలోనన్న విషయం అస్సలు తెలియదు. హడావుడిగా బాత్‌రూమ్‌లోకి వెళ్లడం, అలా నాలుగు మగ్గులు ఒంటి మీద నీళ్లు చల్లుకుని స్నానం అయ్యిందనిపించుకుని పనులకు బయలుదేరడం.. ఇలా చాలామంది చేస్తుంటారు. మరికొంత మంది అసలు మొత్తం శరీరం తడవకుండానే స్నానం అయిపోయిందనిపిస్తుంటారు. అయితే.. ఈ విధంగా స్నానం ఆచరించడం ఏమాత్రం సరైంది కాదని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. స్నానం ఆచరించుటకు సరైన విధి వుంది. దాని ప్రకారం నడుచుకుంటేనే స్నానం ఆచరించినట్లవుతుంది. దీని గురించి తెలుసుకోవడం కంటే.. మరో విషయాన్ని తెలుసుకోవాల్సి వుంది. స్నానాలు పలురకాలుగా వుంటాయి. అవేమిటంటే.. సముద్రస్నానం : స్నానాలన్నింటిలో ఇది ఎంతో శ్రేష్టమైంది. ఎందుకంటే ఆ నీటిలో ఉప్పు ఉంటుంది. ఉప్పు వలన శరీరంలోని మలినాలు పూర్తిగా నశించి.. శుభ్రం అవుతారు. అప్పుడు ఎంతో హాయిగా అనుభూతి పొందుతారు. నదీ స్నానం : సముద్ర స్నానం తర్వాత ఉత్తమమైంది నదీ స్నానం. ఉదయాన్నే నదీ స్నానం చేయటం వలన చర్మరోగాలు దరిచేరవు. నదులు కొండలూ, కోనలు, చెట్లూ అడవుల గుండా ప్రవహించడం వలన వాటిలో ఎన్నోఔషధ విలువలు చేరుతాయి. అందకే నదీ స్నానం ఆరోగ్యదాయకం అని చెప్తారు. పుష్కర స్నానం : పుష్కర సమయంలో స్నానం చేయడం వలన స్త్రీ, పురుషుల చేత పుట్టినప్పటి నుంచీ చేయబడిన పాపం తొలిగిపోతుంది అని నమ్మకం. ఆ సమయంలో మనమే కాదు, ముక్కోటి దేవతలు నదిలో స్నానం ఆచరించి తరిస్తారని భక్తుల విశ్వాసం.


ఇంట్లో స్నానం : పుష్కరస్నానం తర్వాత వచ్చేది ఇంట్లో చేసే స్నానం. ఎక్కువ వేడిగానీ, బాగా చల్లగా ఉన్న నీటితో గానీ స్నానం చేయకూడదు. గోరువెచ్చటి నీటితో స్నానం చేయటం వలన శరీరానికి హాయి చేకూరుతుంది. రోగులు, చిన్నపిల్లలు దీనికి మినహాయింపు. హడావుడిగా కాకుండా ఒక పద్ధతిలో స్నానం ఆచరించాల్సి వుంటుంది.స్నానం చేయటం అనేది ఒక విధి మాత్రమే అనుకుని ముగించుట కన్నా అది ఒక భోగంలా సంతృప్తిగా అనుభవించుట నేర్చుకోవాలి. అందుకే ఆనాడు స్నానఘట్టాలు, స్నాన గదులకు మన వారు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి వుంటారు.

# ఇచ్చేది, ఇప్పించేదీ భగవంతుడే!

పూజలు, వ్రతాలు, నోములు, దానాలు వంటి పుణ్యకార్యాలు ఏవి చేసినా కర్త ఏదో ఫలాన్ని ఆశించడం సర్వసాధారణం. కోర్కెలు లేకుండా ఎవ్వరూ సాధారణంగా పుణ్యకార్యాలు చేయరు. ఎవరైనా నిష్కామంగా అవి చేస్తున్నారంటే నిజంగానే వాళ్లు 'భగవద్విజ్ఞానం' పూర్తిగా అర్థమైనవారని తెలుసుకోవాలి. అటువంటివారు చాలా అరుదు. కోర్కెల కోసం పూజా వ్రతాదులు చేసేవారికి తాము పూజిస్తున్నది దేవతలనో, భగవంతుడినో కూడా తెలియని స్థితి ఉంటుందంటే పొరపాటు కాదు. 'ఎవరిని పూజించినా ఆ పరమేశ్వరునికే చేరుతుంది. అందరూ ఒక్కటే. అన్ని మార్గాలూ చివరికి మనలను చేర్చేది ఒకే గమ్యానికి..' ఇటువంటి మాటలు ఈ విషయాన్నే నిరూపిస్తాయి. 'భగవద్గీత'లో శ్రీకృష్ణ భగవానుడు 'దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి' (7-23) అన్న అసలు రహస్యం చెప్పారు. అంటే, 'దేవతలను పూజించేవారు దేవతాలోకాలకు వెళతారు. కానీ, నా భక్తులు నాదైన పరమలోకానికి చేరుకుంటారు' అన్నారాయన. 'అల్పబుద్ధి కలిగిన మానవులే దేవతలను పూజిస్తారు. కానీ, ఆ దేవతలు ఇచ్చే ఫలాలు పరిమితమైనవి, తాత్కాలికమైనవి' అన్న పలుకులు స్వయాన ఆ దేవదేవునివే అంటే మనందరం తప్పక విశ్వసించాలి.

'దేవతారాధకులది అల్పబుద్ధి' అని శ్రీకృష్ణుడు ఎందుకన్నట్టు? నానారకాల దేవతలను పూజించేవారంతా ఎంతో శ్రద్ధతో, ఏకాగ్రతతో, తపస్సుతోనే తమలోని భక్తిని చాటుతుంటారు. దృఢదీక్షలూ చేపడుతుంటారు. వారి భక్తికి, ఉపాసనకు తగ్గట్లుగానే కోర్కెలు సైతం తీరుతూనే ఉంటాయి. దానితో ఆ దేవతల పట్ల వారిలోని శ్రద్ధ మరింత పెరుగుతుంది. కానీ, ఇక్కడ మనం గ్రహించవలసిన సత్యమొకటున్నది. దానినే శ్రీకృష్ణ భగవానుడు వెల్లడించాడు.'ఎవరేని ఒకానొక దేవతను పూజించగోరగానే నేనే వారి శ్రద్ధను సుస్థిర పరుస్తాను. అలా వారు ఆ దేవతకు అంకితమయ్యేటట్లు చేస్తాను (7-21)'. 'ఇంతటి శ్రద్ధతో వారు ఒక ప్రత్యేకమైన దేవతను పూజించి తమ కోర్కెలను ఈడేర్చుకుంటారు. కానీ, నిజానికి ఆ వరాలన్నీ కేవలం నా ద్వారానే ఇవ్వబడతాయి (7-22)'. చాలామంది ఈ వాస్తవాన్ని తెలుసుకోలేకపోతున్నారు. అందుకే, వారిని 'అల్పబుద్ధి పరులు'గా దేవదేవుడు 'భగవద్గీత'లో అభివర్ణించాడు. పిల్లలు అమ్మను డబ్బు అడిగితే 'నాన్న ఇచ్చిన డబ్బునే' ఆమె వారికిచ్చినట్టు. ఇదీ అలాంటిదే. తనకు 'అమ్మనే డబ్బు ఇస్తున్నదన్న' అమాయకత్వం ఆ పిల్లలది. కానీ, ఎప్పుడైతే వారు జ్ఞానవంతులవుతారో అప్పుడు నాన్నకు ఆధీనులవుతారు. నాన్న నుంచే నేరుగా అన్నీ పొందుతారు. అయినా, ఆ వేళలోనూ అమ్మపట్ల అనురాగంతో, గౌరవంతోనే ఆ పెరిగిన పిల్లలుంటారు. (ఈ రోజుల్లో ఆడవారూ సంపాదిస్తున్నారు అదే వేరే విషయం). అనేకమంది భక్తుల నైజం ఇలానే ఉంటుంది. వారు అందరు దేవతలను ఆరాధించినా పూజించేది భగవంతుడినే. భగవంతుడు- దేవతల సంబంధం గురించిన ఈ విషయాన్ని తెలుసుకోగలగడమే ఇక్కడ ముఖ్యం. ఫలితంగా మనలోని అల్పబుద్ధిని అధిగమించవచ్చు.

నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానాం
ఏకో బహూనాం యో విదధాతి కామాన్



– కఠోపనిషత్ (2.2.13)


జీవులందరు నిత్యులే. వారిలో మానవులు, దేవతలు కూడా వస్తారు. వారంతా చైతన్యపూర్ణులే. అయితే, నిత్యులలో పరమనిత్యుడు, చైతన్యులలో పరమ చైతన్యపూర్ణుడు భగవంతుడే. ఆతడు మాత్రం ఒక్కడే. మిగిలినవారంతా అనంతసంఖ్యలో ఉంటారు. ఆ ఒక్క భగవంతుడే మిగిలిన అందరి అభీష్టాల (కోరికలు)ను తీరుస్తుంటాడు. నిజానికి సర్వుల సకల అభీష్టాలను తీర్చేది, తీర్చగలిగేది దేవదేవుడైన భగవంతుడు మాత్రమే. ఆయన ఇచ్చిన వాటినే దేవతలు తమ చేతుల మీదుగా భక్తులకు ఇస్తుంటారు. ఇటువంటి 'పరమాద్భుత కర్మలు' చేసే భగవంతుడిని తెలుసుకోవాలంటే 'భగవద్గీత'ను ఆశ్రయించవలసిందే. అప్పుడు 'భగవద్విజ్ఞానం'తో కూడిన భగవదాశ్రయం మనకు లభిస్తుంది. ఫలితంగా ఇహపరాలలో సమస్తాభీష్టాలూ నెరవేరుతాయి.

# కర్మ ఫలితమే అదృష్టం

"మనం జీవితంలో ఆచరించే కర్మను బట్టే మన అదృష్టం ఆధారపడి ఉంటుంది. ఇదే జీవిత రహస్యం. అందుకే ఎవరి అదృష్టం వారి చేతల ద్వారానే నిర్ణయించబడుతుంది కానీ మరేది కాదు" అంటారు మహాత్మా కబీరు. శక్తి వంచన లేకుండా చేసే కృషి వల్లే అదృష్టం కలుగుతుందనేది కబీరు అభిప్రాయం. కష్టేఫలే, కృషితో నాస్తి దుర్భిక్షం అని మన పెద్దలు చెప్పిందీ ఇదే.మనిషి జీవితం ఎన్నెన్నో మలుపులు తిరుగుతుంటుంది. ప్రతి మలుపూ ఏదో ఒక ప్రభావాన్ని చూపుతుంది. మనం చేసే మంచి పనులు మన అదృష్టాన్ని నిర్ణయిస్తాయని కొందరంటే మనం గతంలో చేసుకున్న దాన్ని బట్టే ఈ స్థితి అని మరికొందరంటారు. విష్ణుమూర్తి ఈ భూమ్మీద రామునిగా అవతరించి.. తనకు ఎదురైన కష్టాలను సహనంతో ఎదుర్కొని, నిరంతరం సత్కర్మలను ఆచరించి పురుషోత్తముడయ్యాడు. శ్రీకృష్ణుడు కూడా.. అదృష్టం కోసం ముక్కుమూసుకుని తపస్సు చేయాలని చెప్పలేదు. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు చేయాలని బోధించలేదు. సంసారం దుఃఖసాగరమని నిరాశపడకుండా మనిషి సహజ స్వభావమైన కర్మ చేయాలని, ఆ చేసేదేదో మంచి కర్మ చేయాలని అర్జునికి బోధిస్తాడు. అంటే మంచి పనులే మనిషికి అదృష్టాన్ని తెచ్చిపెడుతూ మనిషి సుఖసంతోషాలతో జీవించే అవకాశం కల్పిస్తుందని పరమాత్ముని బోధనసారం."మనిషి నిస్వార్థంతో చేసే మంచి పనుల వల్లే మంచి ఫలితం సిద్ధిస్తుంది. సిద్ధాంతాలు, మతాచారాలకు అతీతంగా.. అనుక్షణం స్వార్థ రహితమైన కర్మను ఆచరించడమే ప్రతి మనిషి పరమావధి. అలా చేయడంవల్ల ఒనగూరే ఫలితాలెన్నో!" అన్నారు స్వామి వివేకానంద. ఒక్కొక్కప్పుడు మంచి పనులతో మనిషి కష్టాలెదుర్కొనే పరిస్థితి రావచ్చు. అలాంటి సందర్భాల్లో ధైర్యంగా వాటిని ఎదుర్కొంటే అంతిమంగా మంచి ఫలితమే లభిస్తుంది.

సత్య హరిశ్చంద్రుడు తాను ఇచ్చిన మాటను నెరవేర్చడం కోసంఅష్టకష్టాలను భరించడమే గాక, భార్యాబిడ్డలను సైతం అమ్ముకున్నాడు. తాను కాటికాపరిగా మారాడు. ఎన్ని కష్టాలెదురైనా.. సత్యాన్ని విడువకుండా ప్రయత్నించి భగవత్ సాక్షాత్కారాన్ని పొందాడు. అదీ సత్కర్మల శక్తి.

# హరే రామ హరే రామ-
# రామ రామ హరే హరే ?



'బ్రహ్మాండ పురాణం'లోని ఈ 'మహామంత్రం'తో కూడిన బృహత్ 'జపయజ్ఞం'లో భక్తులు అధికసంఖ్యలో భాగస్వాములు కావాల్సిందిగా ఒడిశా జగన్నాథపురి స్వామి చిన్మయ కృష్ణదాస ఇటీవల పిలుపు నిచ్చారు. ఈ మంత్రం గొప్పతనం పై పురాణంలో ఎంతో వివరంగా ఉన్నట్టు ఆయన చెప్పారు. '1000 విష్ణు నామాలొూ 1 రామ నామం, 3 రామ నామాలొూ 1 కృష్ణనామం. ఈ 'మహామంత్రం'లో కృష్ణుని నామం 4 మార్లు వుంది. కనుక, 4 కృష్ణ నామాలొూ 12 రామ నామాలు. అలాగే, ఇందులో రామ నామం కూడా 4 మార్లు వున్నందున, 12ంశొూ 16 రామ నామాలొూ 1 'మహామంత్రం'. ఒక రామ నామం వెయ్యి విష్ణు నామాలకు సమానం కాబట్టి, 16 రామ నామాలొూ 16,000 విష్ణు నామాలు. ఈ లెక్కన, 1 మాల (108 పూసలుొూ 16,000 %ఇ% 108ొూ 17,28,000 విష్ణు నామాలు. 16 మాలలొూ 17,28,000%ఇ% 16ొూ 2,76,48,000 విష్ణు నామాలు.'మంత్రాలన్నిటిలోకీ రాజువంటిది ఈ మహామంత్రం. అందువల్లే, కలియుగంలో మానవులకు మోక్షాన్ని చేకూర్చే అత్యంత శక్తివంతమైన మంత్రంగా దీనినే శాస్త్రాలు పేర్కొన్నాయి' అని కృష్ణదాస తెలిపారు. ఈ జపయజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ఎవరికి వారు తమ శక్తి కొలది 'హరే కృష్ణ' మంత్రాన్ని జపించాలని ఆయన చెప్పారు. 'ప్రతి రోజూ కనీసం 10 నిమిషాలపాటు మంత్రాన్ని జపించవలసిందిగా ఆయన సూచించారు. 2021 ఏప్రిల్ 21 శ్రీరామనవమి వరకు అంతా కలిసి 108 కోట్లమేర జపయజ్ఞంలో భాగస్వాములను చేసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ జపయజ్ఞంలో పాల్గొనాలను కొనేవారు తత్సంబంధ 'జప క్లబ్' గ్రూప్‌లో చేరవలసి వుంటుంది. ఈ జప ప్రభావం వల్ల కరోనా మహమ్మారి నుంచి విముక్తి మనకు లభించగలదని కూడా కృష్ణదాస విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచంలోని ఎక్కడివారైనా ఈ జపయజ్ఞం బృందంలో చేరవచ్చు. వాట్సాప్ నంబర్: 89197 17982. లింక్స్: ,

